జాతక గణిత ప్రవేశిక

రచన

శ్రీ శ్లిష్ట ఉమామహేశ్వర శర్మ

రాజరాజేశ్వరి జ్యోతిషాలయం

లోకో శ్రీరామ మందిరం

టూటూసగర్ - జపూర్ -831002

ఫోన్ : 09431757058

ప్రకాశకులు :

☎ 246 2565

మోహన్ పబ్లికేషన్స్

అజంతా హోటల్ ఎదురుగా,

కోటగుమ్మం, రాజమహేంద్రవరం.

కాపీరైట్ 2016 వెల : 63-00

ముందుమాట

కాలమయొక్క గొప్పదనమును వర్ణింపతరముగాదు. సృష్టి, స్థితి, లయకారకులగు బ్రహ్మాదులు సహితము కాలగతిని తప్పింపజాలరు. సృష్టికి మూలాధారమగు శక్తియే కాలరూపమును చెంది బ్రహ్మాండములను తానించుచూ కాలానుగుణముగా సర్వలోకములను నడిపించుచున్నది. ఆ శక్తియొక్క అనిర్వాచ్యమగు భావనచేతనే గ్రహతారకము లన్నియు శూన్యమున నిలచి కాలాంతరమున రూపాంతర స్థానాంతరముల నందు చున్నవి. అట్టి అగణిత ప్రభావముగల శక్తియొక్క పరాంశమే ఆకర్షణశక్తియై గురుత్వా కర్షణలోగల తేదాలవలన భూమిపైగల వివిధ ప్రదేశములలో గ్రహముల ప్రభావము ఒక్కొక్క విధముగా నుండును. ఆ విధముగనే ఆకసమున పరిభ్రమించు గ్రహములయొక్క ప్రభావమువల్ల భూమిపైగల జీవులయొక్క మానసిక శారీరక పరిస్థితులయందు మార్పు వచ్చుచుండును.

ఉదాహరణకు కొన్నిరకముల రోగములు గలవారికిని మానసిక వ్యాధిగ్రస్తుల కును అమావాస్య పౌర్ణమిలయందు ఆయారోగ లక్షణములు ఎక్కువగుట చూచు చున్నాము కదా!

ఒక ఎక్కువశక్తిగల అయస్కాంతము చుట్టును విభిన్న శక్తుల అనేకాయస్కాంత ములను వేర్వేరు దూరములోనుంచి వాటిమధ్య సూక్ష్మమగు లోహపదార్థములనుంచి అయస్కాంతమును కదుపుచుండినచో మధ్యగల లోహపదార్థములలో విభిన్న చలనము లేర్పడునట్లుగనే స్థూల ప్రకృతిలోగల గ్రహచలనముల ననుసరించి భూమిపైగల జీవుల అవస్థలను అవి చరించు (జనించు) కాలము ననుసరించి వాటి జీవిత విధానమును పరిశీలించి పరిశోధించి ప్రాచీన మహర్షులు జ్యోతిషమును నిర్దేశించియున్నారు.

అట్టి మహాత్ములచే మనకు ప్రసాదించబడిన అనేక గ్రంథములను పరిశీలించి సర్వజనోపయోగముగా నుండునట్లు సామాన్యులకు కూడా అర్థమగునట్లుగా జాతక మును వ్రాయులకు అనువగు నట్లుగా జననకాల సమయము కనుగొను విధానము మొదలు సామాన్య జాతక గణితము తర్వాది భావస్ఫుటములు గ్రహస్ఫుటములు రవ్యాదిసప్తగ్రహరశ్మిసాధన అష్టకవర్గ, షడ్వర్గులతోసహా సంపూర్ణ జాతక గణితమున కమసరమగునంతవరకు సోదాహరణముగా నిరూపించి ఈ జాతకగణిత ప్రవేశిక అను నీ గ్రంథమును నే నేర్పినంత వరకు సంకలనముచేసి సరళమగు భాషలో వ్రాసియుంటిని.

ప్రజా బాహుళ్యమునకు జాతక గణితమును సులభతరము చేయవలెననెడు సంకల్పమునకు కాలరూపియగు యాదేవి చేయూత నీయగలదని విశ్వసించుచున్నాము. గణిత కోవిదులు సూచనలిచ్చిన కృతజ్ఞతతో స్వీకరింతును. ఈ నా యత్నమునకు ప్రజాదరణ లభించినంతనే జాతక ఫలితాంశములను కూడ అందజేయగలనని మనవి చేయుచున్నాను.

మానవునికి మూడవ నేత్రమైన ఈ జ్యోతిషమునందలి రహస్య విషయములను తన అనుభవముతో జోడించి తెల్పుచూ అతి శ్రద్ధతో నన్ను తీర్చిదిద్ది జ్యోతిష్మునిగా తీర్చిదిద్దిన మహామనిషి, దైవతుల్యులు నా గురుదేవులు నగు శ్రీ శ్రీ శ్రీ తేజోమూర్తుల సూర్యనారాయణ సిద్ధాంతిగార్కి పాదాభివందనములు చేయుచూ వారి ఆశీస్సులతో ఈ గ్రంథము సంకలన పరచితిని.

ఇట్లు

బుధజన విధేయుడు

యస్. ఉమామహేశ్వరశర్మ

విజ్ఞప్తి

తేజోమూర్తుల సూర్యనారాయణ, సిద్ధాంతి

శ్రీ కామేశ్వరీ జ్యోతిషాలయం

తోటవీధి - గుజరాతీపేట, శ్రీకాకుళం

విజ్ఞులకు విజ్ఞప్తి :

జ్యోతిషమును మహర్షులు వేర్వేరు గ్రంథములుగా రచించియున్నారు. తరచిచూడగా అందు స్వల్పముగా విభేదములు కన్పడుచున్నవి. ఈ గ్రంథ విషయములను ఆకళింపు చేసుకొని జాతకములను రచించుట కష్టతరమై యున్నది. అదియునుగాక జాతకమును వ్రాయుటకు అనేక గ్రంథముల పరిచయ మున్ననేగాని సాధ్యపడకున్నది. ఇపుడు చిఱు ఉమామహేశ్వరశర్మ సంకలన పరచిన ఈ జాతక గణిత బోధిని యను గ్రంథమును పరిష్కరించితిని. ఈ ఒక్క గ్రంథమువలననే జాతకమును పూర్తిగా వ్రాయవీలగును. ఇట్టి గ్రంథము యిదివరకు వెలువడి యుండలేదనుట నిర్వివాదాంశము. అదియుగాక సరళమైన భాషయు సామాన్యులకుకూడ అర్థమగునట్టి బోధనాశైలిలో ఎక్కువ కష్టము లేకుండా సులభముగా జాతకమును వ్రాయుట కవసరమగు అన్ని విషయములను యిందు నిక్షేపించియున్నాడు. ఈ పొత్తము జ్యోతిషాకాశమున ధ్రువతారగా వెలుగొంద గలదని భావించుచూ చిరంజీవికి ఫలితాంశముల నిర్ణయమును గూడ సంకలన పరచవలసినదిగా కోరుచూ నా ప్రియతమ శిష్యుడైన నీతని అభివృద్ధికి భగవానుడు సహాయపడ ప్రార్థించుచున్నాను.

భవదీయుడు

టి.యస్.యస్. సిద్ధాంతి

విషయసూచిక

దృగ్గణిత ప్రాముఖ్యము	7
కాలమానం	7
నక్షత్రములు - రాసులు	8
నక్షత్రములు - అధిపతులు - దశాసం॥	10
సరి - బేసిరాసులు	10
చర, స్థిర, ద్విస్వభావరాసులు	11
రాశి వర్గములు	11
రాశులు - జాతులు	11
రాశి (లగ్న) ప్రమాణములు	12
నవగ్రహములు - విశేష గ్రహములు	14
గ్రహముల దిక్కులు	14
గ్రహవర్గములు	15
గ్రహజాతులు- గుణములు	15
గ్రహాధిపత్యములు	15
గ్రహముల ఉచ్ఛ, నీచలు	16
గ్రహముల స్వక్షేత్ర, మూలత్రికోణములు	17
గ్రహముల మిత్ర, శత్రు, సమత్వములు	17
రాహు కేతువులకు ఉచ్ఛ, నీచ, మూలత్రికోణములు స్వక్షేత్ర మిత్ర శత్రునిర్ణయము	19
తిథ్యాదులయందు దేశాంతరచక్రము	19
శిశుజనన ప్రాంతమునకు సూర్యోదయ నిర్ణయం (సంస్కరణ)	23
జననకాల నిర్ణయ సూత్రములు	24
స్త్రీ పురుష శిశునిర్ణయం	25
జన్మలగ్నమును తెలుసుకొనుట	26
నక్షత్రాద్యంత భుక్తి శేషాదులు	27
నక్షత్ర పాదప్రమాణ భుక్తి శేషాదులు	30
లగ్నస్ఫుటము	30
దశాభుక్తి, శేషాదులు	31
అంతర్దశా నిర్ణయం	34
రాశిచక్రము	36

అంశలగ్నసాధన	38
అంశచక్రము	41
ఆరూఢచక్రము	42
జాతకమును ఆయు విధానము	45

2వ అధ్యాయము

గ్రహస్ఫుటము	47
భావస్ఫుటము	48
విశేషవర్గు	59
షష్ట్యంశ - వివరణ	61
ఉత్తమ - గోపురాది నవాంశలు	64
గ్రహరశ్మిసాధన హరణ భరణాదులు	64
త్రికోణశోధన - ఏకాధిపత్య శోధన	77
రవ్యాది గ్రహావస్థాసాధన	82
గ్రహసమయములు గుళికాది చతుర్గ్రహసాధన	83
ధూమ్రాది అప్రకాశ గ్రహసాధన-వరుణ-ఇంద్రనిర్ణయం	85
పాచక బోధకాది గ్రహములు	87
గ్రహకారకత్వములు	88
భావకారకత్వములు	90

3. అధ్యాయము

భావలగ్న సాధన	92
హోరాలగ్న సాధన	93
ఘటీలగ్న సాధన	94
కారకాంశ లగ్నసాధన	95
ద్రేక్కాణ లగ్నసాధన	95
ఇందు లగ్ననిర్ణయం	95
అదృష్టసంఖ్యకు సరియగు రత్నములు	96

దైవప్రార్థన

1. తొలుత నవిఘ్నమస్తనుచు ధూర్జటి నందన నీకు మ్రొక్కెదన్
ఫలితము చేయుమయ్య తలపంబడు కార్యకలాపమెల్ల నా
వలపలి చేతి గంటమున, వాక్కున నెప్పుడు బాయకుండుమా
తెలివి ఘటింపుమా సతము దేవవినాకాయ లోకైకనాయకా ॥

2. అంబ, సవాంబుజో జ్వలకరాంబుజ, శారద చంద్ర చంద్రికా
డంబరచారుమూర్తి, ప్రకటస్ఫుట భూషణ రత్నదీపికా
చుంబిత దిగ్విభాగ శ్రుతసూక్తి వివిక్తనిజ ప్రభావ భా
వాంబరవీధి విశ్రుత విహారిణీ నన్ కృపజూడు భారతీ ॥

3. శ్రీరంజిల్లెడు మోముతో మృదువుగా జీరాడు మేల్ శాల్వతో
కారుణ్యామృతధారతో ఘనలసద్గ్రైవేయహారాళితో
సారోన్యత్య విభూషణ ప్రతతితో శాంతస్వరూపంబుతో
రారా నా కథయ ప్రధానమీరా రామా మహీజాధిపా ॥

జాతక గణిత ప్రవేశిక

దృగ్గణిత ప్రాముఖ్యము

పూర్వము నుండియు గ్రహగతులను గమనించి వాటి యొక్క చలనములను గణించి గుణించి జ్యోతిషమును శాస్త్రముగా రచించిన మునీశ్వరులు మనకు మార్గదర్శకులు. పూర్వకాలమున మన పూర్వులు యంత్రములు లేకపోవుటచే గ్రహసంచారమును అంచనా వేసియున్నారు. నవీనకాలమున శక్తివంతమగు యంత్ర సహాయమున భూగోళమున నున్న గ్రహములను వాని స్థానములను చలనములను చూచి ఖచ్చితమగు గ్రహసంచారములను నిర్ణయించి యున్నారు. అట్టి నిర్ణయము నాధారముగా చేసుకొని వ్రాయబడు పంచాంగములు దృక్సిద్ధ పంచాంగములుగా వ్యవహరింపబడుచున్నవి. ఈ పంచాంగముల యందుగల గ్రహ సంచారములు, తిథ్యాదులు ఖచ్చితముగా నుండును. పూర్వపద్ధతి పంచాంగములు గ్రహగతులను కొంత తేడాతోనే చూపుచున్నవి. యిందులకు నిదర్శనము శ్రీ ముఖనామ సం॥ర జ్యేష్ఠ శుద్ధ పౌర్ణిమ (తే4-6-1993) నాడు చంద్రగ్రహణ శుద్ధముక్తకాలము (సమాప్తకాలము) పూర్వపద్ధతి పంచాంగముల యందు రాత్రి గం॥ 7-16 ని॥లకునని గణించి చూపియుంటిరి. శ్రీ పిడపర్తి చినకృష్ణమూర్తిశాస్త్రి, సుబ్రహ్మణ్యశాస్త్రి గారలచే గుణింపబడిన దృక్సిద్ధ పూర్ణ శాస్త్రీయ సనాతన పంచాంగమునందు గ్రహణ సమాప్తిని రాత్రి గం॥ 8-20 ని॥లుగా పేర్కొనిరి. వారిచే పేర్కొనబడిన కాలమునకు ఖచ్చితముగా గ్రహణ సమాప్తి జరిగినది. గ్రహములే పంచాంగమునకు ప్రత్యక్ష ఆధారములు. అట్టి ప్రత్యక్ష ఆధారములను చూపునది దృగ్గణితము. కాన జాతకములు వ్రాయుటకును, ముహూర్త నిర్ణయానికే గాక పంచాంగమువలన సాధించదగిన కార్యములకు దృక్సిద్ధ పంచాంగములను ఉపయోగించుటవలన ఖచ్చితమైన ఫలితములను సాధించగలము గాన విజ్ఞులు దృక్సిద్ధపంచాంగములను ఉపయోగించగలరని విశ్వసించు చున్నాము.

కాలమానం

జ్యోతిషమునకు ముఖ్యమగునది కాలము. కాలమే సర్వేశ్వర రూపమై భువనములను నడిపించుచున్నది. దానిని పూర్వులు ఘడియలు - విఘడియలు- పరలుగా విభజించియున్నారు. ప్రస్తుత కాలమున ఆంగ్లేయుల ప్రభావముచేతను మనము కాలమును గంటలు, నిమిషములు, సెకన్లుగా గణించుచున్నాము.

అందుచే ప్రాచీన కాలమానమును నవీన కాలమానములోనికి మార్చు కొనుట కనువుగా ఈ క్రింద కాలమానము ఇవ్వబడుచున్నది.

ప్రాచీన మానము	ఆధునిక మానము
60 పరలు 1 విఘడియ	60 సెకన్లు 1 నిమిషము
60 విఘడియలు 1 ఘడియ	60 నిమిషములు 1 గంట
60 ఘడియలు 1 దినము	24 గంటలు 1 దినము

ప్రాచీన కాలమానమునకు సరియగు ఆధునిక మానము

2- 1/2 పరలు 1 సెకను	ఘడియలకు బదులుగా గంటలు
24 సెకన్లు 1 విఘడియ	నిమిషములలో జాతకమును
24 నిమిషములు 1 ఘడియ	గుణించుటకు ఈ మానమును
2- 1/2 ఘడియలు 1 గంట	చూడవలెను
2- 1/2 విఘడియలు 1 నిమిషం	

నక్షత్రములు - రాశులు

ఆకాశమందు అనేక నక్షత్రములు మనకు కననిపించుచున్నవి. అందులో 27 నక్షత్రములను, కొన్ని నక్షత్రములు అధిక సంఖ్యలో నున్నవికూడా కలవు. వాటిని మాత్రమే జ్యోతిషశాస్త్రమున పరిగణనలోనికి తీసుకొనియున్నారు.

మనకు కనపడు ఆకాశమును భచక్రమందురు. ఒక వృత్తమును గీచినచో వృత్తమునకు 360 డిగ్రీలు వచ్చును కదా! దానిని 12 భాగములుగా చేసిన భాగమునకు 30 డిగ్రీలు వచ్చును. అటులనే భచక్రమును 12 రాసులుగా మన పూర్వులు నిర్ణయించిరి. అవి నక్షత్రములుండు స్థలములను బట్టి నిర్ణయము చేసియున్నారు. 27 నక్షత్రములతో 12 భాగములు చేయుటెట్లు? నక్షత్రమునకు 4 పాదములుగా విభజించినచో 27×4= 108 పాదములగుచున్నవి. ఆ 108 పాదములకు 12 భాగములు చేసినచో భాగమునకు 9 పాదములు వచ్చును. అనగా 1 రాశికి 30 డిగ్రీలు అయిన ఒక పాదమునకు 3 1/3 డిగ్రీలు వచ్చును. అట్లు ఏ ఏ నక్షత్రపాదములు ఏ రాసులగుచున్నవో దిగువ పట్టికలో నిచ్చు చున్నాము. ఒక్కొక్క రాశికి మనకు తెల్సిన 9 గ్రహములలో ఒక్కొక్క గ్రహమును అధిపతిగా పూర్వులు నిర్ణయించిరి. వాటిని కూడా పట్టికలో నిచ్చుచున్నాను.

నక్షత్రములు - పాదములు	రాశి	అధిపతియైన గ్రహము
1. అశ్వని 4 పాదములు, భరణి 4 పాదములు కృత్తికలో 1 పాదం	మేషం	కుజుడు
2. కృత్తిక 2,3,4 పా॥ రోహిణి 4 పాదములు, మృగశిర 1,2 పాదములు	వృషభం	శుక్రుడు
3. మృగశిర 3,4పా॥లు ఆరుద్ర4పా॥లుపునర్వసు 1,2,3 పా॥లు	మిథునం	బుధుడు
4. పునర్వసు 4వ పా॥ పుష్యమి4 పాదములు, ఆశ్లేష 4 పా॥లు	కర్కాటకం	చంద్రుడు
5. మఘ 4పా॥లు, పుబ్బ 4 పా॥లు ఉత్తరలో 1 పాదం	సింహం	సూర్యుడు
6. ఉత్తర 2,3,4 పా॥లు హస్త4 పా॥లు చిత్త 1,2 పా॥లు	కన్య	బుధుడు
7. చిత్త, 3,4 పా॥లు స్వాతి 4 పా॥లు విశాఖ 1,2,3 పాదాలు	తుల	శుక్రుడు
8. విశాఖ 4వ పా॥లు అనూరాధ 4పా॥లుజ్యేష్ఠ 4 పాదాలు	వృశ్చికం	కుజుడు
9. మూల 4 పా॥లు పూర్వాషాఢ4 పా॥లు ఉత్తరాషాఢ1వ పాదం	ధనుస్సు	గురుడు
10. ఉత్తరాషాఢ 2,3,4 పా॥ శ్రవణం4 పా॥లు ధనిష్ఠ 1,2 పా॥లు	మకరం	శని
11. ధనిష్ఠ 3,4 పా॥లు శతభిషం 4 పా॥లు పూర్వాభాద్ర 1,2,3, పాదాలు	కుంభం	శని
12. పూర్వాభాద్ర 4వ పా॥ ఉత్తరాభాద్ర4 పా॥లు రేవతి 4 పా॥లు	మీనం	గురుడు

జాతక ఫల చింతామణి యందుగల ఈ క్రింది శ్లోకము రాశ్యాధి పతులను తెల్పుచున్నది.

శ్లో॥ సింహస్యాధిపతిస్సూర్యః । కర్కటస్యనిశాకర ।
మేషవృశ్చిక యోర్భౌమ । కన్యామిథున యోర్బుధః ।
కోదండమీనయోర్మంత్రీ ।తులావృషభ యోర్భృగుః ॥
నక్రకుంభరాశేశ్చ । వాయక స్సూర్యనందనః ॥

నక్షత్రాధిపతులు - గ్రహదశలు

మనకు గల 27 నక్షత్రములకు మూడేసి నక్షత్రముల కొక్క గ్రహము చొప్పున ఆధిపత్యములు గలవు. అంతేగాక ఒక్కొక్క గ్రహమునకు మహాదశలలో మార్పు లుండును. యీ సూత్రము చూడుడు.

సూ ॥ ఇన, శశి, కుజ, రాహు, ర్జీవ, మంద, జ్ఞ, కేతు, భృగు, జయితి నవానాంకృత్తికాదిక్రమేణ

అని యున్నది. అనగా, పై గ్రహముల వరుస ప్రకారము కృత్తిక మొదటగా నక్షత్రములను లెక్కించిన ఏ నక్షత్రము ఏ గ్రహమును సూచించునో ఆ నక్షత్రమున జననమందినవారికి ఆ మహాదశ ప్రారంభించును.

నక్షత్రములు	దశానాథుడు	దశాసం॥లు
1. కృత్తిక, ఉత్తర, ఉత్తరాషాఢ	రవి	6 సం॥లు
2. రోహిణి, హస్త, శ్రవణం	చంద్రుడు	10 సం॥లు
3. మృగశిర, చిత్త,ధనిష్ఠ	కుజుడు	7 సం॥లు
4. ఆరుద్ర, స్వాతి, శతభిషం	రాహువు	18 సం॥లు
5. పునర్వసు, విశాఖ, పూ॥భాద్ర	గురుడు	16 సం॥లు
6. పుష్యమి, అనూరాధ, ఉ॥భాద్ర	శని	19 సం॥లు
7. ఆశ్లేష, జ్యేష్ఠ, రేవతి	బుధ	17 సం॥లు
8. మఖ,మూల, అశ్వని	కేతు	7 సం॥లు
9. పుబ్బ, పూ॥షాఢ, భరణి	శుక్ర	20 సం॥లు

జన్మనక్షత్రమునుబట్టి దశయు, నక్షత్రభుక్తినిబట్టి దశాభుక్తియు కనుగొనబడును.

సరి - బేసి - రాసులు

వృషభ, కర్కాటక, కన్య, వృశ్చిక,మకర, మీనరాసులు సరిరాసులు, (మేషము నుండి లెక్కించగా సరిరాసులు)

మేష, మిథున సింహ, తుల, ధనస్సు, కుంభ రాసులు బేసిరాసులు (మేషమునుండి బేసిరాసులు)

చర - స్థిర - ద్విస్వభావరాసులు

శ్లో॥ చర, స్థిర, ద్విస్వభావాః క్రూరాక్రూరా నరస్త్రియో
పిత్తానిల త్రిధాత్వైక్యం శ్లేష్మికాశుక్రియాదయః ॥

చరరాశులు మేష, కర్క, తుల, మకరములు

స్థిర రాశులు వృషభ, సింహ, వృశ్చిక, కుంభములు.

ద్విస్వభావరాశులు మిథున, కన్య, ధనుస్సు, మీనరాశులు

మేషము మొదలిడి గలరాసులలో,మిథున,కన్యధనుర్మీనములు ద్విస్వభావ రాసులు.

మేష, మిథున, సింహ, తుల, ధనుస్సు, కుంభములు, (అనగా బేసిరాసులు) క్రూరరాసులు,పురుషరాసులు.

వృషభ, కర్కాటక, కన్య, వృశ్చిక, మకర మీనములు, (అనగా సరిరాసులు) సౌమ్యరాసులు. స్త్రీరాశులు.

మేష సింహ ధనస్సులు పిత్తప్రకృతిరాసులు.
వృషభ కన్యామకరములు వాతప్రకృతి గలవి.
మిథున తులా కుంభములు వాతపిత్త కఫ ప్రకృతి గలవి.
కర్కాటక వృశ్చిక మీనములు శ్లేష్మప్రకృతి కలవి.

రాశి వర్ణములు

శ్లో॥ రక్తగారశుక్ల కాంతిపాటలాః పాండుచిత్రరుచినీలకాంచనాః।
పింగళాః శబల బభ్రుపాండురాస్తు బ్రురాది భవనేమ కల్పితాః ॥

మేషము ఎరుపు, వృషభం తెలుపు, మిథునం ఆకుపచ్చ కర్కాటకం పాటలము (తెలుపు పసుపు కలిసిన రంగు) సింహం చిత్రవర్ణము, కన్యనీలము, తుల బంగారు రంగు, వృశ్చికం ధూమ్ర (బూడిద) వర్ణము, ధనస్సు పసుపు, మకరం పింగళ (నీలము తెలుపు కలిసిన రంగు) కుంభము తెలుపు రంగులు గలిగియుండును.

రాశులు - జాతులు

శ్లో॥ మీనాలి వృషభా విప్రాశ్చాపా జహోర యోనృపాః
కుంభ యుగ్మతులాస్వైశ్యాః శూద్రాః స్త్రీ మృగకర్కటాః ॥

మీన, వృశ్చిక, వృషభములు. బ్రాహ్మణ, సంబంధ రాశులు, ధనుర్లేష సింహములు క్షత్రియ వర్గములు, కుంభ మిథున తులలు వైశ్య వర్గమునకును, కన్యా మకర కర్కటకములు శూద్రజాతికిని సంబంధించినవి.

రాశి (లగ్న) ప్రమాణములు

పండితులచేవ్రాయబడిన సాధారణ లగ్నప్రమాణములు ఈవిధముగా నున్నవి.

శ్లో॥ మీనమేషం చతుర్థ్యాంశం చతుర్థాంశం వృషకుంభయోః
పంచవిభాదమ్యాగాయుగ్మా । పంచార్ధం ధనుకర్కటే ॥
సింహాశ్చ్రీకసంచార్ధం పంచవిభాదస్తులాంగనా
షష్ఠవిభానాంతులగ్నానాం । మానమేషం ధురర్ధకా॥

మీన మేషములకు 4 ఘడియలు, వృషభ కుంభములకు 4 ఘ॥ 30 విఘ॥ మకర మిథునములకు 5 ఘ॥ 15 విఘ॥,ధనుః కర్కాటకములకు 5 ఘ॥ 30 విఘ॥, సింహా వృశ్చికములకు 5 ఘ॥30 విఘ॥, తుల 5 ఘ॥15 విఘ॥ చెప్పబడినది.

కాని లగ్న సమయములు ప్రాంతమునబట్టి మారుచుండును. పిల్ల యన భూమధ్యరేఖా ప్రాంతములకు సరిపడు సమయములు యితర ప్రాంతములకు సరిపడవు. భూభ్రమణము ఋతువుల వలన తేడాలు వచ్చుచుండును. గాన దేశాంతర లగ్న ప్రమాణములు యీ దిగువను యివ్వబడుచున్నవి. ప్రాంతమును బట్టి సరి చూచుకొనవలెను.

యింతేగాక ఇంకొక విశేషము గలదు. సూర్యోదయ లగ్నమునకును యితర లగ్నములకును కాలమునబట్టి ప్రాంతీయ లగ్న ప్రమాణములు వ్యత్యాసము తగ్గి లగుచుండును. అట్టిదానిని శ్రీ పిడపర్తి చిన కృష్ణమూర్తిశాస్త్రి, శ్రీ సుబ్రహ్మణ్యశాస్త్రి గార్లచే గణింపబడిన సూర్య కాన్తీయ సనాతన పంచాంగమందు చేయబడిన ప్రతిదినమునకు యిచ్చియున్నారు. వాటిని చూచి జాతకమున కవసరమగు వానిని గ్రహించవచ్చును.

ప్రాంతీయ లగ్న ప్రమాణములు

లగ్నములు	రాజమండ్రి	విజయనగరం	విజయవాడ	తిరుపతి	మద్రాసు	హైదరాబాదు
మేషం	4-22	4-20	4-23	4-28	4-30	4-21
వృషభం	5-01	5-00	5-02	5-04	5-05	5-00
మిథునం	5-31	5-31	5-30	5-29	5-26	5-31
కర్కాటకం	5-31	5-33	5-31	5-26	5-25	5-32
సింహం	5-17	5-19	5-16	5-10	5-08	5-18
కన్య	5-13	5-16	5-12	5-06	5-04	5-06
తుల	5-24	5-27	5-24	5-17	5-17	5-26
వృశ్చికం	5-35	5-37	5-34	5-31	5-30	5-36
ధనుస్సు	5-18	5-17	5-18	5-19	5-20	5-18
మకరం	5-39	4-38	4-40	4-44	4-48	4-38
కుంభం	4-08	4-05	4-07	4-17	4-16	4-00
మీనం	4-01	3-59	4-02	4-07	4-10	4-00

నవగ్రహములు - విశేష గ్రహములు

జ్యోతిషమునకు నవగ్రహములు ఆధారభూతములై యున్నవి. రవ్యాది గ్రహములకు వివిధమగు పేర్లు గలవు. కొన్నింటిని ఈ దిగువ నిచ్చుచున్నాను.

శ్లో॥ హేళ: సూర్యస్తపన దినకృద్భానుః పూషారుణార్కా:
సోమ: శీతద్యుతిరుడుపతిర్గ్లౌర్మృగాంకేందు చంద్రా:
ఆరోవక్రక్షితిజరుధిరాంగారకక్రూర నేత్రా:
సౌమ్యస్తారాతనయ బుధవిద్బోధనాశ్చేందుపుత్ర:

శ్లో॥ మంత్రీ వాచస్పతీ గురుః సురాచార్యదేవేజ్యజీవా:
శుక్ర: కవిసిత భృగుసుతాచ్యుజిద్దానవేజ్యా:
ధాయాసూను స్తరణితనయ: కోణశన్యార్కిమందా
రాహు: సర్పాసురఫణితమ: సింహికేయాగవశ్చ ॥

హేళ, సూర్య, తపన, దినకృత్, భాను, పూష, అరుణ, అర్క యివి రవికి నామములు. చంద్రునకు సోమ, శీతద్యుతి, ఉడుపతి, గ్లౌ, మృగాంక, ఇందు, చంద్ర అనుపేర్లను ఆర, వక్ర, క్షితిజ, రుధిర, అంగారక, క్రూరనేత్ర అనునవి కుజునకును,సౌమ్య, తారాతనయ, బుధ, విద్, బోధన ఇందు పుత్ర యనునవి బుధునకును మంత్రి, వాచస్పతి, గురు సురాచార్య, దేవేజ్య, జీవ అనునవి గురునకును, శుక్ర, కవి, సితా, భృగుసుత, అస్యుజిత, దానవేజ్య, అనునవి శుక్రునకును, ధాయాసుత, తరణితనయ, కోణ, శని, అర్కి, మందయనునవి శనికిని, సర్ప, అసుర, ఫణి, తమస, సింహికేయ అనునవి రాహువునకును ధ్వజ, శిఖి, కేతు, అనునవి కేతువునకును పేర్లు.

ఉపగ్రహములు

శ్లో॥ క్రమశ: కాల పరిధి ధూమార్థప్రవారాహ్వయా:
యమకంటక కోదండ మాందిపాతోపకేతవ: ॥

కాలుడు, పరిధి, ధూముడు, అర్థప్రహరుడు, యమకంటకుడు, కోదండము, మాంది, పాత, ఉపకేతు, అనునవి వరుసగా రవ్యాది గ్రహములకు ఉపగ్రహములు. యివి ఆయా గ్రహముల యంశోద్భవములు.

గ్రహములు - దిక్కులు

శ్లో॥ ప్రాగాద్యా:రవిశుక్ర లోహితతమసౌరీందువిట్సూరయ:
క్షేణేంద్వర్కమపిరేసుతార్కతనయా: పాపబుధస్థైర్యుత: ॥

తూర్పునకు సూర్యుడు, ఆగ్నేయమునకు శుక్రుడు, దక్షిణమునకు కుజుడు, నైఋతి దిక్కునకు రాహువు, పశ్చిమమునకు శని, వాయవ్యదిశకు చంద్రుడు ఉత్తరదిక్కునకు బుధుడు, ఈశాన్యమునకు గురుడు అధిపతులు.

గ్రహవర్ణములు

శ్లో॥ వర్ణాస్త్రామ సితారక్తహరితా పీతకర్బురా: ।
కృష్ణకాంతి రవ్యాదీనాం నష్టాదౌచప్రకీర్తితా: ॥

తామ్రవర్ణము, తెలుపు, ఎరుపు, ఆకుపచ్చ, పసిమి, వర్ణాంచితము,నలుపు వర్ణములు రవ్యాది గ్రహములకు వర్తించును. శుక్రుడు తెలుపు, ఈ వర్ణముల ప్రశ్నాదికములయందును నష్టవస్తువుల యందునూ చూడనగును.

గ్రహజాతులు - గుణములు

శ్లో॥ విప్రౌజీవసుతౌదిశినేరుధిరౌ భూపాలకో వైశ్యరాట్
ఇందుశూద్రకులాధిప: శశిసుతోమందోంత్యజానాంపతి:
ఆదిత్యామరమంత్రి శీతకిరణా: సత్వ ప్రధాన గ్రహా: ।
శుక్రజ్ఞా సరజోగుణా శశిధరాపుత్రౌతమ: స్వామినౌ ॥

గురుశుక్రులు బ్రాహ్మణులు, రవి కుజులు క్షత్రియులు చంద్రుడు వైశ్యుడు, బుధుడు శూద్రకుల ప్రముఖుడు, శని అంత్యకులజుడు, రవి చంద్రగురులు సత్వగుణ ప్రధానులు, బుధ శుక్రులు రజోగుణ ప్రధానులు, శని కుజులు తమోగుణ ప్రధానులు.

గ్రహాధిపత్యములు

యింతవరకు గ్రహముల జాతులు వర్ణములు మొదలగు వానిని గూర్చి తెలుసుకొనియున్నాము. ముఖ్యముగా గ్రహముల అధిపత్యములను ఈ క్రింది శ్లోకరూపమున జ్ఞప్తియందుంచుకొనుట మంచిది.

శ్లో॥ సింహస్యాధిపతి స్సూర్య: । కర్కటస్య నిశాకర: ॥
మేషవృశ్చిక యోర్భౌమ: । కన్యామిథునయోర్బుధ: ।
కోదండమీనయోర్మంత్రీ । తులావృషభయోర్భగు: ।
నక్రకుంభరాశేశ్చ నాయకస్సూర్యనందన: ॥

సూర్యుడు సింహరాశికిని, కర్కాటకమునకు చంద్రుడును అధిపతులు. మేష వృశ్చికములకు కుజుడు, కన్యా మిథునములకు బుధుడు, ధనుర్మీనములకు గురుడును, తులా వృషభములకును శుక్రుడును, మకర, కుంభముల రెంటికి శనియు అధిపతులై యున్నాడు.

గ్రహములు - ఉచ్ఛ - నీచలు

ఆధిపత్యములు తెలుసుకొనియున్నాము గదా జాతకమున రశ్మిసాధనకు, ఫలితములకు గ్రహముయొక్క శుభపాప నిర్ణయము చేయుటకు ఉచ్ఛ- నీచలు అత్యవసరము.

శ్లో॥ మేషోవృషోమకర షష్ఠకులీరమీనా
స్త్రీ చతుంగ భవనాని తదస్తనీచాః
నిత్యాంగనా హరిమయా మనుసారర
సంఖ్యాదివాకర ముఖాదతి తుంగభాగాః ॥

రవ్యాది సప్త గ్రహములకునూ క్రమముగా మేషము, వృషభము, మకరము, కన్య, కర్కాటకము, మీనము, తులా రాశులు ఉచ్చస్థానములు.

సూర్యుడు మొదలగు గ్రహములకు వారి ఉచ్చనుండి 7వ రాశి నీచరాశి యగును.

రవి నుండి ఉచ్చలోనున్న గ్రహమునకు తన ఉచ్చరాశిలో పరమోచ్ఛ భాగాలు ఈ దిగువ విధముగా నుండును.

రవికి మేషంలో 10వ భాగము, చంద్రునకు వృషభములో 3వభాగము, కుజునకు మకరములో 28వ భాగము, బుధునకు కన్యలో 15వ భాగము, బృహస్పతికి కర్కాటకములో 5వ భాగము, శుక్రునకు మీనములో 27వ భాగము, శనికి తులలో 20 భాగములు పరమోచ్ఛభాగలు.

ఈ క్రింది పట్టిక చూడుడు

గ్రహము	ఉచ్చరాశి	భాగలు(డిగ్రీ)	నీచరాశి	డిగ్రీలు
రవి	మేషం	10^0	తుల	10^0
చంద్రుడు	వృషభం	3^0	వృశ్చికం	3^0
కుజుడు	మకరం	28^0	కర్కాటకం	28^0
బుధుడు	కన్య	15^0	మీనం	15^0
గురుడు	కర్కాటకం	5^0	మకరం	5^0
శుక్రుడు	మీనం	27^0	కన్య	27^0
శని	తుల	20^0	మేషం	20^0
రాహు	వృషభం		వృశ్చికం	
కేతు	వృశ్చికం		వృషభం	

గ్రహముల స్వక్షేత్ర మూలత్రికోణములు

శ్లో॥ సింహోక్షమేషకన్యాశ్చాపస్తౌలర్భటాః క్రమశః ।
ఏతేత్రికోణ భవధన్యరా దీనాం భవంత్యేవం ॥

సింహము, వృషభము, మేషము, కన్య, ధనస్సు, తుల, ఈ రాశులు క్రమముగా రవ్యాది గ్రహములకు మూల త్రికోణస్థానము లగును.

సారావళి యను గ్రంథమునందు భాగలతో సహా చెప్పియున్నాడు.

రవికి సింహరాశియందు మొదటి 20 భా (డిగ్రీలు) మూల త్రికోణము. మిగిలిన 10 భాగాలు స్వక్షేత్రము.

చంద్రునకు వృషభములో మొదటి 3 భాగాలు ఉచ్ఛము. మిగిలిన 27 భాగములు మూలత్రికోణము.

కుజునకు మేషమందు 12 భాగములు మూలత్రికోణము మిగిలిన 18 భాగము స్వక్షేత్రము.

బుధునకు కన్యయందు 15 భాగములు ఉచ్ఛము, 5 భాగములు మూలత్రికోణము. మిగిలిన 10 భాగములు స్వక్షేత్రము.

గురునకు ధనస్సునందు 10 భాగములు మూలత్రికోణము. తక్కిన 20 భాగములు స్వక్షేత్రము.

శుక్రునకు తులయందు మొదట 15 భాగములు మూలత్రికోణము తక్కిన 15 భాగములు స్వక్షేత్రము.

శనికి కుంభరాశియందు 20 భాగములు మూలత్రికోణము తక్కిన 10 భాగములు స్వక్షేత్రము.

ఈ విధముగా గ్రహముల మూలత్రికోణములను తెలుసుకొంటిమి. యిక గ్రహములకు గల మిత్ర, శత్రు, సమత్వములను తెలుసుకొందము.

గ్రహములు - శత్రుత్వ మిత్రత్వములు

శ్లో॥ శత్రుమందసితౌ సమశ్శశిసుతో మిత్రాణిశేషారవేస్త్రీక్ష్ణాం
శుర్ధి మరశ్శిజశ్చ సుహృదశ్శేషాస్సమా సీతగో ।
జీవేందూష్ణకరాకుజస్య సుహృదః క్షోరేసితారే
సమౌమిత్రే సూర్యస్థితౌ బుధస్యహిమగుశ్శత్రు స్సమాశ్చాపరే॥

శ్లో॥ సూర్యేస్వామ్య సితావరీ రవిసుతో మధ్యపరే తస్యధా
సౌమ్యార్కీ సుహృదాసమౌ కుజగురూశుక్రస్యశేషావరీ
శుక్రజ్ఞా సుహృదౌ సమస్సురగురుస్సారస్య చాన్యేరయః
ఏప్రోక్తా స్సుహృదస్త్రికోణభవనాత్తేమీ మయాకీర్తితాః ॥

గ్రహములకు తమతమ మూలత్రికోణ రాశులనుండి 2,4,5,8,9,12 స్థానాధిపతులు తమ ఉచ్చస్థానాధిపతులు మిత్రు లగుదురు. మిగిలిన స్థానాధిపతులు శత్రువు లగుదురు. ఏ గ్రహములకు మిత్రత్వ శత్రుత్వ లక్షణములు సంభవించునో అయా గ్రహములు సములగుదురు.

గ్రహము	మిత్రులు	శత్రువు	సముడు
రవి	బుధుడు	శుక్రశనులు	చంద్ర, కుజ, గురులు
చంద్రుడు	రవి, బుధులు	లేరు	కుజ, గురు, శుక్ర, శని
కుజుడు	రవి, చంద్ర, గురులు	బుధుడు	శుక్ర, శనులు
బుధుడు	రవి, శుక్రులు	చంద్రుడు	కుజ, గురు, శనులు
గురుడు	రవి, చంద్ర, కుజులు	బుధ, శుక్రులు	శని
శుక్రుడు	బుధ, శనులు	రవి,చంద్రులు	కుజ, గురులు
శని	బుధ, శుక్రులు	రవి,చంద్ర, కుజులు	గురువు

గ్రహములకు మిత్ర, శత్రు, సమగ్రహముల గూర్చి తెలుసుకొని యున్నాము. యిక గ్రహముల తాత్కాలిక మిత్రశత్రుత్వములను తెలుసు కొందము.

బృహజ్జాతకమున

శ్లో॥ అన్యోన్యస్య ధనవ్యయాయ సహజవ్యాపార బంధుస్థితాః
తత్కాలే సుహృద స్వతుంగభవనేష్వేకేరయస్త్వన్యధా
ద్వ్యేకాను క్రభవాన్ సుహృత్సమరిపూన్ సంచిత్య నైసర్గికాన్
తత్కాలే చ పునస్తతాసధి సుహృన్నిత్రాదిభిః కల్పయేత్ ॥

రవ్యాది గ్రహములు రాశి చక్రమున తానున్న రాశినుండి 2,3,4,10, 11,12 రాసులందున్న గ్రహము తాత్కాలిక మిత్రులగుదురు. మిగిలిన స్థానముల (1,5,6,7,8,9,) యందున్న గ్రహములు తాత్కాలిక శత్రువులగుదురు.

అయినను యిందు మరియొక విశేషము గలదు. నైసర్గిక శత్రు గ్రహము తాత్కాలిక శత్రు వయ్యేనేని అధిశత్రు వగును. ఉదా : రవికి శని శత్రువు. రవినుండి శని సప్తమస్థానమున నున్నచో అధిశత్రువగును. వీరిరువురి దశాంతర్దశ లలో కష్టములు కలిగింతురు.

నైసర్గిక మిత్ర గ్రహము తాత్కాలిక మిత్రు డయ్యేనేని అధిమిత్రుడగును.

ఉదా : రవికి బుధుడు మిత్రుడు, రవినుండి బుధుడు 12 లేక 2వ స్థానమున ఉన్నచో తాత్కాలిక మిత్రుడగును. అందుచే ఈ రవికి బుధుడు అధిమిత్రుడగును.

ఈ గ్రహముల యొక్క దశాంతర్దశలలో శుభఫలములు చేయును.
తాత్కాలిక శత్రువై నైసర్గిక మిత్రుడైన సముడగును.
తాత్కాలిక శత్రువై నైసర్గికసము డయ్యేనేని శత్రువే యగును.

రాహు కేతువులకు ఉచ్చ, నీచ, మూలత్రికోణ స్వక్షేత్రమిత్ర శత్రు నిర్ణయము

ఇక రాహుకేతువుల గూర్చి తెలుసుకొందము. ఇవి ఛాయాగ్రహములు వీని గూర్చి గోపాలరత్నాకరమందు.

శ్లో॥ ఉచ్చంతయుగ్మం హరిభం త్రికోణం
కన్యాగృహం శుక్రశనౌచ మిత్రో
అర్కక్షశాంకో ధరణీ సుతశ్చ
రాహోస్తు శత్రూన్ ప్రవదంతి తద్జ్ఞాః ॥
ఉచ్చంతు చాపం ఘట భంత్రికోణం
మీనం గృహం శుక్రశనౌచశత్రూ
అర్కక్షశాంకోధరణీ సుతశ్చ
కేతోశ్చ మిత్రాణి వదంతి చాన్యే ॥

రాహువునకు మిథునము ఉచ్చరాశి, సింహము త్రికోణము, కన్య, స్వక్షేత్రము, శుక్రశనులు మిత్రులు, సూర్యచంద్ర కుజులు శత్రువులు.

కేతువునకు ధనస్సు ఉచ్చ, కుంభము త్రికోణము మీనము స్వక్షేత్రము, శుక్ర శనులు శత్రువులు, రవి చంద్రులు కుజులు మిత్రులు.

ఇంత వరకు రాశులు, గ్రహములు, నక్షత్రముల గూర్చి నేర్చుకొని యున్నాము. ఇంకను జాతకము వ్రాయుట గూర్చి వరుసగా నేర్చుకుందము.

తిథ్యాదులయందు దేశాంతరచక్రము

భూమిపైగల వివిధ ప్రదేశములలో వేర్వేరు సమయములలో సూర్యోదయ సూర్యాస్తమానము లగుచుండును గదా! ఉదాహరణకు విజయనగరమునకు ఉదయం గం॥6-00లు అగునపుడు సూర్యోదయమైన యెడల కలకత్తాకు యింకను ముందుగా సూర్యోదయ మగును. ఏల యనగా విజయనగరముకంటె

కలకత్తా తూర్పుగా నున్నది. అందుచే భూభ్రమణ వేగమున ముందుగా తూర్పుదేశములకు సూర్యోదయ సూర్యాస్తమానములు జరుగు చుండును. అటులనే పడమరగా నున్న దేశములకు వెనుకగా సూర్యోదయాస్తమానములు జరుగును. ఒక ప్రదేశమున గల ప్రాంతీయ పంచాగమునుచూచి జననమందిన స్థలమునకు సమయమును సంస్కరించవలెను. అట్లు కానిచో గణితములు పెచ్చు తగ్గులు కల్గి జాతకము తప్పుగా వ్రాయబడును. గాన దేశాంతర సమయ సంస్కారము అత్యంత అవసరము. గాన తిథ్యాదులయందు దేశాంతర చక్రమును ఈ దిగువను పొందుపరచుచున్నాను.

ఈ దేశాంతర చక్రము రాజమండ్రి నుండి ముందు వెనుకలుగల స్థలము నకు చూపబడినవి. అందు నెల నెలకు ఒక్కొక్క విధముగా సంస్కార సమయములు మారుచుండును. యిందు చూపబడిన అంకెలు విఘడియలలో నీయబడినవి. రాజమండ్రికి పశ్చిమ దేశములవారు తిథ్యాదులయందు తీసివేయగాను తూర్పు దేశములవారు కలుపగాను ఆ ప్రదేశమునకు తిథ్యాదుల సమయము వచ్చును. అనగా రాజమండ్రికి ఉ॥6-00లకు సూర్యోదయ మైనదనుకొనుము. విజయనగర ప్రాంతమునకు సూర్యోదయమున చైత్రమాస మేషాయనమున + 16 విఘడియలు యిచ్చియున్నారు. దీనిని సంస్కరించవలెనన్న తూర్పుదేశము విజయనగరము కాబట్టి 16 విఘడియల సమయమును కలుపవలెను. అందుచే సూర్యోదయమున 16 విఘడియలను తీసివేసిన విజయనగరమునకు సమయము వచ్చును.

ఉదా : 16 విఘడియలు, అనగా 2-1/2 విఘడియలు 1 నిమిషము. అట్లు లెక్కించగా 6 ని॥ 24 సెకనులు, వచ్చినది. దీనిని సూర్యోదయ సమయమగు గం॥ 6-00 నుండి తీసివేయగా (అనగా సమయమును కలుపుట) గం॥ 6-00. 6-24= 5 గం॥ 49 ని॥ 36 సె॥లు అగుచున్నది. అది విజయనగరమునకు సూర్యోదయ సమయము. ఆ విధముగా సమయ సంస్కారమునకు ఈ దేశాంతర సంస్కార చక్రము అత్యంత అవసరము.

గ్రామము	చైత్రము మేషమాసం	వైశాఖ వృషభ	జ్యేష్ఠం మిథునం	ఆషాఢం కర్కాటకం	శ్రావణం సింహం
శృంగేరి	-65	-73	-79	-80	-79
మైసూరు	-50	-60	-69	-72	-69
బెంగుళూరు	-42	-51	-58	-61	-58
అనంతపురం	-42	-47	-51	-57	-51
బళ్ళారి	-42	-52	-55	-56	-55
కర్నూలు	-33	-40	-42	-43	-42
హైదరాబాదు	-32	-31	-30	-30	-30
తంజావూరు	-27	-40	-51	-54	-51
కుంభకోణం	-23	-33	-47	-51	-47
వరంగల్లు	-24	-23	-23	-22	-23
తిరుపతి	-25	-31	-36	-39	-36
నెల్లూరు	-17	-23	-27	-29	-27
మదరాసు	-15	-24	-31	-33	-31
కాంచీపురం	-20	-28	-36	-38	-36
విజయవాడ	-12	-13	-14	-14	-14
భద్రాచలం	-9	-7	-5	-4	-5
బందరు	-7	-7	-8	-8	-8
విజయనగరం	+16	+18	+20	+22	+20
బరంపురం	+30	+34	+38	+41	+38
రంగూన్	+145	+145	+144	+144	+444

భాద్రపదం కన్య	ఆశ్వయుజం తుల	కార్తికం వృశ్చికం	మార్గశిరం ధనస్సు	పుష్యం మకరం	మాఘం కుంభం	ఫాల్గుణం మీనం
-73	-65	-57	-53	-49	-53	-57
-60	-50	-41	-32	-28	-32	-41
-51	-42	-33	-26	-23	-26	-33
-47	-42	-37	-33	-31	-33	-37
-52	-42	-46	-44	-43	-44	-46
-40	-33	-34	-32	-31	-32	-34
-31	-32	-33	-33	-34	-33	-33
-40	-27	-14	-4	-0	-4	-14
-33	-23	-9	+2	+5	+2	-9
-23	-24	-25	-25	-26	-25	-25
-31	-25	-19	-14	-12	-14	-19
-23	-17	-11	-7	-5	-7	-11
-24	-15	-6	-0	-3	-0	-6
-28	-20	-11	-3	-1	-3	-11
-13	-12	-11	-10	-10	-10	-11
-7	-9	-12	-14	-15	-14	-12
-7	-7	-6	-5	-5	-5	-5
+18	+16	+14	+12	+10	+12	+24
+34	+30	+26	+22	+20	+22	+26
+145	+145	+145	+146	+146	+146	+145

శిశుజనన ప్రాంతమునకు సూర్యోదయ నిర్ణయము

జాతకము వ్రాయవలెనన్న కాలము అతి ముఖ్యమైనది. మన సమయము I.S.T (యిండియన్ స్టాండరు టైము) అయివున్నది. దేశమునకంతయు ఒకే సమయము సరిపడదుగదా! అందుకని సూర్యోదయ సమయమును దేశాంతర చక్రము ననుసరించి సవరించుదుము. యిందు యిచ్చుచున్న జాతకము ఒకే ఒక జాతక ఉదాహరణ. ఈ పొత్తమున వేరొక జాతకమును ఉదాహరణగా యిచ్చుటలేదు.

ఏ ప్రాంతమున శిశు జననమైనదో ఆ ప్రాంతమునకు రాయబడిన పంచాంగము ఐనచో అందుగల సూర్యోదయమును యథాతథముగా స్వీకరించవచ్చును. వేరొక ప్రాంతమున దైనచో సమయ సంస్కార మవుసరము. సమయ సంస్కారమునకు వెనుక పేజీలోగల సంస్కారచక్రము నుపయోగించి సమయమును సాధించవలెను. అట్లు వచ్చిన సూర్యోదయ మందురు. యిపుడు సూర్యోదయ సంస్కారమును చూతము. ముందు ఈయబోవు ఉదాహరణ జాతక శిశు జననము తేదీ 3-9-91 నాడు విజయనగర ప్రాంతమున రాత్రి గం॥ 10-35 ని॥లకు జన్మించెను. ఆ శిశువు యొక్క జాతకము రాజమండ్రి పిడపర్తి వారి దృక్సిద్ధ సనాతన పంచాంగమునుబట్టి గుణింపబడినది.

రాజమండ్రికి ఆ దినమున పంచాంగమున చూపిన సూర్యోదయ సమయము గం॥ 5-51 ని॥

దేశాంతర చక్రమున సెప్టెంబరు నెల కన్యాయనముగా గమనించబడినది. కన్యాయనమందు రాజమండ్రికి విజయనగరమునకు సూర్యోదయమున గల తేడా 18 విఘడియలుగా యివ్వబడినది.

18 విఘడియలను నిమిషములు సెకండ్లకోనికి మార్చగా 7 ని॥ల 12 సె॥ అయినది. రాజమండ్రికి విజయనగరము తూర్పుగా నున్నందున ముందుగా సూర్యోదయ మగును. గాన పంచాంగమున యిచ్చిన సమయములో 7 ని॥ 12 సె॥లు తీసివేయవలెను. అట్లు తీసివేయగా 5-51 -07-12=5 గం॥ల 43 ని॥ల 48 సె॥లు అయినది. విజయనగర ప్రాంతమునకు 3-9-91 తేదినాడు నుట్ట సూర్యోదయం 5 గం॥ల 43 ని॥ల 48 సె॥లుయైనది.

అటులనే విజయనగర పంచాంగమున ననుసరించి రాజమండ్రికి సమయ సంస్కరణ చేయుటకు సూర్యోదయమున 7 ని॥ల 12 సె॥లు కలుపవలెను.

జనన కాలనిర్ణయ సూత్రములు

సూర్యోదయమును స్ఫుటము చేయుటను మనము తెలుసుకొని యున్నాము. జననకాలమును నిర్ణయించుటకు కొన్ని సూత్రములు గలవు. గమనించుడు.

వారు మనకు యిచ్చిన జనన సమయము నుంచి స్ఫుటసూర్యోదయమును తీసివేయగా మిగిలిన గంటలు నిమిషములను విఘడియలలోనికి మార్చవలెను.

ఉదా : జనన సమయం రాత్రి గం॥ 10-35 ని॥ అని యిచ్చియున్నారు. ఆ సమయము ఆంగ్లేయమానము ప్రకారము 22 గం॥ 35 ని॥లు అగును. (రాత్రి 12 గంటలకు దినము మారునను ఆంగ్లేయ సిద్ధాంతము ననుసరించి) మనము ముందు కనుగొన్న విధముగా స్ఫుట సూర్యోదయము గం॥ 5-43 ని॥ల 48 సె॥

శిశుజననం 12+10-35=22-35 యిందు స్ఫుట సూర్యోదయమును తీసివేయగా 5-42-48=16 గం॥ 51 ని॥ 12 సె॥ వచ్చినవి. వాటిని విఘడియలుగా మార్చవలెను.

ముందుగా సెకండ్లలోనికి మార్చగా 16×60+51×60+12= 60672 సె॥ 1 విఘడియగాన 24చే భాగించగా 60672 ÷ 24 = 2528 విఘడియలు వచ్చినవి.

ఆ విఘడియలను 4చే గుణించి 9చే భాగించగా వచ్చిన శేషము, అశ్విని, మఘ, మూల, ఆదిగా గల నక్షత్ర సంఖ్య జన్మ నక్షత్ర సంఖ్యకు సరిపోవలెను. అట్లు సరిపడకున్నచో ఎంత సంఖ్య చాలదో అన్ని 7లను పూర్వము వచ్చిన విఘడియలకు కలుపవలెను. మరల మునుపటివలెనే గుణించి భాగించవలెను. యిపుడు మనకు వచ్చిన 2528 విఘడియలను 4చే గుణించి 9చే భాగించవలెను. 2528×4=10112÷9= (1123) శేషము 5 వచ్చినది. జాతకుని జన్మనక్షత్రము ఆరుద్ర ఇది అశ్వన్యాదిగా 6వ తార. అయితే మన గణితములో 5 వచ్చినది. అనగా 1 చాలినదికాదు. అందుచే మొదటి విఘడియలకు 7 కలుపవలెను. అట్లు కలుపగా 2535×4÷ 9=6 శేషం వచ్చినది. యిపుడు జన్మనక్షత్రమునకు అశ్వన్యాదిగా సరిపోయినది. దీనిని మరల 3చే గుణించి 7చే భాగించగా వార సంఖ్యకు సరిపోవలెను. 2535×3÷7=3 శేషం వచ్చినది. ఆదివారాదిగా 3వది మంగళవారం కావున వారమునకును సరిపోయినదిగాన శిశుజననము 2535 విఘడియలు అని గమనించవలెను.

దీనినిబట్టి జననకాల విఘడియలను 4చే గుణించి 9చే భాగించగా శేషము నక్షత్రసంఖ్యయు 3చే గుణించి 7చే భాగించగా శేషము వార సంఖ్యయు రావలెను.

అట్లు రానిచో ఎంత సంఖ్య మొదట చేసిన గణితమునకు చాలదో అన్ని 7లను నక్షత్ర సంఖ్య కొరకును, వారసంఖ్య సరిగా రాకున్నచో ఎంత చాలదో అన్ని 9లను జననకాల విఘడియలకు కలిపివేసి మరల గుణించగా యదార్థజననకాల విఘడియలు వచ్చును.

2535÷60=42-15 విఘడియలు అగును. కావున జన్మసూర్యోదయాది ఘడియలు 42 విఘడియలు 15 అగును.

ఈ విధముగా జన్మ సమయమును కనుగొనవలెను.

స్త్రీ పురుష శిశు నిర్ణయం

సూర్యోదయాది జననకాల విఘడియలను 225చే భాగింపగా శేష సంఖ్య 1 నుండి 15 వరకూ పురుషుడు, 16 నుంచి 45వరకూ స్త్రీ. 46 నుండి 90 వరకూ పురుషుడు, 91 నుండి 150 వరకు స్త్రీ, 151 నుండి 225 వరకూ పురుషుడు అని గ్రహించవలెను.

సూర్యోదయాది జననకాల విఘడియలు 2535

దానిని 225 చే భాగించగా	225) 2535 (11
60 శేషము వచ్చినది గాన	225
46 నుంచి 90 వరకూ పురుషుడు	285
గాన ఈ శిశువు పురుష శిశువు	285
	60

యిక శిశుజనన సమయము వారిచ్చినది గం॥ 10-35 ని॥ మనకు లెక్క ప్రకారము వచ్చినవి. వారిచ్చిన సమయముకన్న 7 విఘడియలు ఎక్కువ వచ్చినది. 7 విఘడియలు అనగా 2 ని॥ 48 సె॥ అగును గదా! వారిచ్చిన సమయమునకు ఈ 2 ని॥ 48 సె॥ కలుపగా గం॥ 10-35 ని॥+2ని॥ 48 సె॥ = గం॥ 10-37 ని॥ 48 సె॥ ఈ సమయము గం॥ 10-37 ని॥ల 48 సె॥ స్ఫుట జన్మ సమయముగా గుర్తించవలెను.

యింతవరకు సూర్యోదయ స్ఫుటము జన్మ సమయమును కనుగొనుట, పురుషశిశువా, స్త్రీశిశువా అనునది ఎట్లుతెలుసుకొనవలెనో నేర్చుకొనియున్నాము.

జన్మ లగ్నమును తెలుసుకొనుట

యివుడు జన్మ లగ్నమును నిర్ణయము చేయుటను తెలుసుకొందము.

సూర్యుడు ఏ రాశిలో ఉండునో ఆ రాశి ఉదయ లగ్నమగును. అనగా సూర్యునితోపాటు ఆ రాశి ఉదయించును. ఐనను సూర్యోదయము జరుగు సరికి ఆ లగ్నము కొంత భుక్తియగును. అనగా సూర్యోదయ కాలమునకు కొంత ముందుగా రాశిలో కొంత భాగము జరిగిపోవును. ఎంత కాలము ఆ రాశిలో జరిగినదో దానిని భుక్తి యందురు. ఆ భుక్తి దినమున కొక రీతిగా మారుచుండును. సూర్యోదయ సమయమునకుగల రాశి భుక్తిని పంచాంగమును చూచి ఆ భుక్తిని సూర్యోదయ సమయమునకుగల లగ్నముయొక్క ప్రమాణమునుండి కొట్టివేయగా ఉదయ లగ్న శేషము వచ్చును.

ఆ లగ్న శేషమునకు తర్వాత లగ్నకాలములను వరుసగా సూర్యోదయాది జననకాల ఘడియలవరకు కలుపవలెను. అట్లు కలుపగా జన్మలగ్నము వచ్చును. ప్రాంతీయ లగ్న ప్రమాణములు ముందు ఈయబడినవి. యివుడు జాతకమున లగ్నమును కనుగొందము.

స్ఫుట సూర్యోదయం	5-43-48
సూర్యోదయాది జననకాల ఘ॥ 42-5 విఘడియలు	ఘ-విఘ
ఉదయ లగ్న సింహ ప్రమాణం (విజయనగరానికి)	5-19
సింహలగ్న భుక్తి (పంచాగము) ననుసరించి	2-54
సూర్యోదయమునకు సింహ లగ్న శేషం	2-25
కన్యాలగ్న ప్రమాణం	5-16
తులా లగ్నం	5-27
వృశ్చికం	5-37
ధనస్సు	5-17
మకరం	4-38
కుంభం	4-05
మీనం	3-59
మేషం	4-20
మేష లగ్నాంతం వరకు	41-04

ఈ లగ్నము తర్వాత జననకాలం గనుక వృషభలగ్నమున జననమైనది. యివుడు లగ్నభుక్తి శేషాదులను గమనింతము.

	ఘ-విఘ
సూర్యోదయాది జననకాలం	42-15
మేషలగ్నాంతం వరకు	41-04
జననకాల వృషభ లగ్నంలో భుక్తి	1-11
	ఘ-విఘ
వృషభ లగ్న ప్రమాణము	5-00
వృషభ లగ్న భుక్తి	1-11
వృషభ లగ్న శేషం	3-49

ఈ విధముగా లగ్నభుక్తి శేషాదులను సాధించవలెను.

నక్షత్రాద్యంత భుక్తి శేషాదులు

ప్రాచీన కాలమానము ప్రకారము దినమునకు 60 ఘడియలు. మనకు ఏ దినమునకు నక్షత్రాద్యంతము కావలెనో అంతకు ముందు దినమున ఆ నక్షత్రము ఎంత వరకు నున్నదో తెలుసుకొనవలెను.ఒకానొకప్పుడు ఆనక్షత్రము మరునటి దినమునకు ఉన్నచో ఎంతవరకు ఉన్నదో చూచుకోవలెను. అదెట్లని దినప్రమాణ మగు 60 ఘడియలలో మనకు కావలసిన నక్షత్రమునకు ముందు గల నక్షత్రకాలము పంచాంగమున నుండును. దానిని 60 ఘడియలలో కొట్టివేయవలెను.

ఉదా : 3-9-91 నాడు మృగశిర నక్షత్రము 13 ఘ॥ల 24 విఘడియల వరకు గలదు. దానిని 60 ఘ॥లలో కొట్టివేయవలెను.

60-00-13-24= 46-36 అగును. మరునాడు 9 ఘడియల 18 విఘడియల వరకు ఆరుద్రా నక్షత్రము గలదు. దానిని ఆ రోజున గల నక్షత్ర కాలమునకు కలుపగా నక్షత్రాద్యంతము వచ్చును.

అనగా 3-9-91 దిన ఆరుద్రా నక్షత్రము	46-36
మరునాడు ఆరుద్రా నక్షత్రము	9-18
యిది నక్షత్రాద్యంత కాలము	55-54

ఈ విధముగా సాధించబడిన నక్షత్రాద్యంత కాలమునుండి జననకాల మునకగు నక్షత్ర భుక్తిని సాధించవలెను.

నక్షత్రభుక్తి - శేషము

శిశువు జనన మందిన దినమునసే శిశు జననము కన్న ముందుగా నక్షత్రము మారినచో నక్షత్రభుక్తిని, జనన మందిన తర్వాత నక్షత్రము మారినచో నక్షత్ర శేషమును తీసుకొనవలెను. రెండు పద్ధతులును దిగువ నీయబడినవి చూడుడు.

	ఘ- విఘ
సూర్యోదయాది జనన కాలం	42-15
ముందుగా శిశువు జననము వరకుగల కాలము. అనగా (ముందు నక్షత్రము మృగశిర ఎంత వరకు గలదో ఆకాలము)	13-24

యీ సమయములో స్ఫుట సూర్యోదయమునకు సవరించిన కాలమును ఈ జాతకమున కలుపవలెను.

	ఘ-విఘ
ముందుగల నక్షత్ర సమయము	13-24
సూర్యోదయమునకు సవరించిన కాలము	0-18
	13-42

సూచన : పంచాంగమున రచించిన ప్రదేశమున కన్న జననము తూర్పుగానున్న ప్రదేశమున జరిగిన కలుపవలెను. పడమరగా నున్న ప్రదేశములకు తీసివేయవలెను. స్ఫుట సూర్యోదయమునకుచేసిన విధానమునకు వ్యతిరేకముగా నిచట వేయవలెను

సూర్యోదయాది జననకాల ఘడియలు	42-15
ముందుగల నక్షత్రకాలము (సవరింపబడినది)	13-42
తీసివేయగా వచ్చిన కాలము	28-33

దీనినే నక్షత్రభుక్తి అందురు. అనగా శిశువు జన్మించు సమయము వరకు గదచిన జన్యనక్షత్ర కాలము.

నక్షత్రాద్యంతమునందు భుక్తిని తీసివేయగా నక్షత్రశేషము వచ్చును.

(నక్షత్ర) ఐక్షాద్యంతము 55-54 - 28-33 = 27-21 యీ 27-21 నక్షత్ర (ఐక్ష) శేష మగును.

శిశు జననమునకు ముందు దినమున నక్షత్రము మారినచో నక్షత్ర భుక్తిని సాధించుట ఎట్లనిన :

	ఘ-విఘ
సూర్యోదయాది జననకాల ఘడియలు	32-35
ముందు దినమున గల నక్షత్రకాలము	45-33
పుట్టిన దినమున గల జన్యనక్షత్ర కాలము	45-56

ముందుగా ముందు దినమున శిశువుయొక్క జన్మ నక్షత్రము ఎపుడు వచ్చినది తెలుసుకోవలెను. ఎట్లనగా దినమునకు 60 ఘడియలు గదా! అందుచే 60-00 ఘడియలలోనుండి జననమునకు ముందు దినములు గల నక్షత్ర కాలమును కొట్టివేయవలెను.

	ఘ- విఘ
	60-00
	45-33
యిది ముందు దినమున శిశుజనన నక్షత్రకాలము	14-27
జననమందిన దినమునగల నక్షత్రకాలము	45-56
యిది నక్షత్రాద్యంతము	60-23

సూర్యోదయాది జననకాల ఘడియలను అదే దినమునగల నక్షత్రకాలము నుండి తీసివేసి సవరించబడిన కాలమును కలిపినచో నక్షత్ర శేషము వచ్చును.

జన్యదిన నక్షత్ర కాలము	45-56
సూర్యోదయాది జననకాల ఘడియలు	32-15
	13-41
దీనికి సవరింపబడిన అయనాంశ కాలమును కలుపవలెను.	0-18
యిది నక్షత్ర శేషము	13-59

దీనిని నక్షత్రాద్యంతము నుండి తీసివేయగా నక్షత్రభుక్తి వచ్చును.

నక్షత్రాద్యంతము	60-23
నక్షత్ర శేషము	13-59
యిది నక్షత్రభుక్తి యగుచున్నది	46-24

ముందు దినమునగల నక్షత్రమే జన్మదినమున కొంతవరకు నున్నచో ముందుగా భుక్తిని కట్టవలెను. శిశు జనన నక్షత్రమే ముందు దినమున కొంత కాలమునుండి యున్నయెడల నక్షత్రశేషమును కట్టవలెను. నక్షత్రాద్యంతమునుండి శేషము తీసివేయగా భుక్తి, భుక్తిని తీసివేయగా శేషమువచ్చును. యిది ముఖ్యముగా గమనించవలెను. (ఈసాధనకు ముందు యిచ్చుచున్న ఉదాహరణ జాతకము నుపయోగించ వీలులేదు.

నక్షత్రపాద ప్రమాణ, భుక్తి శేషాదులు

వచ్చిన నక్షత్ర (ఋక్ష) అద్యంతమును 4చే భాగించగా నక్షత్ర పాదప్రమాణము వచ్చును.

	ఘ-విఘ
ఉదా : నక్షత్రాద్యంతం	55-54÷4
పాదప్రమాణం	= 13-58-30 పరలు

పాదభుక్తిని కనుగొందము.

నక్షత్రభుక్తిలో ఎన్ని పాద ప్రమాణములు పోవునో చూచుకొనవలెను. మిగిలిన శేషము ఎన్నవ పాదమందుండునో ఆ శేషము ఆ పాదముయొక్క భుక్తిగా నెరుగవలెను.

నక్షత్ర భుక్తి	28-33
రెండు పాదముల మొత్తము	27-57
యిది మూడవ పాదమున భుక్తి	0-36

మూడవ పాదములో 36 విఘడియలు భుక్తి జరిగినది. యిక 3వ పాదశేషము = పాదప్రమాణం - భుక్తి

పాదప్రమాణం	13-58-30
3వ పాదభుక్తి	0-36-00
యిది 3వ పాద శేషము	13-22-30

సూచన : మొదటి పాదమున జననమైనచో నక్షత్రభుక్తి మేషాదభుక్తి, 4వ పాదమున జననమైనచో నక్షత్రశేషమే పాదశేషముగా గమనించవలెను. ఎన్నవ పాదమున భుక్తి జరిగినదో ఆ పాద శేషమును మిగిలిన పాద ప్రమాణము లను కలుపగా నక్షత్ర శేషము రావలెను.

3వ పాద శేషము	13-22-30
4వ పాద ప్రమాణము	13-58-30
	27-21-00

లగ్నస్ఫుటము

లగ్నస్ఫుట మనగా జన్మ లగ్నమునకు ముందున్న రాశులు మేషాదిగా లెక్కించి రాశులలో వేయవలెను.

ఏ లగ్నమునకైనను 30 భాగలని తెలుసుకొని యున్నాము గదా! లగ్నము కొంతవరకు భుక్తియైన పిదప శిశుజననమును కల్గునుకదా! ఆ జననము ఎన్ని లిప్తలలో జరిగినది తెలుసుకొనుటయే లగ్నస్ఫుటము చేయుట. దానికి ఈ దిగువ సూత్రమును అవలంబించవలెను.

$$\text{సూ॥} \frac{1/30}{\text{లగ్నప్రమాణ విఘడియలు}} \times \text{లగ్నభుక్తి}$$

ఉదా : జాతకమున జననము వృషభలగ్నముగా నిర్ణయించబడినది. వృషభలగ్నము మేషాదిగా రెండవది. అనగా 1 లగ్నము జరిగిపోయినది. గాన రాశులలో 1 వేయవలెను. ఇక జన్మ లగ్నమున ఎన్ని భాగల ఎన్ని లిప్తములకు జననమో పై సూత్రముననుసరించి కనుగొందము.

	ఘ- విఘ
విజయనగర ప్రాంతమునకు వృషభలగ్న ప్రమాణం	5-00
దీనిని ముందుగా విఘడియలుగా మార్చవలెను	5×60
	300
లగ్నభుక్తిని విఘడియలుగా మార్చవలెను.	1-11

$$\frac{30}{300} = \frac{10}{10} = \frac{1 \times 71}{10} = \frac{71}{10}$$ = 1×60+11= 71 విఘ

$\frac{1}{10} \times 71 = \frac{71}{10}$ యిపుడు సూత్రము ననుసరించి

71÷10=7 భా. కాగా శేషము 1 మిగిలెను. 1 భాగ యనగా 60 లిప్తలు. కావున 60ని 10చే భాగించగా 6 లిప్తలు వచ్చెను. అనగా.

లగ్నస్ఫుటము

పై జాతకము శేషము లేకుండా తెగినది. అటుల తెగకున్నచో సగముకన్న యైనచో విడిచిపెట్టి సగముకన్న ఎక్కువ యున్నచో 1 లిప్తగా తీసుకోవలెను

దశాభుక్తి శేషాదులు

మనకు జ్యోతిషమునందు నవగ్రహములయొక్క మహాదశలు అవసరమై యున్నవి. మూడేసి నక్షత్రములకు ఒక్కొక్కగ్రహము అధిదేవతలై యున్నవి. ఆయా నక్షత్రములయందు జనించినవారికి జన్మసమయమునకు ఆ నక్షత్రాధిపతి దశ జరుగుచుండును. ముందు పుటలలో నక్షత్రములు, దశాధిపతులు, దశాసంవత్సర పట్టికయందుయిచ్చియున్నాము.యికదశాభుక్తిని, శేషమునుసాధించు విధానమును వివరింతును.

ఉదాహరణ : జాతకము ఆరుద్రా నక్షత్ర జాతకము, ఆరుద్రా నక్షత్రమున జననమందినవారికి రాహు మహాదశ జరుగుచుండును. ఈరాహు మహాదశా ప్రమాణము 18 సం॥లు యీ దశాభుక్తిని త్రైరాశిక పద్ధతిలో కనుగొనవలెను.

$$\text{ఇందుకు సూత్రము} \quad \frac{\text{దశా సంవత్సరములు}}{\text{ఋక్షాద్యంతము}} \times \text{నక్షత్రభుక్తి}$$

దశా సంవత్సరములను నక్షత్రభుక్తిని గుణించి ఋక్షాద్యంతముచే భాగించగా దశాభుక్తి వచ్చును.

దీనిని 2 పద్ధతుల ద్వారా సాధించవచ్చును

1. భిన్నము ద్వారా కనుగొను పద్ధతి.

నక్షత్రాద్యంతము భిన్నముగా మార్చవలెను.

నక్షత్రాద్యంతము ఘ 55-54 దీనిని భిన్నముగా మార్చగా

$55\frac{54}{60} = 55\frac{9}{10} = \frac{559}{10}$

నక్షత్రభుక్తి $28-33 = 28\frac{33}{60} = 28\frac{11}{20} = \frac{571}{20}$

దశాప్రమాణం 18 సం॥ భిన్నములో భాగహారమున భిన్నమును తిరుగవేసి గుణించవలెను గదా! దశా సం॥లు ఋక్షాద్యంతముచే భాగించవలెను. అందుకుగాను ఋక్షాద్యంతభిన్నమును తలక్రిందులుగా చేసి తరువాత నక్షత్రభుక్తిని యథాతథముగానే ఉంచి సూక్ష్మీకరించవలెను.

అట్లు చేయగా $\frac{9}{18} \times \frac{10}{559} \times \frac{571}{20}$

యిందు గల హారము 559కి పైనున్న సంఖ్యలకు సూక్ష్మీకరణము కుదురుటలేదు. గాన సంఖ్యను తగ్గించుటగాని హెచ్చించుటగాని చేయవలెను. అట్లుచేయగా

$9 \times \frac{1}{558} \times 571 = \frac{571}{62} = 9$ రాగా శేషము 13 దీనిని 12చే హెచ్చించగా 13×12 =159÷ 62=2 రాగా (యిది నెలలు) శేషము 32 మిగిలినది. దీనిని 30చే గుణించగా 32× 30=960 దీనిని 62 చే భాగించగా 960÷62 = 15 యివి దినములు శేషము సగముకన్న తక్కువ గాన విడువవలెను. పై గణితము ప్రకారము దశాభుక్తి 9 సం॥ 12 నెల 15ది

2వ పద్ధతి

నక్షత్ర భుక్తిని విఘడియలుగా మార్చి దశా సం॥లచే హెచ్చించి నక్షత్రాద్యంత విఘడియలచే భాగించగా భాగఫలము సం॥లు, శేషమును 12చే హెచ్చించి మరల నక్షత్రాద్యంతముచే భాగించగా నెలలును. శేషమును 30చే హెచ్చించి నక్షత్రాద్యంతముచే భాగించగా దినములు వచ్చును.

ఉదా : నక్షత్రభుక్తి 28-33 దీనిని విఘడియలుగా మార్చగా 28×60= 1680+ 33= 1713. ఈ 1713 ను 18 సం॥లచే గుణించగా 1713×18 =30834 దీనిని నక్షత్రద్యంతముచే భాగించవలెను.

నక్షత్రాద్యంతము 55-54 దీనిని విఘడియలుగా మార్చగా 55×60+54= 3354 విఘడియలు వచ్చినవి. దీనిచే భాగించగా

3354) 30834 (9 యిది సంవత్సరములు
30186
648 శేషము దీనిని 12చే గుణించగా
648×12 3354) 7776 (2 యిది నెలలు
6708
1068 దీనిని 30చే గుణించగా
1068×30= 32040÷3354÷=9 రో
30186
1854 శేషం

యిపుడు చూపిన 2 పద్ధతులకును కొంచెము వ్యత్యాసము వచ్చును. ఏలయిన భిన్నములుసూక్ష్మీకరించ వీలులేనపుడు మొదటి పద్ధతిలో సంఖ్యలను మార్చుదుము. అందుచే ఈ వ్యత్యాసము వచ్చును. రెండవ పద్ధతిలో ఆ యిబ్బంది ఉండదు. అందుచే ఈ జాతకుని రాహు మహాదశ ప్రమాణం 18 సం॥లలోను 9 సం॥ 2 నె॥ 15ది భుక్తి జరుగుచున్నది. ఈ భుక్తిని దశా సంవత్సరములలో తీసివేయగా

సం.నె.ది	
దశా సంవత్సరములు	18-0-0
దశాభుక్తి	9-2-9
యిది రాహుమహాదశా శేషం	8-9-21

దశా శేషమును సాధించుటగూర్చి తెలుసుకొనియున్నాము. యిక ఈ దశలలో అంతర్దశలను సాధించుట గూర్చి తెలుసుకొందము.

అంతర్దశా నిర్ణయం

జాతకుని దశాంతర్దశను బట్టి ఫలితములు చెప్పవలసియుండును. ముందు పట్టికలో తెల్పిన వరుసలో ఆ పరిమిత సం॥లు మహాదశలు జరుగుచుండును. ఆ వరుసలోనే దశానాథుని అంతర్దశలు మహాదశలో మొదటగా వచ్చి తక్కిన వరుసలో అంతర్దశలు వచ్చుచుండును. ఈ జాతకమును ముందుగా రాహు మహాదశ కొంతవరకు భుక్తియైనది కదా! ఎన్ని అంతర్దశలు భుక్తి జరిగినది. ఏ ఏ అంతర్దశలు ఎప్పటెప్పటివరకు నుండును అనునవి కనుగొనవలెను కదా! యిందుకు సూత్రము.

సూ॥ దశానాథుని సంవత్సరములచే అంతర్దశానాథుని సంవత్సరములను గుణించగా వచ్చిన లబ్ధమున మొదటి రెండు అంకెలు అనగా పదులు వందలు నెలలును, ఒక స్థానమునగల అంకెను మూడుచే హెచ్చించగా దినములును వచ్చును.

ఉదా : రాహుదశ 18 సం॥లు

రాహు మహాదశలో రాహ్వంతరము 18×18= 324

యిందులో మొదటి 2 సంఖ్యలు నెలలను సూచించును అనగా 32 నెలలు అనగా 2 సం॥లు 8 నెలలు. వెనుక సంఖ్య నాలుగును 3చే హెచ్చించగా 12 దినములు. అనగా రాహుమహాదశలో రాహ్వంతరము 2 సం॥ల 8 నెలల 12దినములు.

రాహుదశలో గుర్వంతరము
గురు మహాదశ 16 సం॥ } 18× 16= 288

ముందుగల 2 అంకెలు నెలలు. అనగా 2 సం॥ 4 నెలలు
వెనుక అంకెను 3చే హెచ్చించగా 8×3=24 దినములు

రాహువులో శన్యంతరము
శని మహాదశ 19 సం॥ } 19×18=342

అనగా
2 సం॥ 10 నె॥ 6 దిం॥

రాహువులో బుధాంతరము
బుధ మహాదశ 17 సం॥ } 17×18=306

2 సం॥ 6 నె॥ 18 దిం॥

రాహుదశలో బుధాంతరము వరకు గల కాలము

	సం- నె- ది
రాహువులో రాహువు	2-8-12
రాహువులో గురువు	2-4-24
రాహువులో శని	2-10-6
రాహువులో బుధుడు	2-6-18
మొత్తం	10-6-0
శిశు జననమునకు రాహు దశా భుక్తి	9-2-9
రాహుదశలో బుధాంతర శేషం	1-3-21
	సం-నె-ది
జాతకుని జనన తేది	91-9-3
రాహుదశలో బుధాంతర శేషం	1-3-21
బుధాంతరం	92-12-24 వరకు

గలదు

కేతు అంతర్దశ $\frac{7\times18}{126} = \frac{1-0-18}{94-1-12}$ వరకు

శుక్రాంతర్దశ $\frac{20\times18}{360} = \frac{3-0-0}{97-1-12}$ వరకు

రవ్యంతరము $\frac{6\times18}{108} = \frac{0-10-24}{97-12-06}$ వరకు

చద్రాంతరము $\frac{10\times 18}{180} \quad \frac{1-6-0}{99-6-06}$ వరకు

కుజాంతరము $\frac{7\times18}{126} \quad \frac{1-0-18}{2000-6-24}$ వరకు

అటుపై గురుమహాదశ ప్రారంభమగును. దానియందు అంతర్దశలు గుర్వాంతరముతో ప్రారంభమగును. ఈ విధముగనే శిశుజనన నక్షత్రమునుబట్టి వచ్చు మహాదశలు వేర్వేరుగా నుండును. కావున ఆ మహాదశల ననుసరించి అంతర్దశలు కట్టుచుండవలెను.

అంతర్దశలను కట్టుట నేర్చుకొని యున్నాము. యిక విదశల గూర్చి తెలుసుకొందము. మహాదశను 9 భాగములుగా విభజించి అంతర్దశలను సాధించియున్నాము కదా! మరల నా అంతర్దశను 9 భాగములుగా చేయుటకు విదశ అందురు.

దానికి సూత్రము :

దశానాథుని సం॥ × అంతర్దశానాథుని సం॥ × విదశానాథుని సం॥

40

అనగా రాహు మహాదశలో రవ్యంతరమున గరువిదశ కావలెనను కొందము. అందులకు రాహు దశా సం॥ 18 రవి దశా సం॥ 6 గురు దశా సం॥ 16

అందుచే $\frac{18\times6\times16}{40} = \frac{1728}{40}$

43 దినములు రాగా 8 శేషము వచ్చినది. శేషము నగమునకన్న తక్కువ యున్నచో విదచివేయవలెను. (20 కన్న తక్కువ)

ఈ విధముగనే విదశను సాధించవలెను.

యిక రాశి చక్రమును గుర్తించుటగూర్చి తెలుసు కొందము.

రాశి చక్రము

చక్రములు ప్రాంతీయ భేదమును బట్టి చాలా రకములుగా వేయు చున్నారు. అందు సవ్య, అపసవ్య, అను 2 రకములు గలవు. ఎవరేరీతిగ వేసి నను 12 రాశులేగదా! మన ప్రాంతమున ఉపయోగించు అపసవ్య చక్రమును ఈ దిగువ నిచ్చుచున్నాము గమనింపుడు.



చక్రమును గమనించితిరి కదా! యిక మనము గ్రహములను చక్రమున ఏ విధముగా చేయవలెను.

మనముపయోగించు పంచాంగమున గ్రహముల సంచారము పట్టికలో గుర్తింపబడి యుండును. దాని కెదురుగా నున్న దినమందు ఆ గ్రహము ఏ నక్షత్రముయొక్క ఏ పాదమున ప్రవేశించినదియు ప్రాయబడి యుండును. ఆ నక్షత్రముయొక్క ఏ పాదము ఏ రాశికి చెందినదో గుర్తించి ఆ రాశియందు ఆ గ్రహమును వేయవలెను. నక్షత్రపాద భేదముల ననుసరించి ఏ రాశి యగునో ముందు తెలుసుకొనియే యున్నాము. గమనించుడు.

మనముపయోగించు పంచాంగమున గ్రహముల సంచారము పట్టికలో గుర్తింపబడి యుండును. దాని కెదురుగా నున్న దినమందు ఆ గ్రహము ఏ నక్షత్రముయొక్క ఏ పాదమున ప్రవేశించినదియు ప్రాయబడి యుండును. ఆ నక్షత్రముయొక్క ఏ పాదము ఏ రాశికి చెందినదో గుర్తించి ఆ రాశియందు ఆ గ్రహమును వేయవలెను. నక్షత్రపాద భేదముల ననుసరించి ఏ రాశి యగునో ముందు తెలుసుకొనియే యున్నాము. గమనించుడు.

కృత్తికా 4 రవి. అని శిశు జననమునకు ముందుగా పంచాంగమున ప్రాయబడి యున్నచో కృత్తిక 4వ పాదము వృషభరాశి గాన రాశిచక్రమున రవిని వృషభ రాశియందు వేయవలెను. ఒకానొకప్పుడు కొన్ని గ్రహములు (శని మొ॥నవి) సంచారము పంచాంగమునందు శిశుజననమైన కొన్ని దినములకు రాయబడియున్నచో అందు రాయబడిన పాదమునకు ముందు పాదము ఏ రాశియో చూచి ఆ గ్రహమును ఆ రాశిలో వేయవలెను.

ఉదాహరణ జాతకమున గల గ్రహ ప్రవేశమును రాశి చక్రమును యిచ్చియున్నాము చూడుడు.

నక్షత్రము	పాదము	గ్రహము
పూ॥ఫల్గు	2	రవిః
ఆరుద్ర	3	చంద్రః
ఉత్తర	4	కుజః
మఘ	1	బుధః
మఘ	2	గురుః
ఆశ్లేష	4	శుక్రః
ఉ॥షాఢ	4	శనిః
పూ॥షాఢ	3	రాహుః
ఆరుద్ర	1	కేతుః



యింతకు ముందు మనము లగ్నమును కనుగొనియున్నాము కదా! వృషభలగ్నము అందుచే రాశి చక్రమున వృషభరాశియందు లగ్నమును గుర్తించవలెను.

రాశి చక్రమందు గ్రహముల స్థాన నిర్ణయము గూర్చి తెలిసికొన్నాము. యిక అంశ లగ్నమును సాధించుట తెలుసుకొందము.

అంశలగ్న సాధన

అంశలగ్నమును సాధించుటకు రెండు పద్ధతులు గలవు. రాశి చక్రమున 9 పాదములు ఒక రాశిగా నుండును. గాని అంశచక్రమున 1 పాదము ఒక రాశిగా గ్రహింపబడెను. అనగా 3 నక్షత్రములకు 12 పాదములు కదా! అందుచే 3 నక్షత్రములకు అంశచక్రము పూర్తి యగును. యిక లగ్నమును వదలి భాగలిప్తలను లిప్తలలోనికి మార్చి వచ్చిన ఆ సంఖ్యను గుర్తుంచుకొనవలెను. తర్వాత రాశి చక్రమున లగ్నము ఏ రాశియందున్నదో చూచుకొని దానిని బట్టి ఈ క్రింది విధముగా లగ్నమును అంశ చక్రములో వేయవలెను.

జననము మేష, సింహ, ధనస్సులయందైన మేషము నుండి కర్కాటక, వృశ్చిక, మీనములైన, కర్కాటకమునుండి తులా, కుంభ, మిథునములైన తుల నుండియు, మకర, వృషభ కన్యలైన మకరమునుండియు లెక్కించవలెను.

ఉదా : జాతకమున

మొదటి పద్ధతి

రాశులు వదలివేయగా 7 భాగల 6 లిప్తలు లగ్నమున స్ఫుటమైనవి. వీటిని లిప్తలలోనికి మార్చగా 7×60+ 6=426 లిప్తలు. ఈ లిప్తలను పాదప్రమాణ లిప్తలను 200 చే భాగించవలెను కదా. ఆవిధముగా చేయగా 426÷200 = 2 లబ్ధము.

శేషము 26ను (శేషము ఎంత మిగిలినను) 1గా భావించవలెను. అట్టయిన లబ్ధము 2+1=3 అగుచున్నది. సూత్రము ప్రకారము వృషభ లగ్నమున జననము గాన మకరాదిగా లెక్కించినచో 3వ రాశి మీనమగును. అందుచే అంశచక్రమున మీనరాశిలో లగ్నమును వేయవలెను.

2వ పద్ధతి

యిందు ముఖ్యముగా నవాంశ అనునది తెలుసుకోవలెను. నవాంశ అనగా 9 భాగము. ఒక రాశిలో నవాంశ ఎంత యనగా రాశికి 30^0 భాగలు. ఒక రాశిలో నవాంశ ఎంత యనగా రాశికి 30^0 భాగలు. దానిని 9 చే భాగించగా 1 భాగమునకు వచ్చు 3 భాగలు 20 లిప్తలు నవాంశ యగును. అనగా 200 లి॥ ఒక నవాంశకు ప్రమాణము.

యిపుడు లగ్నస్ఫుటమందు గల రాశి భాగలను నవాంశలుగా మార్చవలెను. ఈ జాతకమున లగ్నస్ఫుటము 1 రా7 భా 6లి ఒక రాశికి 9 నవాంశలు గదా: 7 భాగలు అనగా 1 నవాంశకు 3 భా॥ 20లి॥ చొప్పున 2 నవాంశలు పూర్తియై 3వ నవాంశమందు 26లి॥ఉన్నవి. కావున 3 నవాంశలు వచ్చినవి. అనగా

1 రాశికి	9 నవాంశలు
1 భా 6 లి॥	3 నవాంశలు
	12 మొత్తం నవాంశలు. కావున మేషాదిగా 12వ యిల్లు

అంశలగ్న మగును. అది మీనము.

దీనినే మరియొక విధముగా తెలుపవచ్చును.

లగ్నస్ఫుట మందలి రాశులను వదలి భాగలిప్తలను నవాంశలుగా మారును. అట్లు మార్చగా $\frac{7\times60+6=2}{200}$ నవాంశలు రాగా

26 మిగిలియున్నవి. అనగా 3వ నవాంశ యగును. 1 రాశికి 9 నవాంశలు + 3 నవాంశలు = 12 నవాంశలు మేషాధినుండి 12వ రాశి.

మరియొక ఉదాహరణము (గణితము కొరకు మాత్రమే)

1 రాశికి పైగానున్న లగ్న స్ఫుట రాశ్యాదులనుంచి అంశలగ్నమును సాధించుట ఎట్లనగా

లగ్నస్ఫుట రాశ్యాది	2 రా 6భా 50లి.
యిందు 2 రాశులకు నవాంశలు	9×2=18

6 భా 20 లిఁలకు నవాంశలు $\frac{6\times6+50=41}{200 \quad 20}$

20) 41 (2
40
1

2 నవాంశలు దాటి 3వ నవాంశకు వచ్చినది.

యిపుడు మొత్తము నవాంశలు 18+3=21

ఈ 21 నవాంశలను 12చే భాగించగా 21÷12= 1శేషము 9 నవాంశలు గాన మేషాదినుండి 9వ రాశి ధనుర్లగ్నము అంశలగ్నమగును.

పై రెండు పద్ధతులలోను ఏ పద్ధతినైనను అంశలగ్నమును సాధించ వచ్చును.

అంశచక్రము

అంశలగ్నసాధన తెలుసుకున్నాము గ్రహములు వేయు టెట్లు? తెలుసుకొందము. అంశ చక్రమున 1 నక్షత్రపాదము 1 రాశిగా గుర్తించవలెనని తెలుసుకొనియున్నాము. అనగా 3 నక్షత్రములకు 12 పాదములు దాటును. అనగా అంశ చక్రమున పూర్తిగా రాశులు జరుగును. అదెట్లన అశ్వని నక్షత్ర ప్రథమ పాదము మేషం, ద్వితీయ పాదము వృషభము, తృతీయపాదము మిథునము, నాల్గవ పాదము కర్కాటకం అగును. అటులనే గ్రహముగల నక్షత్రము అశ్వన్యాదిగా ఏ నక్షత్రమున ఎన్నవ పాదమున నున్నదో గుర్తించి ముందుగల నక్షత్ర సంఖ్యను 4చే గుణించి గ్రహమున్న నక్షత్ర పాదములను కలిపి 12చే భాగించగా శేషము ఎంత వచ్చునో దానిని మేషాదిగా లెక్కించగా వచ్చిన రాశియందు ఆ గ్రహమును వేయవలెను.

ఉదా : జాతకమున రవి పూర్వఫల్గుణీ నక్షత్ర 2వ పాదమున నున్నాడు. ఆ నక్షత్రమునకు ముందుగల నక్షత్రముల సంఖ్య అశ్వన్యాదిగా 10. దీనిని 4చే గుణించగా 40 వచ్చిన దానిని పూర్వఫల్గుణీ నక్షత్రమున 2వ పాదము గనుక దానికి 2 కలుపగా 42, దానిని 12 భాగించగా 42÷12 =3 , 6 శేషము వచ్చినది. మేషాదిగా 6వ రాశి కన్యయగును. అందుచే అంశ చక్రమున రవిని కన్యరాశియందు వేయవలెను.

ఈ దిగువ నీయబడిన పట్టికలో ఏ నక్షత్రముయొక్క ఏ పాదము అంశలో ఏ రాశి యగునో ఈయబడినది. గాన దీని ప్రకారము అంశ చక్రమున గ్రహములను గుర్తించవచ్చును.

నక్షత్రములు	అంశరాశులు			
	1వ పాదం	2వ పాదం	3వ పాదం	4వ పాదం
అశ్వని, మఘ, మూల,	మేషం,	వృషభ	మిథునం	కర్కాటకం
భరణి, పుబ్బ, పూఁషాఢ	సింహం	కన్య	తుల	వృశ్చికం
కృత్తిక,ఉత్తర,ఉత్తరాషాఢ	ధనస్సు	మకరం	కుంభం	మీనం
రోహిణి, హస్త, శ్రవణం	మేషం	వృషభం	మిథునం	కర్కాటకం
మృగశిర, చిత్త, ధనిష్ఠ	సింహం	కన్య	తుల	వృశ్చికం
ఆరుద్ర, స్వాతి, శతభిషం	ధనస్సు	మకరం	కుంభం	మీనం
పునర్వసు, విశాఖ,పూఁభా	మేషం	వృషభం	మిథునం	కర్కాటకం
పుష్యమి,అనూరాధ ఉఁభా	సింహం	కన్య	తుల	వృశ్చికం
ఆశ్లేష, జ్యేష్ఠ, రేవతి	ధనస్సు	మకరం	కుంభం	మీనం

అంశచక్రము

ఈ జాతకమున గ్రహస్థితి

పూఁ ఫల్గు (పుబ్బ)	2	రవిః
ఆరుద్ర	3	చంద్రుఁ
ఉత్తర	4	కుజుఁ
మఘ	1	బుధుఁ
మఘ	2	గురుఁ
ఆశ్లేష	4	శుక్రుఁ
ఉఁషాఢ	4	శనిఁ
పూఁషాఢ	3	రాహుఁ
పునర్వసు	1	కేతుఁ



అంశచక్రమునందు అంశలగ్నము గూడా వేయవలెను.

ఆరూఢ చక్రము

ఇక అరూఢమును గూర్చి తెలుసుకొందము. ప్రతి జాతకమునకు లగ్నమును బట్టి భావములను తెలుసుకొనవలెను. ఆ భావములను చూవు చక్రమునే ఆరూఢచక్ర మందురు. ఆరూఢ చక్రము వేయుటకు మనకు రాశిచక్ర మాధార మగుచున్నది. ఈ ఆరూఢమును వేయుటకు రాశ్యాధిపతులను తెలుసు కొనవలసి యున్నది. నక్షత్రములు రాశులను తెలియజేయు పట్టికయందు రాశ్యాధి పతుల నిచ్చియున్నాము. ఐనను పాఠకుల సౌకర్యార్థము యిచట మరల రాశ్యాధి పతులను యిచ్చుచున్నాము.

సూర్యుడు సింహమునకు
చంద్రుడు కర్కాటకమునకు
మేష వృశ్చికములకు కుజుడు
మిథున కన్యలకు బుధుడు
ధనుర్మీనములకు గురుడు
వృషభ తులలకు శుక్రుడు
మకర కుంభములకు శనియు అధిపతులై యున్నారు.

లగ్నము ననుసరించి ఒక్కొక్క జాతకునకు ఒక్కొక్క రాశి వాని జీవితమున ఆయువు, ధనము, కళత్రము, మొదలగు వానికి కారకము లగుచున్నవి. ఆ కారకముల ననుసరించి ఆరూఢ చక్రము వేయబడవలెను. (కారకత్వములు ఒక్కొక్క స్థానమున కనేకములుగా నున్నవి) ప్రస్తుతము ఆరూఢ చక్రము వేయవలెను కదా! దాని కవసరమగు స్థానములు మాత్రమే యిపుడు తెల్పుచున్నాను. (రాబోవు పుటలలో పూర్తి భావకారకత్వముల నిచ్చెదను.)

స్థానము		లగ్నమునుండి	ఎన్నవ రాశి
1.	స్థానము(లగ్నము)	రాశిచక్రమున	లగ్నమున్న రాశి
2.	కోశము (ధనము)	లగ్నమునుండి	రెండవ రాశి
3.	వాహనము	లగ్నమునుండి	నాల్గవ రాశి
4.	మంత్రము (పుత్ర)	లగ్నమునుండి	5వ రాశి
5.	జామిత్రము	లగ్నమునుండి	7వ రాశి
6.	భాగ్యము	లగ్నమునుండి	9వ రాశి
7.	రాజ్యము	లగ్నమునుండి	10వ రాశి
8.	లాభము	లగ్నమునుండి	11వ రాశి
9.	ఉపపదము	లగ్నమునుండి	12వ రాశి

పైన ఇవ్వబడిన 9 స్థానములును ఆరూఢ చక్రమును వేయుట కాధారములై యున్నవి.

రాశి చక్రమున లగ్నమున గల రాశ్యాధిపతి లగ్నము నుండి ఎన్నవరాశి యందుండునో ఆరాశినుంచి అనగా లగ్నాధిపతి ఉన్న రాశినుండి అన్నవరాశి అరూఢలగ్న మగును. అనగా ఈ జాతకమున రాశి చక్రమందు లగ్నము వృషభమై యున్నది. వృషభమునకు అధిపతి శుక్రుడు. ఆ శుక్రుడు రాశి చక్రమందు లగ్నమునుండి 3వ రాశియైన కర్కాటకము నందున్నాడు. శుక్రుడున్న రాశినుండి 3వ రాశి కన్య యగుచున్నది. కావున కన్యయందు లగ్నారూఢమును వేయవలెను.

అటులనే లగ్నమునుండి 2వ స్థానము కోశము కదా! లగ్నమునుండి 2వ స్థానము మిథునము. ఆ మిథునమున కధిపతిబుధుడు. ఆ బుధుడు రాశి చక్రమున సింహమున నున్నాడు. (3వ స్థానమున నున్నాడు) కాన సింహరాశి నుండి 3వది యగు తులరాశియందు కోశారూఢము వేయవలెను. పై విధముగనే మిగతా ఆరూఢములు కూడ వేయవలెను. ఈ జాతక అరూఢ చక్రమును దిగువను గమనింతురు.





ఆరూఢమును ఇంకొక విధముగా సాధించవచ్చును.

ఆరూఢచక్ర విశేష సాధన

లగ్నాధిపతి లగ్నస్ఫుట భాగకు ఎన్నవ భాగంలో నుండునో దానికి అన్నిభాగాలకు ఆరూఢ లగ్నమును వేయవలెను. అటులనే ఆరూఢముల నన్నిటిని సాధించెవలెను.

	రా-భా-లి
వృషభ లగ్నస్ఫుటం	1-7-6
లగ్నాధిపతి శుక్రుడు భా॥లి॥	3-27-23 లి॥
ఇందు లగ్నస్ఫుటమును తీసివేయగా	1-7-6
	2-20-17
ఈ భాగలను శుక్రస్థిత రాశి భాగలకు కలుపగా	3-27-23
యిది ఆరూఢ లగ్నముగా స్థిరపరచవలెను.	6-17-40

యిటులనే తక్కిన ఆరూఢములను సాధించవలెను.

(6-17-40 అనగా ఈ జాతకమున తులలో 17 డిగ్రీలు దాటి 18వ డిగ్రీయందు ఆరూఢ లగ్నము పడును.)

యింతవరకు సాధించిన గణితమును ఐట్టి రాశి,అంశ ఆరూఢ చక్రములయందుగల గ్రహస్థితులనుఐట్టి ఆరూఢములను ఐట్టి స్థూలముగా ఫలితాంశములను తెలుసుకొనవచ్చును. సాధారణముగా జాతకమును (ఫలితాంశ ములు లేకుండగనో, కొద్ది ఫలిత ములతోనో) ప్రాయుటకు యిప్పటి వరకు తెల్పిన గణితము దోహదపడును. వరుసగా జాతకము ఎట్లు ప్రాయవలెను. అనునది ఈ క్రిందను యిచ్చుచున్నాను. సాధారణముగా యిప్పటి జ్యోతిర్విదులు యిచ్చు పద్ధతి యిదియే అయియున్నది. విశేషాంశములు సాధించుటకు సమయము ఎక్కువగును. ఆ సాధన వెనుక పుటలలో ఈయబడును.

జాతకమును ప్రాయు విధానము

శ్రీరస్తు శుభమస్తు అవిఘ్నమస్తు

శ్లో॥ జననీ జన్మసౌఖ్యానాం ॥ వర్ధనీకుల సంపదా
పదవీ పూర్వపుణ్యానాం ॥ లిఖ్యతే జన్మపత్రికా

1.	జాతక నామధేయం	.....
2.	జన్మస్థలం	విజయనగరం జిల్లా
3.	జనన తేదీ	3-9-91
4.	జనన సమయం	రాత్రి 10 గం॥ 37 ని॥ 48 ని॥
5.	స్ఫుట సూర్యోదయం	5 గం॥ 43 ని॥ 48 సె॥

కే చం ల			గు	బు,కే	కు,శ శు,ల చ
శు	రాశి	శ		అంశ	
ర,బు గు కు		రా	ర	రా	

		ఉపపదము
జామిత్రారూఢం మంత్రారూఢం	ఆరూఢం	భాగ్యారూఢం లాభారూఢం
వాహనా రూఢం ఆరూఢలగ్నం	కోశారూఢం	రాజ్యా రూఢం

పంచాంగ పీఠిక

(ఆదినం పంచాంగమందలి వివరములు)

	ఘ-విఘ-లి
1. సూర్యోదయాది శుభజననకాల ఘటికా విఘటికాః	42-15
2. శుభజననకాల వృషభలగ్న ప్రమాణం	5-00
3. × × × × × వృషభలగ్న భుక్తి	1-11
4. × × × × × వృషభలగ్న శేషం	3-49
5. × × × × × ఆరుద్రా నక్షత్రాద్యంతం	55-54
6. × × × × × × ఆరుద్రా నక్షత్రభుక్తి	28-33
7. × × × × × × × × × × శేషం	27-21
8. × × × × తృతీయ చరణ ప్రమాణం	13-58-30
9. × × × × × × × × భుక్తి	0-36
10. × × × × × × శేషం	13-22-30
	సం-నె- ది
11. రాహు మహాదశా ప్రమాణం	18-0-0
12. రాహు మహాదశా భుక్తి	9-2-9
13. రాహు మహాదశా శేషం	8-9-21
	రా-భా-లి
14. లగ్నస్థ రాశ్యాధిః	1-7-6
15. వర్తమాన దశాంతర్దశాయాం తే 12-1-1994 ది నుండి }	ప్రస్తుతము జరుగుచున్న దశాంతర్దశలు వ్రాయవలెను

తే 12-1-1997 వరకు రాహుమహాదశలో శుక్రాంతర కాలము గలదు.

(ఫలితాంశములు వ్రాయవలెను)

2వ అధ్యాయము

జాతకమును సాధారణముగా వ్రాయుట నేర్చుకుంటిమి యింకను విశేష సాధనలు గలవు. వానిని నేర్చుకుందము.

గ్రహస్ఫుటము

గ్రహస్ఫుట మనగా జన్మ సమయమునకు గ్రహము భచక్రమున ఎన్ని రాశులు ఎన్ని భాగల ఎన్ని లిప్తలు గడచినదో ఖచ్చితముగా తెలిసి కొనుటయే. దీనిని ఏ విధముగా సాధించవలెను.

మొదట మనకు కావలసిన గ్రహస్ఫుటమును జననకాలమునకు ఏ రాశియందు ఏ నక్షత్ర ఏ పాదమున గ్రహమున్నదో తెలుసుకొనవలెను. యిది రాశిచక్రము వేయుటకు మనము సాధించియే యున్నాము. ఉదాహరణ : జాతక మున జన్మ సమయమునకు గురుడు మఘ 2వ పాదమున ఉన్నాడు. మఘ నక్షత్రము సింహరాశి యగుచున్నది. సింహరాశికి ముందు గల రాశులు మేషాదిగా 4 రాశులు. మఘానక్షత్ర ప్రథమ పాదమును గూడా గురుగ్రహము దాటియున్నది. 1 పాదమునకు 3 భా 20 లిప్తలని మనకు తెలియును. సింహరాశి యందు గురువు 1 పాదమును దాటియున్నాడు. అనగా 3 భా॥ 20 లి॥ దాటినాడు. అప్పటికి గడచిన రాశులను కలిపి 4రా॥ 3భా॥ 20లి॥ ఐనది. దానిని గుర్తించి వేరుగా నుంచుకొనవలెను. తర్వాత మఘ 2వ పాదము ఎవుడు ప్రవేశమైనదో అచ్చట నుండి మఘ 3వ పాదము ప్రవేశమగుసరికి ఎన్నిదినములు, ఘడియలు, విఘడియలు ఐనదో పంచాంగమున చూచి తెలుసుకొని అది ఆ పాద ఆద్యంత ముగా గమనించవలెను. జన్మసమయము వరకు ఆ పాదమున జరిగి పోయిన కాలము ఆ పాదభుక్తి యగును కదా !

ఆ భుక్తిని విఘడియలుగా మార్చి పాదమునకు 200 లిప్తలు గనుక 200చే గుణించి ఆద్యంతముచే భాగించగా భాగలు లిప్తలు వచ్చును. దీనిని యింతకుముందు గురువు ఉన్న పాదమునకు ముందు పాదమువరకు సాధించిన రాశి, భాగ, లిప్తలకు కలుపగా గ్రహస్ఫుటము వచ్చును. జాతకుని జన్మ సమయము తే 3-9-91 ది రాత్రి 42ఘ॥ 15 విఘడియలు ఆ సమయమునకు గురు గ్రహస్ఫుటము చేయవలెను కదా!

గురు సంచారము పంచాంగమును ఐట్టి చూడగా తే 29-8-91 ఘ॥ 36-28 విఘ॥లకు మఘానక్షత్రముయొక్క ప్రథమ పాదమును దాటియున్నాడు. 1 పాదమునకు 3 భా॥ 20 లిప్తలు గదా! అనగా పై తేదీ సరికి గురువు గడచిన రాశి భాగ లిప్తలు 4-3-20 ఐ వున్నది. దీనిని నోటు చేసుకొనవలెను.

శే 14-9-91 ది ఘ॥ 8-38 విఘ॥లకు గురువు మఘా నక్షత్ర ద్వితీయ పాదమందు ప్రవేశించుచున్నాడు. యిపుడు పాదాద్యంతమును సాధించుదము. 29వ తేదీనుండి 14వ తేదీ వరకు 15 దినములు. ఇక ఘడియలను చూతము. 2వ పాద ప్రవేశముఆ దినమున 36 ఘ॥ 28 విఘ॥ దీనిని దిన ప్రమాణమగు 60 ఘ॥లలో తీసివేయవలెను. 60-00-36-28=23-32 ఆ దినమున మఘ మూడవ పాదమున భుక్తి, ఈ భుక్తికి తృతీయ పాదమును ప్రవేవించు ఘ॥ విఘడియలు కలుపగా 23-32+8-38=15రో 32 ఘ॥ 10 విఘ॥ అగుచున్నది. ఈ 15ది॥ 32 ఘ॥10 విఘ॥ పాదాద్యంతమై యున్నది. యిక పాదభుక్తిని కనుగొందము.

శిశు జనన సమయం శే 3-9-91ది మఘ 2లో గురు ప్రవేశము తేది 29-8-91 అయియున్నది. శిశు జనన సమయమునకు గడచిన దినములు 5 ఘడియల 47 విఘడియలలో తేదా 42-15-36-28= 5 ఘ॥ 47 విఘ॥ మొత్తం కలుపగా గురుగ్రహ పాదభుక్తి 5 రో॥ 5ఘ॥ 47 విఘ॥లు ఈ భుక్తిని విఘడియలుగా మార్చగా 5×60+5×60+47=18348 విఘ॥లు దీనిని 200చే గుణించగా 18347×200=369400 యిపుడు ఆద్యంతమును విఘడియలుగా మార్చవలెను. ఆద్యంతము 15-32-10 = 15×60×60+32×60+10= 55930 విఘ॥లు.

భుక్తిని 200చే గుణించగా వచ్చిన లబ్ధమును ఆద్యంత విఘడియలచే భాగించగా 3669100÷55930=65 రాగా 33950 అట్లయిన 65 లిప్తలు దాటి 66వ లిప్తలో నున్నది. 66 లిప్తలు అనగా 1భా॥ 6లి॥ గురువు గడచిన రాశి భాగలకు యిది కలుపగా గురుగ్రహ స్ఫుటము వచ్చును.

గురువు గడచిన రాశ్యాది 4రా॥ 3 భా॥ 20 లి॥ దానికి 1 భా॥ 6 లి॥ కలుపగా

రా-భా-లి

4-4-26 వచ్చినది. యిదియే గురుగ్రహ స్ఫుటము.

యిటులనే తక్కిన గ్రహములకు స్ఫుటమును సాధించవలెను.

భావస్ఫుటము

మొదట మనము లగ్నస్ఫుటమును కనుగొనియున్నాము. ప్రతి లగ్నము 30 భా॥ గనుక లగ్న ప్రమాణమునకు 30 భా॥ ఐనచో రాశియందు గల లగ్నభుక్తి ఎన్ని భాగలు ఎన్ని లిప్తలగునో తెలుసుకొనుటయే స్ఫుటలగ్న మనబడును. అందుచే

సూత్ర ప్రకారము $\frac{30}{\text{లగ్న ప్రమాణము}}$ × లగ్నభుక్తి దీనినే

తనూభావ మందురు .

భాగలిప్తలను సాధించు విధానమును మొదటి అధ్యాయమున నేర్చుకొని యున్నాము.

యీ భావస్ఫుటములకు ముందుగా నతమును కనుగొనవలెను.

నతము అనగా జాతకుడు జననమందిన దినమునగల అహఃప్రమాణమును 2చే భాగించగా వచ్చిన అర్ధదిన ప్రమాణమున శిశు జననకాల ఘ॥ విఘడియలను కలుపుటగాని తీసివేయటచేగాని వచ్చిన ఘడియలు.

ఇందు 4 విధములు గలవు.

1. పగటియందు 2 ఝాముల లోపున జననమయ్యెనేని సూర్యోదయాది జననకాల ఘ॥లను అర్ధదినమును తీసివేయగా శేషించిన ఘడియలు నతమగును.

2. పగలు 2 ఝాములు దాటిన తర్వాత శిశు జనన మయ్యెనేని జననకాల ఘడియలలో అర్ధదినమును తీసివేయగా శేషించిన ఘడియలు నతమగును.

3. రాత్రి 2 ఝాముల లోపున జననమయ్యెనేని సూర్యాస్తమయాది జననకాల ఘడియలను అర్ధదినమందు చేర్చవలెను.

4 రాత్రి 2 ఝాముల తర్వాత జననమయ్యెనేని రాత్రి శేషించిన ఘడియలు (అనగా శిశుజననమైనది మొదలు మరునాడు సూర్యోదయము వరకు గల ఘడియలు) అర్ధదినమున చేర్చవలెను.అట్లు చేర్చిన నతమగును.

ఈ నతములు 2 రకములు. అవి పూర్వ కపాలనతము, పశ్చిమ కపాలనతము. పూర్వ కపాలనత మనగా రాత్రి 3వ ఝాముమొదలు పగలు 2వ ఝాము వరకు నుండునది. అనగా రాత్రి 12 గంటలనుండి మరునాడు పగలు 12 గంటల వరకు నుండునది.

పశ్చిమ కపాలనతము. అనగా పగలు 2 ఝాములనుండి రాత్రి 2 ఝాముల వరకు అనగా పగలు 12 గంటలు దాటిన తరువాత నుండి రాత్రి 12 గం॥ల వరకు నుండునది.

ఉదాహరణ జాతకమున :

శే 3-9-91 ది రాత్రి 10 గం॥ 37 ని॥ 48 సె॥లకు జననం

అనగా స్ఫుట జననకాల ఘ॥ 42-15

ఆరోజు దిన ప్రమాణం (అహః) 30-55
అందు సగం (అర్ధదినము) 15-27-30

రాత్రి 2 ఝాములలోపు జననము గనుక సూర్యాస్తమయాది జననకాల ఘడియలను అర్ధదినమునందు చేర్చవలెను కదా! సూర్యాస్తమయాది జననకాల ఘడియలను సాధించుటకు సూర్యోదయాది జననకాల ఘడియల నుండి అహః (దిన) ప్రమాణమును తీసివేయవలెను.

సూర్యోదయాది జననకాల ఘ॥	42-15
యిందు దినప్రమాణం	30-55
సూర్యాస్తమయాది జననకాల ఘ॥	11-20
యిందు అర్ధదిన ప్రమాణము కలుపగా	15-27-30
	26-47-30

పగలు రెండు ఝాములనుండి రాత్రి 2 ఝాముల వరకు నుండునది పశ్చిమ కపాలనతము.

జాతకుని దశమ భావమును తెలుసుకొనుటకు ఈ నతము అవసరము. ఈ దశమ భావమును సాధించు విధానమును తెలుసు కొందము.

నతమయొక్క ఘడియ విఘడియలను భాగలిప్తలలోనికి మార్చవలెను. 1 ఘడియకు 6 భాగలు. గనుక నత ఘడియలను భాగలలోనికి మార్చవలెను.

నతము ఘడియలు 26-47-30

విఘడియలను భాగలలోనికి మార్చవలెను

47× 6 = 282 లిప్తలు. 282÷60 =

60) 282 (4
240
42

వీనిని భాగలలోనికి మార్చగా

అనగా 4 భా॥ 42 లి॥ వచ్చినవి.

యిపుడు ఘడియలను భాగలలోనికి మార్చవలెను.

26×6=156 భా॥

వీటికి విఘడియల మార్చగా వచ్చిన భాగలను కలుపవలెను.

156+4= 160 భా॥

రాశికి 30 భా॥ గాన 160 భా॥ రాశులలోనికి మార్చగా

$\frac{160}{30}$ = 5 రా॥ శేషం. 10 భా॥ పైన గల 42 లిప్తలు

మొత్తం 5 రా॥ 10 భా॥ 4 లిప్తలు. దీనిని నోటు చేసుకొనుము.

దశమ భావమును కనుగొనుటకు రవిస్ఫుటము కావలసియున్నది. అనగా రవి తానున్న లగ్నమునకు ఎన్ని రాశుల ఎన్ని భాగల ఎన్ని లిప్తలలో జనన కాలమునకు ఉన్నాడో సాధించవలెను.దీనికి సూత్రము :

$\frac{30}{\text{ఉ॥ ల॥ ప్రమాణం}}$ × ఉ॥ ల॥ భుక్తి

ఉదయ లగ్నము. సింహము విజయనగర ప్రాంతమునకు సింహ లగ్న ప్రమాణము5 ఘ॥ 19 విఘ॥

ఆ దినమున ఉదయ లగ్న భుక్తి 2-54

ఈ రెంటిని విఘడియలలోనికి మార్చవలెను.

5×60+19= 319 విఘ॥ 2×60+54= 174 విఘ॥

సూత్రము ప్రకారము $\frac{30}{319}$ × 174

పై భిన్నము సూక్ష్మీకరించబడదు గాన చిన్న సవరణ చేయుదము. హారముగా గల 319ని 318 చేయుదము.

5 10

$\frac{30 \times 174}{318} = \frac{870}{53}$

106

53

53) 870 (16-24

53	
340	1320
318	106
22×60	260
	212
	48

ఈ విధముగా 16 భా 24 లి॥ ఐనది.

పూర్తిగా భాగించి చూతము

$\frac{30\times174}{319}$

319) 5220 (16-21

319	
2030	6960
1914	638
116×60	580
	319

ఈ విధముగా 16 భా॥ 22 లి॥ ఐనది. 261 శేషం సగం కన్నఎక్కువ

యిందు రెండవ విధానము కష్టమైనదైనను ఖచ్చితముగా సాధించ వీలగును.

రవి వున్నలగ్నము సింహముగాన మేషాదిగా 4 రాశులు దాటిన తర్వాత రవి గలడు గాన రవి స్ఫుటము.

4 రా॥ 16 భా॥ 22 లి॥ అయినది.

దశమ భావమును సాధించుటకు నతముయొక్క రాశిభాగ, లిప్తలనురవి స్ఫుట రాశి భాగ లిప్తలను కలుపవలెను. అట్లు కలుపగా దశమ భావ మగును.

	రా-భా-లి
రవిస్ఫుటము	4-16-22
నతము	5-10-42
	9-27-04 దశమ భావము.

పైన సాధించిన దశమ భావమునకు 6 రాశులను చేర్చగా చతుర్థ భావ మగుచున్నది.

	రా-భా-లి
దశమ భావము	9-27-4
చేర్చవలసిన రాశులు	6-0-0
	15-27-4

పై రాశి సంఖ్యలో 12 తీసివేయగా 3 రా॥ 27 భా॥ 4 లి॥ చతుర్థభావ మగుచున్నది.

సప్తమ భావము

యిక సప్తమ భావమును సాధిం చుట ఎట్లనగా లగ్నస్ఫుట రాశ్యాదిని యింతకుముందు సాధించియే యున్నాము. దానికి 6 రాశులు కలుపగా సప్తమభావ మేర్పడును.

	రా- భా-లి
లగ్నస్ఫుట రాశ్యాదిః	1-7-6
దీనికి చేర్చవలసిన రాశులు	6-0-0
	7-7-6 యిది సప్తమభావము.

ధనాది భావసాధన

యింతవరకు తను, చతుర్థ, సప్తమ, దశమ భావములను సాధించుట తెలుసుకొంటిమి. యిక మిగిలిన ధనాధి భావములను ఎట్లు సాధించుటయో

తెలుసుకొందము. ఈ భావములను సాధించుటకు షష్ట్యంశమును సాధించవలెను. అదెట్లన.

మనము యింతకు ముందు తనుభావ చతుర్థ (మాతృ) భావములను సాధించి యున్నాము. అందు చతుర్థ భావమందు తను భావమును తీసివేసి 6చేత భాగించగా షష్ట్యంశము వచ్చును.

	రా-భా-లి
తను భావము	1-7-6
చతుర్థ భావము	3-27-4 దీని యందు తనూభావము
తీసివేయగా	2-19-58 వచ్చెను.

దీనిని 6చే భాగించగా0-13-20 వచ్చెను. యిది షష్ట్యంశము. దీనిని తను భావములో కలుపవలెను.

	రా-భా-లి
తను భావము	1-7-6
	13-20
	1-20-26 యిది తనూధన సంధియగును. దీనికి
షష్ట్యంశము కలుపగా	0-13-20
	2-3-46 వచ్చినది. యిదియే ధనభావము.

మరల ఈ ధన భావమునకు షష్ట్యంశ కలుపగా ధనభావము 2-3-46+ 0-13-20= 2-17-66 ఐనది. యిది ధనక్రూతృసంధి. మరల దీనికి 0-13-20 కలుపగా 3-0-26 ఐనది. యిది క్రూతృభావము. దీనికి షష్ట్యంశ కలుపగా 3-13-46 ఐనది. క్రూతృమాతృ సంధి. దీనిని మరల షష్ట్యంశ 0-13-20 కలుపగా మాతృభావము 3-27-06 వచ్చినది. మొత్తము పైతను భావమునుండి 3 భావములు 3 సంధులు మాతృభావము వరకు సాధించబడినది. తర్వాత మాతృభావమునుండి సప్తమ భావము వరకు సంధులను, భావములను సాధించవలెను. అదెట్లన !

సప్తమ భావములో చతుర్థ భావమును తీసివేసి ఆశేషమును 6చే భాగించగా వెనుకటి భావసాధనలోవలె షష్ట్యంశ వచ్చును. దానిని పైన వివరించిన భావసాధనలోవలె షష్ట్యంశము కలుపుచురాగా వరుసగా మాతృ, పుత్ర, శత్రు భావములు వాని సంధులు ఏర్పడును. చూతము.

సప్తమ భావము	7-7-6
చతుర్థ భావము	3-27-6
	3-10-0 + 6 =

దీనిని 6చే భాగించగా 0-16-40 షష్ట్యంశ

చతుర్థ భావము 3-27-6 + 0-16-40 = 4-13-46 యిది చతుర్థ పంచమసంధి 4-13-46 దీనికి షష్ట్యంశ కలుపగా 4-13-46 + 0-16-40= 5-0-26 యిది పంచమ భావము. ఈ విధముగా కలుపుచూ, పంచమ శత్రుసంధిని, శత్రుభావమును, శత్రుకళత్ర సంధిని సాధించవలెను. సప్తమ భావమును మనము సాధించియే యున్నాము.

పై రెండు రీతుల 6 భావములు 6 సంధులు సాధించబడినవి. యిటునుండి మిగిలిన భావములను సులభముగా సాధించవచ్చును.

తనుభావము నుండి కళత్ర (సప్తమ) భావము వరకు మనము సాధించిన భావరాశులకు 6 రాశులు చొ॥న కలుపగా మిగతా భావములు ఏర్పడును.

ఉదా: తను భావము + 6 రాశులు = సప్తమ భావము.

తనూధన సంధి + 6 రాశులు = సప్తాష్టమ సంధి.

ఈవిధముగా గమనించి సాధించవలెను. ఈ జాతకము యొక్క భావములు, సంధులు, తన్నామములు యిచ్చుచున్నాము గమనింపుడు.

యిందు గమనించవలసిన ముఖ్య విషయము గలదు. భావము అని రాసినది భావమధ్యము, అనగా భావ సంధినుండి భావము వెనుకగల సంధివరకు భావము అగుచున్నది.

12 రా॥ 20 భా॥ 26 లిప్తలు వ్యయ తనూసంధి అనగా అక్కడ నుండి వ్యయభావము అంతమైన తనూభావము వచ్చినది.

తనూధన సంధి 1రా 20 భా 26 లి॥తో తనుభావము అంత మగుచున్నదని గ్రహించవలెను. యిందు 1-07-06 అనునది తనుభావమధ్య మని ఎరుగవలెను.

భావమధ్యమున నున్న గ్రహము పూర్ణ ఫలము నిచ్చును. యింతవరకు భావస్ఫుటములను సాధించియుంటిమి.

వరుస నెం.	రా-భా-లి	భావము
1.	1-07-06	తనుభావము
2.	1-20-26	తనూధనసంధి
3.	2-03-46	ధనభావము
4.	2-17-06	ధనభ్రాతృసంధి
5.	3-0-26	భ్రాతృభావము
6.	3-13-46	భ్రాతృమాతృసంధి
7.	3-27-06	మాతృభావము
8.	4-13-46	మాతృపుత్రసంధి
9.	5-0-26	పుత్ర (పంచమ) భావము
10.	5-17-06	పంచమ శత్రుసంధి
11.	6-03-46	శత్రుభావము
12.	6-20-26	శత్రుకళత్ర సంధి
13.	7-07-06	కళత్రభావము
14.	7-20-26	కళత్ర ఆయుస్సంధి
15.	8-03-46	ఆయుర్భావము
16.	8-17-06	ఆయుర్భాగ్యసంధి
17.	9-0-26	భాగ్యభావము
18.	9-13-46	భాగ్యరాజ్యసంధి
19.	9-27-06	రాజ్యభావం
20.	10-13-46	రాజ్యలాభ సంధి
21.	11-0-26	లాభభావము
22.	11-17-06	లాభవ్యయసంధి
23.	12-03-46	వ్యయభావము
24.	12-20-26	వ్యయతనూసంధి

షడ్వర్గు

యిక షడ్వర్గుల గూర్చి తెలుసుకొందము. ఈ షడ్వర్గులు రాశిని భాగములుగా చేసి అంశలను తెల్పుటకు ఉపయోగపడునవి. వీనిని ముఖ్యముగా 6 వర్గములుగా విభజించిరి. అవి ఏమనగా దైవజ్ఞ విలాస గ్రంథమున

శ్లో॥ క్షేత్రంచ హోరాద్రేక్కాణ నవాంశ ద్వాదశాంశకాః ।
త్రిదశం శశ్చ షడవిరాశి నా వర్గసంజ్ఞికాః ॥ అని చెప్పియున్నాడు.

అనగా 1.రాశి, 2. హోర, 3. ద్రేక్కాణము, 4. నవాంశ, 5. ద్వాదశాంశ, 6. త్రింశాంశ అను నామములతో పిలుచుచున్నారు. ఒక్కొక్కదానికి ఒక్కొక్క నిర్ణయ ముండునుగదా! ఆ నిర్ణయములను తెలుసుకొందము. హోరాసార మను గ్రంథమందు.

శ్లో॥ త్రింశద్భాగాత్మకం లగ్నం, హోరాస్యార్ధముచ్యతే ।
రాశే స్త్రిభాగో ద్రేక్కాణః నవాంశోనవభాగకః ।
ద్వాదశాంశో ద్వాదశాంశ త్రింశాంశ స్త్రింశదంశకమ్ ।
షడ్వర్గలక్షణం ప్రోక్తా సర్వలగ్నే స్వయంక్రమః ॥

అని యున్నది. అన్ని లగ్నములకును 30 భాగ లుండును. యిది రాశి యనబడును. అట్టి వానిని (లగ్నమున) రెండు భాగలు చేయగా హోర యనియు 3 భాగములు చేయగా ద్రేక్కాణమును 9 భాగములు చేయగా నవాంశయును పండ్రెండు భాగములు చేయగా ద్వాదశాంశయును ముప్పది భాగములు చేయగా త్రింశాంశయును అగును.

యిక అధిపత్య వివరములను తెలుసుకొందము.

హోరార్క చంద్రయోరోజే యుగ్మచంద్రసూర్యయోః

రాశి (లగ్నం) అధిపతియే రాశినాధుడు. యిక హోరయందు అధిపతు లెట్లనిన, ఓజోరాశులు (బేసి) మేష, మిథున, సింహ, తుల, ధనస్సు, కుంభ రాశులకు మొదటి హోరకు సూర్యుడును, 2వ హోరకు చంద్రుడును అధిపతులు. యిక సరిరాశులగు వృషభ, కర్కాటక, కన్య, వృశ్చిక, మకర, మీన రాశులకు మొదటి హోరకు చంద్రుడును 2వ హోరకు సూర్యుడును అధిపతులు.

లగ్నపంచ నవక్షేత్ర నాధాః ॥ ద్రేక్కాణపాక్రమాత్

యిక ద్రేక్కాణము మూడు భాగములకు వరుసగా మొదటి ద్రేక్కాణము మూడు భాగములకువరుసగా మొదటి ద్రేక్కాణమునకు లగ్న (రాశి) అధిపతియు రెండవ భాగమునకు లగ్నము నుండి పంచమాధిపతి (5వ లగ్నముయొక్క అధిపతి, 3వ భాగమునకు లగ్నమునుండి నవమాధిపతియు (9వరాశి) అధిపతు లగుచున్నారు.

నవాంశ

శ్లో॥ రాజేర్నవ విభాగాస్తే నవాంశశ్చ ప్రకీర్తితా
అజాన్యగాచ్చదటా జాత్యర్కీటాశ్చ నవాంశపా ॥

నవాంశయందుగల 9 భాగములకు అధిపతులు ఈ విధముగా నున్నారు. మేష సింహ ధనూరాశులయందైన మేషాధిగా నున్ను, వృషభ కన్యా, మకరములైన మకరాదిగానున్ను, మిథున, తులా, కుంభములైన తులాదిగాను, కర్కాటక, వృశ్చిక మీనములైన కర్కాటకాదిగాను చూడవలెను.

అంశలగ్నము ఏ రాశియందు పడునో ఆ రాశ్యాధిపతియే నవాంశాధిపతి యగును. యింతకు మునుపు తెలుసుకొనినట్లుగానే మేష, సింహా, ధనస్సులకు, కుజ, రవి, గురులున్నూ వృషభ, కన్యా, మకరములకు శుక్ర, బుధ, శనులునూ మిథున, తులా, కుంభములకు బుధ, శుక్ర శనులునూ కర్కట, వృశ్చిక, మీనములకు చంద్ర, కుజ, గురులును అధిపతు లగుచున్నారు.

ద్వాదశాంశ

శ్లో॥ రాశే ర్ద్వాదశ భాగయో ద్వాదశాంశ ప్రకీర్తితా ।
తత్త ద్రాశ్యాది రాశేకాः ద్వాదశాంశాధిపాక్రమాత్ ॥

రాశిని 12 భాగములు చేయగా ద్వాదశాంశ ఏర్పడుచున్నది. లగ్నాత్తు రాశ్యాధిపతులే ఆయా అంశలకు అధిపతులగుచున్నారు. అనగా 1వ అంశకు లగ్నాధిపతి 2వ అంశకు ద్వితీయాధిపతి, అదే క్రమముగా 12వ అంశకు వ్యయాధిపతియు నగుచున్నారు.

త్రింశాంశ

శ్లో॥ ఆరార్కి జీవశశి నందన శుక్రభాగాः
స్తోజే సమీర ఏవనాష్టక శైలబాణాः
యుగ్మేసమీర గిరివన్నగ పంచబాణా
స్త్రింశాంశకాः సిత విదార్యశనిక్షమాజాः ॥

లగ్నమును 30 భా॥ చేయగా త్రింశాంశ యగును. మేషము మొదలు మీనము వరకు గల రాశులలో ఓజో (బేసి) రాశులు, మేష, మిథున, సింహా, తుల, ధనుస్సు, కుంభ రాశులు వీనియందలి 30 భాగములకు మొదటి 5 భాగలకుకుజుడు తర్వాత 5 భాగములకు శని, పిదప 8 భాగలకు గురుడు తర్వాత 7 భాగములకు బుధుడు మిగిలిన 5 భాగములకు శుక్రుడు అధిపతులు.

యిక మిగిలిన సరి రాశులైన వృషభ, కర్కాటక, కన్య,వృశ్చిక, మకర, మీనములకు మొదటి 5 భాగలకు శుక్రుడు, పిమ్మట 7 భాగములకు బుధుడు, తరువాత 8 భాగలకు గురుడు తర్వాత 7 భాగములకు బుధుడు మిగిలిన5 భాగములకు శుక్రుడు అధిపతులు.

షడ్వర్గు సాధన

యిపుడు షడ్వర్గులను సాధించుటను చూదుదు. ఈ జాతకమున జాతకునిది వృషభ లగ్నము. అందు7 భా– 6 లి। జననం.

1. లగ్నము : వృషభము కావున శుక్రుడు లగ్నాధిపతి.

2. హోర : యిందు రాశిని 2 భాగములు చేయగా ఒక్కొక్క హోరకు 15° భాగలు వచ్చును. జననము మొదటి హోర లోనగుట చేతను సమరాశి యగుట చేతను మొదటి హోరకు చంద్రుడు అధిపతి కాన చంద్ర హోరయందు జాతకుని జననము.

3. ద్రేక్కాణము : రాశిని 3 భాగములు చేయగా ద్రేక్కాణము వచ్చును. అట్లు చేసిన ద్రేక్కాణమునకు 10 భా। అగును. ఈ జాతకునిది మొదటి ద్రేక్కాణమునందు జననము గాన లగ్నాధిపతియగు శుక్రుడే జన్మ ద్రేక్కాణాధిపతి, అందుచే జాతకుని జన్మ శుక్రద్రేక్కాణమందు జరిగినది.

4. నవాంశ : రాశిని 9 భాగములు చేయగా 3 భా 20 లి। గల నవాంశ మేర్పడును. జాతకుని జననము 7 భా। 6 లి। గనుక 2నవాంశలు దాటి 3వ నవాంశయందు జరిగినది. లగ్నము వృషభమైనపుడు మకరాదిగా లెక్కించవలెను గదా! మకరము నుండి 3వ రాశి మీనము, దాని అధిపతి గురుడు గాన జాతకుని జననము గురు నవాంశము.

5. ద్వాదశాంశం : రాశిని 12 భాగములు చేయగా 2భా। 20 లి। గల ద్వాదశాంశ ఏర్పడును. ఈ జాతకుడు 4వ ద్వాదశాంశయందు జన్మించెను. అందుచే లగ్నము వృషభము. కావున దానికి 4వ రాశి సింహరాశి యగుచున్నది. సింహమునకు సూర్యుడు అధిపతి కనుక ఈ జాతకుని జన్మ సింహ ద్వాదశాంశమందు జరిగినది.

6. త్రింశాంశ : రాశిని 30 భాగములు చేయగా 1 భాగత్రింశాంశ ఏర్పడును. ఈ త్రింశాంశలో 8వ భాగమున జాతకుని జన్మ కనుక సమరాశియందు జన్మించెను. గనుక మొదటి 5 భాగలు విడచి జన్మించెను. గాన 2వ 7 భాగలకు బుధుడు అధిపతిగాన ఈ జాతకుని త్రింశాంశాధిపతి బుధు డగుచున్నాడు.

పై విధముగా లగ్నమునకు షడ్వర్గు సాధించినటులనే గ్రహస్ఫుటము చేసి గ్రహములకు కూడా షడ్వర్గును సాధించవలెను. యికవిశేష వర్గులను గూర్చి తెలుసుకొందము.

విశేషవర్గః

1. చతుర్థాంశ :

శ్లో। ప్రథమే ప్రథమం ద్వితీయాంశే తృతీయకం
తృతీయాంశే తృతీయంచ చతుర్థాంశే చతుర్థకం
ఏతే చతుర్థకేంద్రాద్యాః భవేయుః వక్ష్యతేఽన్యైః

లగ్నమును నాలుగు భాగములు చేయగా 7 భా। 30 లి। గల చతుర్థాంశ ఏర్పడును. అందు మొదటి అంశకు లగ్నాధిపతి, 2వ అంశకు చతుర్థ (4వ రాశి) కేంద్రాధిపతి, తృతీయాంశకు సప్తమాధిపతి చతుర్థాంశకు దశమాధిపతియూ అధిపతులగు చున్నారు.

ఈ జాతకమున జాతకుని జననము 7 భా। 6లి। లగ్నము 30 భా। కదా! దీనిని 4 భాగములు చేయగా 7 భా। 30 లి। గల చతుర్థాంశ యేర్పడింది. అందు మొదటి చతుర్థాంశలో జాతకుని జననము, మొదటి భాగమునకు లగ్నాధిపతి అధిపతి గాన జాతకుని చతుర్థాంశానాథుడు వృషభలగ్నాధిపతి శుక్రుడగుచున్నాడు.

2. పంచమాంశ :

శ్లో। రాశేః పంచమభాగోయః పంచమాంశః ప్రకీర్తితః ।
చరస్థిర ద్విస్వభావ్యాః స్వపుత్రనవసాః క్రమాత్ ॥

రాశిని5 భాగములు చేయగా 6 భా। గల పంచమాంశ మేర్పడును. చర, స్థిర, దిన్వభావ రాశులకు ఎదురుగా 1,5,9 కోణాధివతులే పంచమాంశాధిపతు లగుచున్నారు.

లగ్నమును పంచమాంశ చేయగా జాతకుని జననము 2వ అంశముగాన లగ్నమునుండి పంచమరాశి కన్య యగుచున్నది. ఆ రాశి నాథుడగు బుధుడు పంచమాంశాధిపతి యగుచున్నాడు.

3. షష్ట్యాంశ :

శ్లో। రాశాషడ్భాగకంకృత్వా । ఓజమేషాదికంక్రమాత్ ॥
యుగ్మేతులాదికం ప్రోక్తం। యత్యేతన్మునిసమ్మతం ॥

రాశిని 6 భాగములు చేయుట షష్ట్యాంశ. అట్లు చేయగా అంశకు 5 భా। ఏర్పడును. యిందు ఓజ (బేసి) రాశులకు మేషాదిగాను, సమ రాశులకు తులాదిగా ఆ రాశుల అధిపతులు షష్ట్యాంశాధిపతులగుచున్నారు.

లగ్నమును ఆరు భాగములు చేయగా జాతకుని జన్మ 2వ అంశయందు జరిగెను. గాన జననలగ్నము 2వది యగు వృషభము. సమరాశి కావున తులాదిగా 2వది యగు వృశ్చికాధిపతి యగు కుజుడు జాతకునికి షష్ట్యాంశాధిపతి యగుచున్నాడు.

4. సప్తమాంశ :

శ్లో॥ సప్తాంశకాస్త్వోజ గృహే తదీశాः ।
యుగ్మేగృహేసప్తమ రాశి వస్త్యాత్ ॥

రాశిని7 భాగములు 4 వి॥భా॥ 17 లి॥ సప్తమాంశ ఏర్పడును. బేసి రాశులందు ఆ రాశి మొదలుకొని వరుసగా ఆ రాశ్యాధిపతులు సప్తమాంశాధిపతు లగుచున్నారు.

లగ్నమును సప్తమాంశ చేయగా అందు ద్వితీయాంశమందు జాతకుని జననము సమరాశి గాన సప్తము రాశ్యాదిగా అధిపతులను గుర్తించవలెను. సప్తమము వృశ్చికము. అచట నుండి 2వది ధనస్సుగాన ధనుర్లగ్నాధిపతియగు గురుడు జాతకునకు సప్తమాంశాధిపతి యగుచున్నాడు.

5. అష్టమాంశ :

శ్లో॥ మేషాద్యాः చరరాశీనాం చాపాద్యాస్థిరరాశిషు
ద్విస్వభావేషు సింహాద్యాः జ్ఞేయాశ్చాష్టాంశ నాయకాः ॥

రాశిని 8 భాగములు చేయగా 3 భా॥ 45 లి॥ గల అష్టమాంశ ఏర్పడును. చరరాశులకు మేషాదిగాను స్థిరరాశులకు ధనస్సు నుండియు, ద్విస్వభావ రాశులకు సింహము నుండియు వరుసగా అష్టమాధిపతులను తెలియవలెను. లగ్నమును 8 భాగములు చేయగా జాతకుని జననము 2వ భాగమందైనది. (2వ అష్టమాంశ) జాతకుని జన్మ స్థిరరాశి గదా! స్థిరరాశులందు జననమైనవారికి ధనస్సు లగాయతు అష్టమాంశాధిపతులను చూడవలెను. ధనస్సునుండి 2వ రాశిమకరము.దానికి అధిపతిశని,గానజాతకుని అష్టమాంశాధి పతి శని.

6. దశమాంశ :

శ్లో॥ దశాం శాకానా మధిపాస్తధీశాः ।
ఓజే సమేత న్నవమేశ్వరాద్యాः ।

రాశిని10భాగములు చేయగా 3భాగల దశమాంశవచ్చును.బేసి రాశు లందురాశ్యాధిపతినుండియు,సరిరాశులందు నవమాధిపతినుండియు లెక్కించవలెను.

ఈ జాతకునిది దశమాంశయందు 3వ దశమాంశ సమరాశి జననము గాన నవమాధిపతినుండి 3వ రాశ్యాధిపతిని లెక్కించగా మీనమున కధిపతియైన గురుడు జాతకుని దశమాంశానాధుడు.

7. ఏకాదశాంశ :

శ్లో॥ మేషాంత కుంభసక్రాశ్వికార్కితౌల్య బలాపారిः ।
కర్కియుగ్మ వృషాధీశः రుద్రాంశాశ్చ స్మృతాబుధైः ॥

రాశిని 11 భాగములు చేయగా 2 భా॥ 43 లిప్తల పైనగల ఏకాదశాంశ యేర్పడును. సర్వరాశులకు వరుసగా మీనమునుండి వెనుకగా అనగా మీనం, కుంభం, మకరం, ఈ వరుసలో రాశ్యాధిపతులు ఏకాదశాంశాధిపతు లగుదురు.

ఏకాదశాంశ యందు 3వఅంశలో శిశు జననం గాన మీనం నుండి వెనుకకు పోగా 3 వది యైన మకర ఏకాదశాంశ యైనది. కాన శని ఏకాదశాంశాధిపతి.

8. షోడశాంశ :

శ్లో॥ షోడశాంశమితి జ్ఞేయం మేషాద్యాः ద్వాదశాపరే ।
బ్రహ్మవిష్ణు శివస్సూర్య పోజేక్రమసమోభవేత్ ॥

రాశిని 16 భాగములు చేయగా 1 భా॥ 5 లి॥ 5 విలి॥ గల షోడశాంశ ఏర్పడును. బేసిరాశులందైన వరుసగా మేషాది ద్వాదశ రాశ్యాధిపతులు, బ్రహ్మ, విష్ణు, శివ, సూర్యులును సరి రాశులయందు సూర్య, శివ, విష్ణు, బ్రహ్మ, మీనాది మేష పర్యంతము అపసవ్య రాశ్యాధిపతులును (వ్యతిరిక్తముగ) షోడశాంశాధిపతు లగుచున్నారు.

రాశిని 16 భాగములు చేయగా 4వ భాగమందు శిశు జననము జన్మరాశి సరిరాశి గాన సరిరాశులయందు అపసవ్యముగ లెక్కించగా బ్రహ్మ షోడశాంశాధిపతి.

పైవిధముగా అంశలను నిర్ణయించి అంశానాథులను నోటుచేసుకోవలెను. యిక షష్ట్యంశను తెలుసుకొందము.

షష్ట్యంశ వివరణ

శ్లో॥ రాశీన్ విహాయశేటస్య ధ్విఘ్న మంశాద్య మర్కభాత్ ।
శేషాంసైకంచ తద్రాశేర్భపాः షష్ట్యంశపాः స్మృతాः ॥

రవ్యాది గ్రహములకు షష్ట్యంశలు కట్టునపుడు ఆ గ్రహస్ఫుటముయొక్క రాశులను విడచి భాగలను 12చే గుణించవలెను. మిదపలిప్తలు 30 లోపున ఉన్నచో 1గను 30 లిప్తలు దాటినచో 2 గను పరిగణించి ముందు గుణించిన భాగలకు కలుపగా షష్ట్యంశ వచ్చును.

జాతకమున గురుగ్రహ స్ఫుటము 4రా॥ 4భా॥25 లి॥

పై గురుస్ఫుటమందు రాశులను విడచి భాగలను 2చే గుణించగా 4×2=8 వచ్చినది. లిప్తలు 30 లోపు 1గా పరిగణించి 8కి కలుపగా 8+1=9 వచ్చినది. అనగా గురుగ్రహము 9వ షష్ట్యంశ నందినది.

షష్ట్యంశ నామములు

శ్లో॥1 షష్ట్యంశనామాధిపాస్త్వయుగ్మే ఘోరాంశ కాద్యా సురదేవభాగాః ।
యఇందురేఖాంది సుధా_శుభాంశాః క్రమేణ యుగ్మేతు యధావిలోమాన్॥

శ్లో॥2 ఘోరాంశకో రాక్షసదేవ భాగౌకుబేర యక్షావలికి న్నరాంశాః ।
భ్రష్టః కులఘ్నో గరళాగ్ని సంజ్ఞామాయాంశకః ప్రేతపురీశభాగః॥

శ్లో॥3 అపాంపతిర్ధేవ గణేశభాగః కాలాహి భాగావ మృతాంశచంద్రౌ
మృద్వంశకః కోమల పద్మభానుర్లక్ష్మీశ వాగీశ దిగంబరాశాః ॥

శ్లో॥4 దేవార్ధభాగః కలినాశసంజ్ఞ క్షితీశ్వరాఖ్యం కమలా కరాంశః
మందాత్మకో మృత్యుకరస్తు కాలోదావాగ్ని ఘోరామయ కంటకాంశాః

శ్లో॥5 సుధా_మృతాంగౌ పరిపూర్ణ చంద్రో విషప్రధిగ్ధుః
కులనాశభాగః ముఖ్యస్తువంశ క్షయపాతకాంశౌ
కాలస్తుసౌమ్యా మృదుశీతలాంశౌ ॥

శ్లో॥6 దంష్ట్రాకరాళేందు ముఖాః ప్రవీణాః ।
కాలాగ్ని దండాయుధ నిర్మలాఖ్యాః
శుభాకరో శోభనశీతలాంశౌ
సుధాపయోధి భ్రమణేందురేఖాః ॥

షష్ట్యంశమందు గ్రహము మేషాది బేసిరాశులయందు స్థితి నొందినచో ఘోరాంశ మొదలుగాను వృషభాది సరిరాశుల యందు స్థితి కల్గినచో చంద్రరేఖాంశాదిగాను షష్ట్యంశ నామము లేర్పడును. ఈ క్రిందను నామముల యొక్క పట్టికను విలోమాను లోమములుగా నిచ్చుచున్నాము మనింపుడు.

బేసిరాశి	షష్ట్యంశ పేరు	సరిరాశి	బేసిరాశి	షష్ట్యంశ పేరు	సరిరాశి
1.	ఘోరాంశ	60	31.	మృత్యంశ	30
2.	రాక్షసాంశ	59	32.	కాలాంశ	29
3.	దేవాంశ	58	33.	దావాగ్న్యంశ	28
4.	కుబేరాంశ	57	34.	ఘోరాంశ	27
5.	యక్షాంశ	56	35.	యమాంశ	26
6.	కిన్నరాంశ	55	36.	కటకాంశ	25
7.	భ్రష్టాంశ	54	37.	సంధాంశ	24
8.	కులఘ్నాంశ	53	38.	అమృతాంశ	23
9.	గరళాంశ	52	39.	పూర్ణచంద్రాంశ	22
10.	అగ్న్యాంశ	51	40.	విషదగ్ధాంశ	21
11.	మాయాంశ	50	41.	కులనాశాంశ	20
12.	ప్రేతపురుషాంశ	49	42.	వంశక్షయాంశ	19
13.	అపాంపత్యాంశ	48	43.	ఉత్పాతాంశ	18
14.	మరుతాంశ	47	44.	కాలాంశ	17
15.	కాళాంశ	46	45.	సౌమ్యాంశ	16
16.	నర్వాంశ	45	46.	కోమలాంశ	15
17.	సమృతాంశ	44	47.	శీతలాంశ	14
18.	చంద్రాంశ	43	48.	కరాళదంష్ట్రాంశ	13
19.	మృదాంశ	42	49.	చంద్రముఖి అంశ	12
20.	కోమలాంశ	41	50.	ప్రవీణాంశ	11
21.	పద్మభవాంశ	40	51.	కాలపావకాంశ	10
22.	విష్ణంశ	39	52.	దండాయుధాంశ	9
23.	బ్రహ్మాంశ	38	53.	నిర్మలాంశ	8
24.	మహేశ్వరాంశ	37.	54.	సౌమ్యాంశ	7
25.	దేవాంశ	36	55.	క్రూరాంశ	6
26.	అర్ధాంశ	35	56.	అతిశీతలాంశ	5
27.	కలినాశాంశ	34	57.	అమృతాంశ	4
28.	క్షితీశ్వరాంశ	33	58.	పయోధి అంశ	3
29.	కమలాకరాంశ	32.	59.	భ్రమణాంశ	2
30.	గుళికాంశ	31	60.	చంద్రరేఖాంశ	1

ఉత్తమ గోపురాది నవాంశలు

ఏదైన ఒక గ్రహము దశవర్గులయందు స్వ, ఉచ్ఛ, త్రికోణ, మిత్ర, అధిమిత్రాది శుభవర్గులు పొందుటచే ఉత్తమ గోపురాది అంశలు ప్రాప్తించును. అందు ఏ గ్రహముకైనను 3 శుభవర్గులు కలిగినేని ఉత్తమాంశ యనియు, 4 శుభవర్గులు కలిగినేని గోపురాంశయనియు, 5 శుభవర్గులు ప్రాప్తించిన సింహాసనాంశ యనియు, 2 వర్గులలో శుభస్థాన ప్రాప్తియైన పారిజాతాంశ యనియు, 6 శుభవర్గులు వచ్చిన పారావతాంశ యనియు, 7 శుభవర్గులైన దేవలోకాంశ యనియు, 8 శుభవర్గులైన నదియు దేవలోకాంశ యనియు, 9 శుభవర్గులు ప్రాప్తమైన ఐరావతాంశ యనియు పిలువబడును.

శ్లో॥ ఉత్తమంతుత్రివర్గైకం, చాతుర్వర్గస్తుగోపురమ్
వర్గపంచక సంయోగం, సింహాసనమిహోచ్యతే
వర్గద్వయం పారిజాతం షణ్ణాంపారావతాంశకః ॥
సప్తమం దేవలోకస్యా దష్టమంచతధాభవేత్
ఐరావతంతునవకం ఫలంతేషాం పృధక్ పృధక్ .

ఈ జాతకమున

రవికి శుభవర్గులు, 1. సింహరాశి, 2.రవిహోర, 3. గురుద్రేక్కాణము, 4. బుధనవాంశ, 5. గురునవాంశ అను 5. శుభవర్గులు వచ్చినవి. కాన సింహాసనాంశ అయినది.

ఉత్తమ గోపురాది నవాంశల గూర్చి తెలుసుకొని యున్నాము. యిపుడు గ్రహములయొక్క రశ్మిసాధన గూర్చి తెలుసుకొందము.

గ్రహరశ్మి సాధన

శ్లో॥ రశ్మిప్రదాన తద్యస్మాచ్ఛాస్త్రం వదంతమణిందాః
తస్మాత్ప్రయత్నోతోలహంకదాయామి యధామితమ్ ।
తేషాంస్వోచ్చస్థే దశసూర్యే నవచంద్రే పంచభూమితన
మేనపంచేందుజే సురేజ్యేసప్తా అష్టాభార్గవే శనిపంచ
ఏమంమహేంద్రశాస్త్రే మణీం సమయబాదరాయణ ప్రోక్తే
సప్తప్రత్యేకాస్థాని నిర్దిష్టారశ్మయోగ్రహేందాణాంవా ॥

ఈ రశ్మిసాధన గూర్చి సారావళియను గ్రంథమునందు కల్యాణవర్మ పేర్కొనెను. అతడు పూర్వము మణింద్రాదులచే . ప్రకటిన సర్వఋషి

సమ్మతమైనదైన ఈ రశ్మిసాధనచే సశాస్త్రీయముగా తెలుసుకొనవచ్చును. రవ్యాది సప్తగ్రహ రశ్ములను ఈ దిగువ నిచ్చుచున్నాము చూడుడు.

రవికి 10,చంద్రునకు 9, కుజునకు 5, బుధునకు 5, గురునకు 7, శుక్రునకు 8, శనికి 5 కాంతులు (రశ్ములు) గలవు.

ఇక రశ్మి సాధనకు గ్రహములయొక్క ఉచ్ఛ నీచలను తెలుసుకొనవలెను.

సూర్యునకు మేషమందు	10వ భాగ
చంద్రునకు వృషభమందు	3వ భాగ
కుజునకు మకరమందు	28వ భాగ
బుధునకు కన్యయందు	15వ భాగ
గురునకు కర్కాటకమందు	5వ భాగ
శుక్రునకు మీనమందు	27వ భాగ
శనికి తులయందు	20వ భాగ

యీ భాగలు గ్రహములకు పరమోచ్ఛభాగ లనబడును. వారి వారి పరమోచ్ఛ భాగములకు 180 భా॥లో ననగా వారి ఉచ్ఛరాశినుండి 7వ రాశియందు పరమ నీచ భాగము లగుచున్నవి.

యిక సప్తగ్రహములయొక్క రశ్మలు కలిపి 49, అనగా సగటున ఒక్కొక్క గ్రహమునకు 7 రశ్మలు. కాగా నీచయందున్న గ్రహమునకు రశ్మిసాధన చేయగా రశ్మ లుండవు. అని ఋషులచే చెప్పబడినది.

సాధన

గ్రహస్ఫుటమునుండి నీచ తీసివేయగా మిగిలిన రాశి భాగలను భాగల లోనికి మార్చి రశ్మి సంఖ్యచే హెచ్చించి భగణార్ధ సంఖ్య (రాశి చక్రముయొక్క మొత్తము సంఖ్యలో సగము అని అర్థము 180 చే భాగించగా గ్రహరశ్మలు వచ్చును.)

కొన్ని సమయములందు నీచ తీసివేయుట జరుగదు. ఏలయనగా గ్రహనీచ డిగ్రీలకన్నా స్ఫుటము ముందు ఉన్నచో ఆ గ్రహస్ఫుటము నుండి ఉచ్ఛ తీసివేసి మిగిలిన భాగలిప్తలను గ్రహరశ్మి సంఖ్యచే హెచ్చించి 180చే భాగించగా వచ్చిన రశ్మలను ఆ గ్రహరశ్మలందు తీసివేయగా గ్రహశక్తియగును.

అనగా గ్రహనీచ తీసిన తర్వాత సాధించిన రశ్మలు యధాతథముగను గ్రహ ఉచ్ఛము తీసిన పిదప సాధించిన రశ్మలు అందుకు వ్యతిరిక్తముగను వేసుకొనవలెను.

ఉదా : గురువుకు రశ్ములు 7
గురుగ్రహస్ఫుటం 4-4-26
గురుగ్రహ ఉచ్చ 3-5-0
0-29-26 వచ్చినది.

0-29-26×7= 12362 లిప్తలు వీనిని 180చే భాగించగా

$\frac{12362}{180}$ = 68 రాగా శేషము 22 మిగిలినది. సగముకన్న తక్కువగాన విడిచిపెట్టవలెను. 68 లిప్తలను భాగలుగా మార్చగా 1 భాగరాగా 8 లిప్తలు వచ్చినవి. గురునకు రశ్ములు 7 అందులోనుండి వచ్చిన ఒక భాగ తీసివేయగా 6 వచ్చినది. అనగా గురునకు రశ్ములు 6 వచ్చినవి.

ఉచ్చనుండి నీచకు పోవుచున్న గ్రహముయొక్క రశ్ములను ఈవిధముగా సాధించవలెను.

నీచనుండి ఉచ్చకు పోవుచున్న గ్రహముయొక్క రశ్మిసాధన ఎట్లనగా ! గ్రహస్థిత రాశి భాగలలో గ్రహస్థిత నీచరాశి భాగ తీసివేసి గ్రహరశ్ములచే గుణించి 180చే భాగించవలెను.

	రా-భా-లి
జాతకమున కుజస్ఫుటం	5-8-0
కుజుని నీచ భాగ	3-28-0
కుజరశ్ములు 5	1-10-0 అనగా 40 భాగ

యిపుడీ 40 భాగలను 5చే గుణించి 180చే భాగించవలెను.

$\frac{\frac{5}{180}}{9} \times \frac{2}{40} \quad \frac{10}{9}$ పైన కొంచెముగా నున్నది.

అది పరిగణలోనికి రాదు. యిపుడు కుజునియొక్క రశ్మి 1 మాత్రమే.

హరణ భరణాదులు

శ్లో॥ మిత్ర ద్వాదశభాగే ద్విగుణా త్రిగుణా స్వుచే చధీధితయః ।
వక్రే పునస్తయోచ్చతే స్వరాశిగే తద్భవత్యేవ ॥

గ్రహము మిత్ర ద్వాదశాంశ యందున్నచో గణితము చేయగా వచ్చిన రశ్ములను 3చే గుణించవలెను. స్వక్షేత్రమందున్నచో రశ్ములను 2చే గుణించవలెను.

శ్లో॥ ద్విగుణా స్యుర్ధీధితయోవక్రస్థే హ్యేవమేదస్యుః ।
వైరిద్వాదశభాగే నీచే భవంతి షోడశాంశోనాః

అస్తంగతో విరశ్మిని తవర్గం గ్రహోజ్ఝేయః ॥
వక్రాంతస్థే ద్విగుణా వక్రత్యాగేఽస్త భాగహీనాశ్చ
ఏవం రశ్మివిధానం పూర్వాచార్యై స్సముద్దిష్టమ్ .

గ్రహము స్వక్షేత్ర, ఉచ్చ రాసులయందు వక్రించియున్నచో రశ్ములను 2చే గుణించవలెను. గ్రహము/ శత్రుద్వాదశాంశ యందుగాని ఉన్నచో గణితము చేయగా వచ్చిన రశ్ములలో 16వ వంతు తీసివేయవలెను.

శని శుక్రులు గాక తక్కిన గ్రహములు అస్తంగతులైన గణితము చేయగా రశ్ములుండవు. శని శుక్రులు అస్తంగతులైనను హరణము చేయనక్కలేదు.

గ్రహవక్రత్యాగము తరువాత గణితము చేయగా వచ్చు రశ్ములందు 8వ వంతు తగ్గించవలెను. ఈ ప్రకారము గ్రహ రశ్ములను హరణ భరణాదులను సాధించిన పిమ్మట స్ఫుటరశ్ములు ఏర్పడును.

ఉదా : జాతకమున రవిస్ఫుటము 4-16-54 యిందునుండి రవినీచ పోడుగాన రవి ఉచ్చయగు 0-10-0 పై స్ఫుటమునుండి తీసివేయగా 4-16-54-0-10-0 = 4-6-54 దీనిని రవి రశ్మి సంఖ్యయగు పదిచే హెచ్చించగా 40-60-540 వీటిని డిగ్రీల లోనికి మార్చగా 1269 వచ్చినది. దీనిని భగణార్ధపు సంఖ్యయగు 180చే భాగించగా $\frac{1269}{108}$ = 7 వచ్చినది.

అయితే గ్రహము యొక్క ఉచ్చను తీసివేసితిమి. గాన సూర్యుని రశ్ముల సంఖ్యలో ఈ 7ను తీసివేయగా వచ్చినది 3 గాన సూర్యుని రశ్ములు 3 అయితే ఈ సూర్యుడు స్వక్షేత్రమం దుండుటచేతను 3×2=6 సూర్యుని స్ఫుటరశ్ములు.

కుజుని రశ్మిసాధనను చూడుడు.

కుజస్ఫుటరాశ్యాదిః 5రా 7భా 52 లి॥
అందుండి కుజనీచభాగలు 3-28-0 తీసివేయగా
1-9-52 దీనిని కుజరశ్ములచే హెచ్చించగా
1-9-52× 5=5-45-260 వీటిని భాగలలోనికి మార్చగా 199 భా॥
దీనిని భగణార్ధసంఖ్య 180 చే భాగించగా $\frac{199}{180}$ = 1 నీచ

తీసివేయుటచే యీ గ్రహరశ్మి 1 యే భావించవలెను. అవిధముగా హరణభరణాదులను చూచుకొని గ్రహరశ్ములను సాధించవలెను.

యిక అష్టకవర్గ గూర్చి తెలుసుకుందము.

అష్టకవర్గు సాధన

రవ్యష్టకవర్గు సారావళి :

శ్లో॥ స్వాత్మేంద్రాయ నవాష్టవిత్తగృహగోభౌమార్కసూన్వోరవి
ర్జీవాదాయ నవాత్మజారిషు సితాత్షట్ద్వాదశాస్తస్థితః ।
చంద్రాద్బుద్ధిషు బోధనాత్సనవధీరిః ఖేమలగ్నాచ్ఛుభ
స్సాంఖ్యా ద్వాదశగోష్ఠ వర్గవిధినా సంసోధితోభాస్కరః ॥

జాతకమున సూర్యుడు తానున్న రాశినుండి 1,2,4,7,8,9,10,11 స్థానములలో శుభుడు, కుజుడు ఉన్నరాశి లగాయతు 1,2,4,7,8,9,10,11 స్థానములలో సూర్యుడు శుభుడు, శనియున్నస్థానము మొదలు 1,2,4,7,8, 9,10,11 స్థానములలో సూర్యుడు శుభుడు, గురుడున్న స్థానము మొదలు 5,6,9,11 స్థానములలోను, శుక్రుడున్న స్థానములు మొదలు 6,7,12 స్థానములలోను, చంద్రుడున్న స్థానమాది 3,6,10,11 స్థానములలోను, బుధుడున్న స్థానము మొదలు 3,5,6,9,10,11,12, స్థానములలోను, లగ్నము మొదలుకొని 3,4,6,10,11,12 స్థానములలోను సూర్యుడు శుభుడు. సూర్యాష్టకవర్గులో బిందువులు ఈ విధముగా వేయవలెను.





పైన చెప్పిన రవ్యష్టకవర్గునందు చెప్పినట్లుగా సప్తగ్రహములు లగ్నము వెరశి అష్టకవర్గు అయినది. రవ్యష్టకవర్గునందు 48 బిందువులు రావలెను. అట్లు బిందువులను లెక్కించి చూచుకొనవలెను.

చంద్రాష్టకవర్గు

శ్లో॥ లగ్నాద్భాతృశాయశత్రుమ శశీసాస్తదిమ స్వామృభో
భౌమాత్సార్క నవాత్మజేషు రవితస్సాంగనాస్థోగురోః ॥
కేంద్రాత్యాష్టభజేషు ధర్మసుభాదీత్ర్యాయా స్తభాస్థస్సితా
త్సేంద్రాయ త్రిసుతాష్టగ శ్శనిసుతాద్ధీత్ర్యాయషట్స్యు ర్యుజార్ ॥

చంద్రాష్టవర్గు ఈ క్రింది విధముగా నుండును.

లగ్నము మొదలు	3,6,10,11 స్థానములలోను
చంద్రుడున్న రాశి మొదలు	1,3,6,7,10,11 స్థానములలోను
కుజుడున్న రాశి మొదలు	2,3,5,6,10,11 స్థానములలోను
రవియున్న రాశి మొదలు	3,6,7,8,10,11 స్థానములలోను
గురుడున్న రాశి మొదలు	1,4,7,8,10,11,12 స్థానములలోను
శుక్రుడున్నరాశి మొదలు	3,4,5,7,9,10,11 స్థానములలోను
బుధుడున్న రాశి మొదలు	1,3,4,5,7,8,10,11 స్థానములలోను
శనియున్న రాశి మొదలు	3,5,6,11 స్థానములలోను

చంద్రుడు శుభుడు చంద్రాష్టకవర్గు చక్రమును చూడుడు.

చంద్రాష్టకమునందు 49 బిందువులు రావలెను.



కుజాష్టకవర్గు

శ్లో॥ భౌమోవృద్ధిసు సాత్మజా సురవితస్సాద్యాసు లగ్నాచ్చుభ
శృంద్రాత్పత్రప్రదేసుకేంద్ర వివరస్సాస్థిస్థితస్స్వర్ణభోత్ ॥
ధర్మాయాష్ట మకంటకేసు రవిజాద్వాత్రాయధీశ త్రుసు
శుక్రాదంత్యభ వారిమృత్యుసు గురోష్టలాభకర్మాంత్యగ

లగ్నము మొదలు	1,3,6,10,11	స్థానములలోను
రవియున్న స్థానమునుండి	3,5,6,10,11	స్థానములలోను
చంద్రుడున్నస్థానమునుండి	3,6,11	స్థానములలోను
కుజుడున్న స్థానము మొదలు	1,2,4,7,8,10,11	స్థానములలోను
శనియున్న స్థానము నుండి	1,4,7,8,9,10,11	స్థానములలోను
బుధుడున్న స్థానము నుండి	3,5,6,11	స్థానములలోను
శుక్రుడున్న స్థానమునుండి	6,8,11,12	స్థానములలోను
గురుడున్న స్థానమునుండి	6,10,11,12	స్థానములలోను

కుజుడు శుభుడై యున్నాడు. చక్రము చూడుడు.
39 బిందువులు



బుధాష్టకవర్గు

శ్లో॥ ఙ్ఞే ఽష్టాయాది శుభార్థ బిందుమసుత ఘ్రాతృస్థితోభార్గవా
ద్భౌమార్క్యోస్సదశాస్తగోరి వుభవచ్చి ద్ర్యాంత్యసంస్థోగురోః॥
ప్రాప్తంతారితపస్సుతేమతవనాత్స్యాత్సత్రికర్మాదిసు
స్వాత్మాయారిసుభాష్టమేషుశనినోస్సాదేంమలగ్నాచ్చుభః॥

శుక్రుడున్న స్థానముమొదలు 1,2,3,4,5,8,9,10 స్థానములలో

శని ఉన్న స్థానము మొదలు 1,2,3,4,5,7,8,9,10,11 స్థానములలో

కుజుడున్న స్థానము మొదలు 1,2,3,4,5,7,8,9,10,11 స్థానములలో

గురుడున్న స్థానము మొదలు 6,8,11,12 స్థానములయందును

సూర్యుడున్న స్థానము మొదలు 5,6,9,11,12 స్థానములయందును

బుధుడున్న స్థానము మొదలు 1,3,5,6,9,10,11,12 స్థానములయందును

చంద్రుడున్న స్థానము మొదలు 2,4,6,8,10,11 స్థానములయందును

లగ్నము మొదలు 1,2,4,6,8,10,11 స్థానములయందును

బుధుడు శుభుడై యున్నాడు. 58 బిందువులు రావలెను.



గుర్వష్టకవర్గు

శ్లో॥ కేంద్రాయాషధనేమ భూమినతయా
త్పంత్సత్రిమ బ్రాహ్మతో
భానోస్సుత్రినవేమ ధర్మదశధీ
స్వాయారిగో భార్గవాత్
ధర్మాయ స్తధనాత్మజేషుశశినః
కోణాత్రిషడ్దీవ్యయే
స్వాజ్ఞాయాంబున వారిపుత్రతనుమ
జ్ఞాత్సాస్త గస్తూదయాత్

కుజుడున్న రాశి మొదలు	1,2,4,7,8,10,11	స్థానములందు
తానున్న రాశి మొదలు	1,2,3,4,7,8,10,11	స్థానములందు
సూర్యుడున్న రాశి మొదలు	1,2,3,4,7,8,9,10,11	స్థానములందు
శుక్రుడున్న రాశి మొదలు	2,5,7,9,10,11	స్థానములందు
చంద్రుడున్న రాశి మొదలు	2,5,7,9,11,12	స్థానములందు
శనియున్న రాశి మొదలు	3,5,6,12	స్థానములందు
బుధుడున్న రాశి మొదలు	1,2,4,5,6,9,10,11	స్థానములందు
లగ్నము నుండి	1,2,4,5,7,9,10,11	స్థానములందు

గురుడు శుభుడై యున్నాడు. 56 బిందువులు రావలెను.



శుక్రాష్టకవర్గు

శ్లో॥ లగ్నాదాననయాయరంధ్ర నవగశ్చంద్రాత్రితస్సప్తయ
స్వాతాక్షేమ శుభోయమాన్న పదశత్రాయాష్టసంపాంబుమ ॥
త్ర్యింత్యాయాది సుహృన్నవేమ వేమ రుదిరాద్రిః ఫాయరంధ్రేస్థా
ద్భాత్ర్యాయాదినవాత్మజేష్వధగురోర్భీ భాష్టధర్మాయగః ॥

లగ్నము మొదలు	1,2,3,4,5,8,9,11	స్థానములలోను
చంద్రుడున్న రాశి మొదలు	1,2,3,4,5,8,9,11,12	స్థానములలోను
శుక్రుడున్న రాశి మొదలు	1,2,3,4,5,8,9,10,11	స్థానములలోను
శనియున్న రాశి మొదలు	3,4,5,8,9,10,11	స్థానములలోను
కుజుడున్న స్థానము మొదలు	3,5,6,9,11,12	స్థానములలోను
రవియున్న స్థానము మొదలు	8,10,12	స్థానములలోను
బుధుడున్న స్థానము మొదలు	3,5,6,9,11	స్థానములలోను
గురుడున్న స్థానము మొదలు	5,8,9,10,11	స్థానములలోను

శుక్రుడు శుభుడై యున్నాడు. 52 బిందువులు రావలెను.



శన్యష్టక వర్గు

శ్లో॥ స్వాదాయాత్మజ షట్రికేషు రవిజస్సాంత్యాబరస్థః కుజా
ద్యానోః కేంద్రధనాయమృత్యుమ తనోస్త్రైయారిభాద్యాంబుగః ॥
ఆజ్ఞాయాష్టనవాంత్యశత్రుషు బుధాదిం దోర్భవారిత్రిషు
శుక్రాద్యంత భవారిషు ద్విజవరారాత్ర్యాష్ట్యంత్యధీ శత్రుగః ॥

శని వున్న రాశి మొదలు	3,5,6,10,11,	స్థానములలో
కుజుడున్న రాశి మొదలు	3,5,6,10,11,12	స్థానములలో
రవియున్న రాశి మొదలు	1,2,4,7,8,10,11	స్థానములలో
లగ్నలు మొదలు	1,3,4,6,10,11	స్థానములలో
బుధుడున్న రాశి మొదలు	6,8,9,10,11,12	స్థానములలో
చంద్రుడున్న రాశి మొదలు	3,6,11,	స్థానములలో
గురుడున్న స్థానము మొదలు	5,6,11,12	స్థానములలో
శుక్రుడున్న రాశి మొదలు	6,11,12	స్థానములలో

శని శుభకరుడై యున్నాడు. 40 బిందువులు రావలెను



సాముదాయకాష్టమవర్గు

యింతవరకు ఏ గ్రహమునకు అష్టకవర్గు ఏవిధముగా నున్నదో చక్రమందు సాధించి బిందువులను వేసియున్నాము. పై విధముగా సూర్యాది శనివరకూ 7 చక్రములను వేసి అందు గ్రహబిందువులను గుర్తించి ఈ విధముగా సాముదాయకాష్టమ వర్గును వేయవలెను. ఏ రాశియందు అష్టకవర్గు బిందువులను గమనించి వేయవలెను.

రవ్యాది గ్రహములకు అష్టకవర్గు బిందువులను తెలుసుకొని పట్టికను తయారుచేసుకొని యున్నాము. దీని నాధారముగా చేసుకొని త్రికోణశోధన చేయవలసియున్నది. అది ఏ విధముగా ననగా

శ్లో॥ అజహరి తురగాంగై రుక్షకన్యా మృగాన్త్యై
ర్యుగమటపటరూపైః కర్కిభేటావసానైః ।
దినకరము ఖావర్గేత్రి కోణావయాతా
లఘుతరసమశూన్యా బిందవః శోధితాస్యుః ॥

గ్రహములు	మేషాది ద్వాదశ రాశులు												గ్రహ బిందువుల మొత్తం
	మేషం	వృష	మిథు	కర్కా	సింహం	కన్య	తుల	వృశ్చి	ధనస్సు	మక	కుం	మీ	
రవి	7	3	5	4	4	3	4	3	4	4	3	4	48
చంద్రుడు	2	6	6	3	3	1	5	6	2	3	5	7	49
కుజుడు	3	4	5	4	2	1	5	2	5	4	2	2	39
బుధుడు	6	4	5	7	4	4	5	4	4	6	3	6	58
గురుడు	5	7	6	2	5	5	4	5	4	3	4	6	56
శుక్రుడు	5	7	4	5	5	4	4	3	3	4	2	5	52
శని	2	6	4	3	4	2	2	4	3	3	3	4	40
మొత్తంబిందువులు	30	37	35	28	27	20	29	27	25	27	22	34	342

త్రికోణ సాధన

రవి, చంద్రుడు, మొదలగు గ్రహములయొక్క పేర్లేరు రాశులయందు వాని బలాబలములను తెలుసుకొనుటకై ఈ త్రికోణ శోధన మవశ్యకము. అది ఎట్లనగా మనము యింతకు ముందు తయారుచేసిన అష్టకవర్గ పట్టికను ఆధారముగా చేసుకొని ఈ శోధన చేయవలెను. అదెట్లనగా 1. మేష, సింహ, ధనస్సులు, 2. వృషభ, కన్యా, మకరములు, 3. మిథున, తులా, కుంభములు, 4. కర్కాటక, వృశ్చిక, మీనములు, ఈ రాశులయందు వరుసగా సూర్యాదిగ్రహముల రాశి బిందు సంఖ్యలను వేయవలెను. ఆ విధముగా 3,3 రాశుల చొప్పున వేయుచుండవలెను. అట్లు వేయుచుండగా ఆ మూడు స్థానములలో గల బిందువులలో తక్కువగా నున్న బిందువులనే తక్కిన 2 రాశులయందును వేయవలెను. బిందువులు ఒక రాశిలో లేనట్లో శోధించకూడదు.

త్రికోణాసేతు యందలి బిందుక్రమమున బిందుశోధన చేయుట

ఒక త్రికోణమయందు 3 రాశులు గలవు గదా! అందు వచ్చిన బిందువులయందు 1 రాశియందు బిందువులు తక్కువగా నున్నలో మిగిలిన 2 రాశులందు కూడా తక్కువ సంఖ్యనే వ్రాయవలెను. ఒక సమయమున 1 రాశిలో బిందువులు లేనట్లో మిగిలిన రాశులయందలి బిందువులను మార్చనవసరము లేదు. ఒకవేళ త్రికోణ సర్వరాశులలో గల మూడు రాశులయందును సమాన బిందువులున్నయెడల ఆ మూడు రాశులలో గల బిందువులను తీసివేయవలెను. బిందువు చక్రమున సిద్ధముగానుండు గమనింపుడు.

1 / 2	2	2 / 2
2	కుజ త్రికోణ శోధన	1
2 / 1	2	2 / 2

4 / 3	3	3 / 3
3	శుక్ర త్రికోణ శోధన	4
3 / 4	3	3 / 3

1 / 5	2	3 / 5
3	చంద్ర త్రికోణ శోధన	1
2 / 3	5	2 / 1

3 / 4	4	2 / 4
2	గురు త్రికోణ శోధన	3
4 / 3	4	4 / 2

3 / 3	4	3 / 3
3	రవి త్రికోణ శోధన	3
4 / 3	3	4 / 3

4 / 3	4	4 / 3
4	బుధ త్రికోణ శోధన	4
4 / 4	3	4 / 4

2 / 2	2	3 / 2
3	శని త్రికోణ శోధన	2
2 / 2	2	2 / 3

రవ్యాది సప్తగ్రహములకు త్రికోణశోధన చేసియున్నాము. బిందువులకు బదులుగా అంకెలను వేసియున్నాము. త్రికోణశోధ నానంతరము ఏకాధిపత్య శోధనను చేయవలెను. త్రికోణశోధన బిందువుల సంఖ్యతో పట్టికను దిగువ నివ్వబడినాము. గమనింపుడు.

గ్రహములు	మేషాది ద్వాదశ రాశులు												గ్రహ బిందువుల మొత్తం
	మేషం	వృష	మిథు	కర్కా	సింహం	కన్య	తుల	వృశ్చి	ధనస్సు	మక	కుం	మీ	
రవి	4	3	3	3	4	3	3	3	4	3	3	3	39
చంద్రుడు	2	1	5	3	2	1	5	3	2	1	5	3	33
కుజుడు	2	1	2	2	2	1	2	2	2	1	2	2	21
బుధుడు	4	4	3	4	4	4	3	4	4	4	3	4	45
గురుడు	4	3	4	2	4	3	4	2	4	3	4	2	39
శుక్రుడు	3	4	3	3	3	4	3	3	3	4	3	3	39
శని	2	2	2	3	2	2	2	3	2	2	2	3	27
మొత్తంబిందువులు	21	18	22	20	21	18	22	20	21	18	22	20	243

వికాభిన్నత్వ-లోపము

శ్లో॥ కంఠీరవం కటకభం చవినారుణాది
చాపనరాశి యుగళో వగణింద సంఖ్యాః
తత్తల్లగ్నకస్య విషమాగ్రహ సద్గణాద్యాః
స్వైకాధిపత్యే పరిశోధిత శోషితాః స్యుః ॥

కర్కాటక సింహరాశులు మినహా రాశులు కుజాది పంచగ్రహములకై యున్నవి. ఈ రాశులలో బిందువులున్నను లేకున్నను గ్రహమున్నను లేనియెడల సైనను వికాభిన్నత్వ నామ శోధన చేయవలెను.

శ్లో॥ సకలవరాశిపరబిందుశోష్యో
విహరయే దగ్రహబిందు సంఖ్యామ్
విహరాశిర్వయం బిందవోయే
స్యూనాధికాస్యూన సమాధిధేయాః ॥

రెండు రాశులలోను ఒక రాశియందు గ్రహములుండి, వేరొక రాశిలో గ్రహములు లేనియెడల యీ రెండు రాశులలోను సమమగు శుభబిందువు లున్నయెడల గ్రహములేని రాశియందలి బిందువులను తొలగించుము. రెండు రాశులలోను గ్రహములు లేకుండగా యుండి బిందువులు సామ్యత్వములుగా యున్న వాచ్యబిందువులను తక్కువ బిందువులతో సమానముగా చేయుము. ఈ విధవధక్రమమున గమనింపుము. రాశి చక్రమునందు ఈ జాతకమున మిథున, కర్కాటక, సింహ, కన్యా, ధనస్సు, మకర రాశులందు గ్రహములున్నవి. కర్కాటక సింహములను ఛాయాగ్రహమైన రాహువు ఉన్న ధనూరాశిని మొత్తం ఈ మూడు రాశులను పరిగణన చేయరాదు.

22 / 18	(21) 20	20 / (22) 18	
20	కటి త్రికోణ శోధనాంతర రాశిబిందువులు	18	
21 / 18	(22) 18	20 / (21) 20	

1. యిందు మేష వృశ్చికములకు కుజుడు అధిపతి. ఈ రెండు రాశులందు ఉన్న బిందు సంఖ్యను తక్కువ బిందు సంఖ్యతో సమానముగా చేయవలెను. 2. మిథున కన్యరాశులు రెండింటి యందును గ్రహములుండుటచే యథాతథముగా నుంచవలెను. మకరమందు శనియుండు కుంభము లేకపోవుటచే మకరముతో సమముగా కుంభమందు బిందువులను కూడా గుర్తించవలెను. వృషభ తులలందు రెంటియందును గ్రహములు లేకపోవుటచే తక్కువ సంఖ్యగల రాశితో సమాన సంఖ్యను వేరొక రాశియందు వేయవలెను. అటులనే పై చక్రమున వేసితిమి. గమనించుడు. పెద్ద సంఖ్యలను తగ్గించునపుడు తొలగించిన సంఖ్య చుట్టు నున్న చుట్టితిమి. గమనించుడు. ఈ త్రికోణ ఏకాధిపత్య సాధనవలన జాతకుని ఆయుష్యును నిర్ణయించుటకును అష్టకవర్గుయొక్క నికర ప్రమాణములను తెలుసుకొనుటకు ఉపయోగించును.

రవ్యాధిగ్రహముల అవస్థాసాధన

గ్రహములకు కొన్ని అవస్థ లుండును. ఆయా అవస్థలను బట్టి జాతకుని జీవితమున శుభాశుభములు కష్టనష్టములు వచ్చుచుండును. వాటిని తీసుకొని ఫలితములను చెప్పుటకు గ్రహ అవస్థాసాధనము ముఖ్యము. గ్రహమునకు 10 అవస్థలు గలవు.

శ్లో॥ దీప్తః స్వస్థ, ముదితశ్శాన్తః ప్రపీడితః ।
దీనః ఖలస్తువికలోభీతో॒ వస్థా దశాక్రమాత్ ॥

ఆ అవస్థలు : 1. దీప్తావస్థ, 2. స్వస్థావస్థ, 3, ముదితావస్థ, 4. శాన్తావస్థ, 5. శక్తావస్థ, 6. పీడితావస్థ, 7. దీనావస్థ, 8. ఖలావస్థ (అతిదీనావస్థ), 9. వికలావస్థ, 10. భీతావస్థ యనునవి, 11. యుగ్రహావస్థలు, ఇంక నీఅవస్థా భేదములు గ్రహములకెట్లు సంప్రాప్తించుచున్న వనగా.

శ్లో॥ స్వోచ్చత్రికోణోపగతః ప్రదీప్తఃస్వస్థః స్వగేహేముదితః సుహృద్గే ॥
శాంతస్తుసౌమ్యగ్రహవర్గ యాతఃశక్తో॒తిశుద్ధస్ఫుట రశ్మిజాలై ॥

యింతకుముందు మనము షడ్వర్గులను. గ్రహముల ఉచ్చనీచలను, స్వక్షేత్ర మూల త్రికోణముల గూర్చియు నేర్చుకొనియున్నాము. వాని నాధారముగా చేసుకొని గ్రహావస్థలను నిర్ణయించవలెను. షడ్వర్గులను సాధించి త్రింశాంశ ప్రకారము గ్రహముయొక్క స్ఫుటమును గమనించి దాని ననుసరించి గ్రహావస్థలను సాధించవలెను. యిక గ్రహావస్థలనుఎట్లు గ్రహించవలెననగా.

1. స్వ ఉచ్చ: మూల త్రికోణములయందు ఉన్న గ్రహము దీప్తావస్థను పొందును. వాహనం, ఐశ్వర్యము,రాజ పూజ్యము, గౌరవము, ఆయుర్వృద్ధిని కలుగజేయును.

2. స్వస్థావస్థ: స్వక్షేత్రమందున్న గ్రహము స్వస్థావస్థను పొందును. యిది సంతోష సౌఖ్యములనుయిచ్చును.

3. ముదితావస్థ: మిత్రక్షేత్రమందున్న గ్రహము ముదితావస్థను పొందును. యిది సంతోషసౌఖ్యములను యిచ్చును.

4. శుభగ్రహముల వర్గులయందుండు గ్రహము శాంతావస్థ నొందును. యిందు శాంతము, వినయము, విద్యాసంపత్తుల నిచ్చును.

5. వక్రించి యుండు గ్రహము శక్తావస్థ నొందును. శుభగ్రహము వక్రించిన శుభఫలము, పాపగ్రహమువక్రించిన పాపఫలము యిచ్చును. యింకను,

శ్లో॥ గ్రహోభీభూత స్తప్తతపీడితః స్యాదరాతిరాశ్యంశగతోతిదీనః ।
ఖలస్తుపాపగ్రహవర్గయోగాన్నీ చేతి భీతోదికలోస్తయాతః ॥

6. గ్రహాభిభూతుడు అనగా రాశియొక్క చివరి నవాంశనొందిన గ్రహము పీడావస్థ నొందును. యిది బంధుమిత్ర విరోధము, బంధనము, దాస్యము నిచ్చును.

7. శత్రుక్షేత్రమందున్న గ్రహము దీనావస్థనొందును. యిది శత్రువృద్ధి, రోగము, అనాచారము నిచ్చును.

8. పాపగ్రహవర్గులయందున్న గ్రహము ఖలావస్థనొందును. యిది స్త్రీ కలహము, నష్టము, అశుభములనిచ్చును.

9. నీచయందున్న గ్రహము భీతావస్థ నొందును. ఇది అశుభము, ధననాశము గల్గించును.

10. అస్తంగతమైన గ్రహము, వికలావస్థ నొందును. యిది రోగము. శత్రువృద్ధి గలుగజేయును. గ్రహ అవస్థలను వాని నైజములను తెల్సుకొని యున్నాము. యిక గ్రహసమయ నిర్ణయము చేయవలెను. అదెట్లన.

గ్రహసమయ నిర్ణయం

శ్లో॥ మేషాది జన్మరాశ్యంతంక్రూరం మేషాదివిగ్రహాః ।
రాశీ గుణ్యంచ తత్తుల్యం ॥ తద్ధశా గుణితం పునః ।
సప్తవింశతిభాగంచ ॥ తచ్ఛేషం సమయం విదుః ॥

మేషరాశి మొదలుకొని జన్మరాశి పర్యంతము లెక్కపెట్టిన సంఖ్యను మేషము మొదలు గ్రహము ఉండే రాశివరకు లెక్కించిన సంఖ్యచే గుణించి ఈ గుణించిన సంఖ్యను మరల ఆ గ్రహదశావర్షములచే గుణించగా వచ్చిన మొత్తపు సంఖ్యను 27చే భాగించగా వచ్చిన శేషమే ఆ గ్రహసమయ మగును.

ఈ జాతకమందు చంద్రుడు మిథునములో ఉండుటచే మేషాత్తు జన్మరాశి 3వది యగును.సూర్యుని సమయము కనుగొనవలెనన్న రవి సింహము

నందుండుటచేతను,మేషాత్తు సింహము 5వ రాశి యగుటచే జన్మరాశిని గ్రహ మున్న రాశిచే గుణించగా 3×5=15. ఈ సంఖ్యను రవిదశా సం॥ 6చే గుణించగా 15×6=90 వచ్చినది. దీనిని 27చే భాగించగా 90=3రాగా 9 శేషము వచ్చినది. ముందు చెప్పబోవు సమయము 27 నామము చూడవలెను.

మరియొక పద్ధతి

శ్లో॥ మేషాద్యాలగ్న సంఖ్యాభిః ॥ మేషాద్యాః భేటసంజ్ఞికాః
సంగుణ్యచ సభేటాంతం । ధ్రువం స్యాత్త ద్యుచారిణాం ॥
సంఖ్యయా గుణమేత్తునః । పూర్వోక్త భాజకాల్లబ్ధం
గ్రహాణాం సమయం విదుః ॥

యీ పద్ధతిని గమనించుడు. మేషము మొదలు జన్మలగ్నమువరకు లెక్కించి ఆ సంఖ్యను ఏ గ్రహమునకు సమయము కావలెనో ఆ గ్రహము మేషాదిగా ఎన్నవ రాశియందున్నదో ఆ సంఖ్యచే గుణించి పిదప ఆ గ్రహవత్సర ములచే గుణించగా వచ్చిన సంఖ్యను 27చే భాగించగా వచ్చిన శేషము ఆ గ్రహసమయ మగును.

ఇందు మొదటి పద్ధతి కన్నను 2వ పద్ధతియే బహుముఖప్రాబల్యము నందినది. ఈవిధముగా రవి సమయమును కనుగొందము. మేషాదిగా జన్మ లగ్నము వృషభము గాన 2వదియైనది. రవి యున్న రాశి 5 గనుక 2×5=10 రవి దశా సం॥లు 6 గనుక 10×6=60 దీనిని 27చే భాగించగా 60/27= 2 సార్లుపోగా 6 మిగిలినది. యిది ఏ గ్రహ సమయమో క్రిందను యిచ్చిన పట్టిక చూచి గమనింపుడు.

వరుస నెం.	గ్రహ సమయము
1.	ముఖప్రక్షాళనాది స్నాన సమయము
2.	వస్త్రాభరణ సమయము
3.	విభూతి చందనాద్రక్షతాలంకృత సమయము
4.	సంధ్యావందన సత్కర్మ జపశీల సమయము
5.	ఆదిత్య మంబికావిష్ణు పుణ్యశ్రవణ కీర్తనాది సమయము
6.	జాపాసనాది త్రేతాగ్నిపూజా హోమార్చన సమయము
7.	లక్ష్మీనారాయణ పూజా సమయము
8.	పురాణ శ్రవణ సమయము
9.	నమస్కార సమయము
10.	గిరిప్రదక్షిణ సమయము

11.	వైశ్వదేవార్చన సమయము
12.	అతిథిసత్కార సమయము
13.	భోజన సమయము
14.	విద్యా ప్రసంగ సమయము
15.	కోపాలస్య మోహ సమయము
16.	తాంబూల చర్వణ సమయము
17.	రాజపూజ్యాది భోగ సమయము
18.	కిరీటధారణ సమయము
19.	వాద్యఘోషాది రథాశ్వారోహణ సమయము
20.	నృత్తవాద్యాది, రాజాధికార భోగసమయము
21.	ఆలస్య సమయము
22.	శయన సమయము
23.	క్షీరామృతపాన సమయము
24.	పుష్పచందన ధారణ సమయము
25.	భోగసౌభాగ్య సమయమ
26.	రత్నాభరణ సమయము
27.	రత్నపరీక్షా సమయము

ధూమ్రాది అప్రకాశక గ్రహసాధన

యింతవరకు గ్రహనిర్ణయమును గూర్చి తెలుసు కొనియున్నాము. యిపుడు ధూమ్రాది అప్రకాశక గ్రహములు అనగా ఈ గ్రహములవలె మనకు కనిపించక విశ్వాంతరాళముల నుండి మన గ్రహములపై ప్రభావము చూపుచుండెడి గ్రహములు ఫలితాంశముల కొరకు వాటిని కూడా సాధన చేయవలెను గదా. తరువాత ఫలితాంశములు అను పుస్తకములో వీటి నన్నిటినీ సంకలనపరచి ఫలితములు నిరూపించుట రాయబడును. గాన వీటినన్నిటిని ముందుగా మనము తెలుసుకొనవలెను.

శ్లో॥ త్ర్యంశాధ్యవిశ్వభాగైశ్చత చతుర్విస్సవితోరవిః ।
ధూమోనామమహాదోషః సర్వకర్మవినాశకః ।
ధూమోమండలతః శుద్ధోవ్యతిపాతో త్రదోషదః ।
సషద్భోత్రవ్యతీపాతః పరివేషోఽతి దోషకృత్ ॥
పరివేషశ్చుతశ్చక్రాందింద్ర చాపస్తు దోషదః ।
విత్ర్యంశో తృష్టిభాగాధ్యశ్చాపః కేతుఖగోఽశుభః ॥
ఏకరాశియుతః కేతుః సూర్యతుల్యం ప్రజాయతే
అప్రకాశ గ్రహాస్సైతే పాపాదోషప్రదాః స్మృతాః ॥

1. జాతకమున స్ఫుట సూర్యునిలో 4రా 13 భా 20లి। కలుపగా ధూమగ్రహము వచ్చును.

	రా-భా-లి
స్ఫుటసూర్యుడు	4-16-22
యిందు కలుపవలసినది	4-13-20
ధూమ గ్రహ స్ఫుటరాశ్యాది	8-29-42

2. యీ ధూమగ్రహము 12 రాశులలో తీసివేయగా వ్యతీపాతగ్రహము వచ్చును.

	రా-భా-లి
	12-0-00
	8-29-42
యిది వ్యతీపాత గ్రహ స్ఫుటము	3-0-18

3.యీ వ్యతీపాతమునకు 6 రాశులు కలిపిన పరివేష గ్రహము వచ్చును.

	రా-భా-లి
	3-0-18
	6-0-0
పరివేష గ్రహస్ఫుటము	9-0-18

4.యీ పరివేషమును 12 రాశులలో తీయగా యింద్రచాపము వచ్చును.

	రా-భా-లి
	12-0-0
	9-0-18
యింద్రచాప గ్రహస్ఫుటము	2-29-42

5. యింద్రచాపమునకు 16భా 40 లి। కలిపిన కేతువు వచ్చును.

	రా-భా-లి
యింద్రచాపగ్రహస్ఫుటము 3-16-22	2-29-42
	16-40
	3-16-22

గమనిక : రవ్యాది గ్రహముల స్ఫుటమునుబట్టి రాశ్యాంశాదులందు గ్రహస్థితిని గుర్తించినటులనే ధూమాధి పంచగ్రహముల స్థితిని వారి స్ఫుట ప్రమాణములను బట్టి గుర్తు వేసుకొనవలెను.

యింద్ర, వరుణ గ్రహములయొక్క స్ఫుటమును పూర్వశాస్త్రీయ సనాతన పంచాంగమందు తేదీవారీగా నీయబడుచుండును. నవగ్రహములకు వలెనే గమనించ వలెను. యిక గుళికాది 4 గ్రహముల సాధనను కూడ చ. శ్లో.

గుళికాది చతుర్గ్రహసాధన

స్ఫుటరవికి రాశ్యాదిగా 8-1-2-11 పరలు. కూడిన యెదల గుళికస్ఫుట మేర్పడును. సూర్య స్ఫుటమునకు 3రా 4 భా 52లి 6ప। అర్ధప్రహారము స్ఫుటమగును. రవిస్ఫుటమునకు 6రా 2భా 3లి 16వ కలుపగా కాలచోదిత స్ఫుటమును పేర్పడును.

	రా-భా-లి-వ
ఈ జాతకమున రవిస్ఫుటము	4-16-22-00
కలిపిన	8-1-2-11
యిందు రాశిసంఖ్య 12 తీసివేయగా	12-17-24-11
గుళికస్ఫుటము 0-17భా 24 లి 11ప	

	రవిస్ఫుటము 4-16-22-00
	3-1-8
యమకంటక గ్రహస్ఫుటము	7-17-30-00
రవిస్ఫుటము	4-16-22-00
	3-4-5-6
అర్ధప్రహార స్ఫుటము	7-20-27-6
రవిస్ఫుటము	4-16-22-00
	6-2-3-16
కాలచోదిత స్ఫుటము	10-18-25-16

పాచక బోధకాది గ్రహములు

జాతక ఫలితములు చెప్పుటకు గ్రహ శుభాశుభములను తెలుసుకొనుటకు పాచక, బోధక, కారక, వేధక గ్రహములను తెలుసుకొనవలెను.

శ్లో॥ క్రమాద్గ్రహాం పాచక బోధకశ్చసకారకో సంజ్ఞికశ్చ
మందారజీవా మరశత్రపూజ్యాః
శుక్రారసూర్యాత్మజవాసరేశాః । రవీందు సూర్యాత్మజ చంద్రపుత్రాః॥
శశాంకజీవౌచ భృగుః కుజశ్చ: సూర్యాత్మజారేందు దినాదినాధా :
సౌమ్యార్క దేవేజ్యదినేశపుత్రాః శక్రేందు దేవేజ్య ధరా సుతాస్తుః ॥
భవంతి తత్పాకముఖా గ్రహేంద్రాః ॥

సూర్యునకు శని, కుజ, గురు, శుక్రులు వరుసగా పాచక, బోధక,కారక వేధకు లగుదురు.

చంద్రునకు శుక్ర, కుజ, శని, సూర్యులును, కుజునకు రవి, చంద్ర, శని, బుధులును, బుధునికి చంద్ర గురు శుక్ర కుజులును, గురునకు శని, కుజ, చంద్ర, సూర్యులును, శుక్రునకు బుధ, రవి, గురు, శనులను శనికి శుక్ర, చంద్ర, గురు, కుజులును పాచక బోధక వేధకులగుదురు.

శ్లో॥ స్థానానివక్ష్యేక్రమశోగ్రహాణాం ॥ షట్సప్తధర్మాయ గతాః క్రమేణ ॥
భానోశశాంకస్యతు ద్యూనభాగ్యలాభస్తృతీయంచ ధర్మాసుతస్య
ధనారి లాభాంత్య గతాబ్జసూనో ॥ ర్ద్వితీయ బంధ్వాత్మజ సోదరాశ్చ
గురోచషష్ఠాత్మజ కామర్థిపాః ॥ భృగోర్ధనారి వ్యయగాశ్చమేశ్చ
శనేస్త్రిలాభారి కళత్రగాశ్చ తత్తద్దశానుప్రవదంతి యోజ్యం

స్థానస్థిత గుణములు అనగా రవికి ఆరవయింట ఉన్న శని పాచకుడు 7వ యింట నున్న కుజుడు బోధకుడు 9వ యింట నున్న గురుడు కారకుడు 11వ యింటనున్న శుక్రుడు వేధకుడు అదేవిధముగా చంద్రునికి 5,9,11,3 ఈ స్థానములందున్నశుక్రుడు, కుజుడు, శని, సూర్యులును కుజునకు 2, 11,2 రాశులందున్న సూర్య, చంద్ర, శని, బుధులును, బుధునకు 2,4,5,3 స్థానము లందున్న చంద్ర, గురు, శుక్ర, కుజులును, గురునకు 6,8,7,12 రాశులందున్న శని, కుజ, చంద్ర, సూర్యులును, శుక్రునకు 2,6,12,4 స్థానము లందున్న బుధ, రవి,గురు, శనులును, శనికి 3,11,6,7 స్థానము లందున్న శుక్ర, చంద్ర, గురు, కుజులును, క్రమముగా పాచక, బోధక, కారక, వేధక గ్రహములగుదురు. ఈ జాతకమునందు సూర్యునికి 6వ యింట శని యుండుటచే రవికి శని పాచకుడు. అటులనే అన్ని గ్రహములకురాశి చక్రము ననుసరించి చూడవలెను.

గ్రహకారకత్వములు

ఫలితాంశములకు గ్రహకారకత్వములు తెలుసుకొనుట అత్యంతా వశ్యకము. అట్టి గ్రహకారకత్వములను తెలుసుకొందము.

శ్లో॥ సూర్యాదాత్మపితృ ప్రభావనిరుజాశక్తి శ్రియః చింతయేత్ ।
చేతోబుద్ధి నృపప్రసాద జననీ సంపత్కర శ్చంద్రమాః ॥
సత్వంరోగుగుణాసుజావనిరిపుఃజ్ఞాతీంధరాసూనునాః ।
విద్యాబంధు వివేక మాతులసుహృద్వాక్కుర్మకృత్ బోధనః

1. రవి : ఆత్మపితృచింతన, ప్రభావము, ఆరోగ్యము, శక్తి అవ్యష్టములకు ప్రభుత్వోద్యోగములకు కారకుడు.

2. చంద్రుడు : హృదయము (మనస్సు) కార్యకలాపములు, బుద్ధి రాజాను గ్రహము, మాతృసంపద, మొదలగు వానికి కారకుడు. (యరోగము, కఫము)

3. కుజుడు : ధైర్యము, రోగము, నదవడి, కనిష్టసోదరుడు భూమి,శత్రువులు, బంధువులు (ఆయుధములు, మొండితనము, పాడుమాటలు) వీనికి కుజుడు కారకుడు.

4. బుధుడు : విద్య, సాధారణ బంధువులు, వివేకము, మేనమామలు, మిత్రులు, వాక్కు, వ్యాపారము చేయువారలకు (గణితశాస్త్రము వ్యాపారము, జ్యోతిషము) బుధుడు కారకుడు.

శ్లో॥ ప్రజ్ఞావిత్త శరీరపుష్టి, తనయాజ్ఞానాని వాగీశ్వరాత్
పత్నీవాహనభూషణాని మదన వ్యాపారసౌఖ్యంభృగోః ।
ఆయుర్జీవనమృత్యుకారణ, విపత్సం పత్ప్రదాతశ్శనిః ॥
సర్వేనైవ పితామహంతు శిఖినామాతామహం చింతయేత్ ॥

5. గురుడు : ప్రజ్ఞ, ఐశ్వర్యము, శరీరపుష్టి,పుత్రులు, జ్ఞానము (ధనము, వేదములు, సంస్కృతము) ఉపాధ్యాయవృత్తి మొ॥ వానికి గురుడు కారకుడు.

6. శుక్రుడు : భార్య, వివాహము, ఆభరణములు, ప్రేమ, సౌఖ్యము, ఆంధ్ర సాహిత్యము, రతిశాస్త్రము, కోరికలు వీటికి శుక్రుడు కారకుడు.

7. శని : జీవన నిర్ధారణ, జీవనోపాధి, మరణహేతువు, ఆయువు, దరిద్రము, ఐశ్వర్యము, తిలలు, తైలము,యినుపయంత్రములు, దుష్టపక్షులు, దుష్టజంతువులు మొ॥ వానికి శని కారకుడు.

8.రాహు : పితామహుడు, సర్పము, నీచవృత్తి, నీచజన సహవాసము,వైద్యము, విషవైద్యము, మొ॥ వానికి రాహువు కారకుడు.

9. కేతు : మాతామహుడు, వేదాంతము, జ్ఞానము, మోక్షము మొ॥ వానికి కేతువు కారకుడు.

పై విధములగు కారకత్వములు గ్రహములకు గలవు. యివికాక యింకను అనేకమంది ఋషులు అనేక విధములుగా గ్రహకారకత్వములను తెల్పియున్నారు. ఐనను గ్రహముల యొక్క స్థితి, సంబంధ, అన్యగ్రహ వీక్షణలవల్ల కారకత్వములు మారుచుండును.

ఈ జాతకమున వృషభ లగ్నమునకు చతుర్థభావాధిపతి యగు రవి తన కారకత్వములకే కాక భూ, గృహ, విద్యా కారకత్వములను కూడా చతుర్థ భావాధిపత్యమును వలన కలిగి యుండును.

గ్రహకారకత్వములను తెలిసికొంటిమి
యిక భావకారకత్వములను తెలుసుకొందము.

భావకారకత్వములు

భావకారకత్వ మనగా లగ్నముమొదలు వ్యయస్థానము (12) వరకుగల రాశులలో శరీరము, వాక్కు, కుటుంబము, ధనము మొదలగు వానిని తెలుసుకొనుటకు ఏఏ స్థానములు కారణములు అనునవి తెలుసుకొని ఆ స్థానమునుబట్టి అందు శుభాశుభ గ్రహముల స్థితి, భావాధిపతి స్థితి, దృష్టి మొదలగు వానిని బట్టి ఫలితాంశములు చెప్పవలసియుండును. అందుచేత ఈ భావకారకత్వములను తెలుసుకొనుట తప్పనిసరి.

1. తనుభావము

శ్లో॥ దేహంరూపంచ జ్ఞానంచ వర్ణంచైవ బలాబలమ్ ।
సుఖదుఃఖా స్వభావంచ లగ్నభావా న్నిరీక్షయేత్ ॥

లగ్నభావమున (తను) జాతకునియొక్క దేహము, రూపము, జ్ఞానము, వర్ణము (రంగు) బలము, దౌర్బల్యము, సుఖము, దుఃఖము,స్వభావము ఈ విషయములను తెలుసుకొనవలెను.

2. ధనభావము

శ్లో॥ ధనధాన్య కుటుంబస్య మృత్యుజాలమమిత్రకమ్ ।
ధాతురత్నాధికం సర్వం ధనస్థానాన్నిరీక్షయేత్ ॥

ద్వితీయ (ధన) భావమువలన ధనము, ధాన్యము, కుటుంబము, మృత్యువు, శత్రువు, ధాతువులు, రత్నాధికము, వాక్కు, నేత్రములు, విద్యకూడా ఈ భావమునుండి తెలియవలెను.

3. భ్రాతృభావము

శ్లో॥ విక్రయం భ్రాతృభృత్యాది చోపదేశ ప్రయాణకమ్ ।
పిత్రోర్మైమరణం విక్ష్మోదుశ్చికాశ్చ నిరీక్షయేత్ ॥

తృతీయ (భ్రాతృ) భావమువలన పరాక్రమము సోదర సోదరీవర్గము సేవకులుసన్నిహిత ప్రదేశ ప్రయాణము పితృ మరణము వీనిని తెలుసుకొనవలెను.

4. చతుర్థ (మాతృ) భావము

శ్లో॥ వాహనాన్యధబంధూశ్చ మాతృసౌఖ్యాది కాన్యపి
విధింక్షేత్రం గృహంచాపి చతుర్థాత్పరిచింతయేత్ ॥

చతుర్థ (మాతృ) భావమువలన వాహనములు. బంధువులు, మాతృ సౌఖ్యము, నిధులు, గృహములు, మొదలగునవియు విద్య, సుగంధాది ద్రవ్యములు, పశు సంపద (మానసిక వ్యవస్థ కూడా) తెలియనగును.

5. పంచమ (పుత్ర) భావము

శ్లో॥ యంత్రమంత్రౌ తథావిద్యాం బుద్ధిశ్చైవ ప్రబంధకమ్ ।
పుత్రరాజ్యా ప్రభృంశాదీన్ పశ్యేత్పుత్రాలయాద్బుధః॥

పుత్ర (పంచమ) భావమువలన యంత్ర,మంత్రములు దీక్ష, విద్య, బుద్ధి, ప్రబంధరచనాదికము (కవిత్వము) పుత్రులు రాజ్యలాభము, పదవీచ్యుతి మొదలగునవి తెలియును. (ఉపాసదేవత,మేధస్సు, పుణ్యదక్షత కూడా తెలియును.)

6. షష్ఠ (శత్రు) భావము

శ్లో॥ మాతులాంతక శంకానాంచ శత్రూంశ్చైవ వ్రణాధికాన్ ।
సపత్నీం మాతరం చాపిషష్ఠభావా న్నిరీక్షయేత్ ॥

మేనమామలు, మృత్యుశంక, శత్రువులు, వ్రణములు, రోగములు, సవతి తల్లి, ఈ విషయములు షష్ఠభావమునుండి తెలుసు కొనవలెను. (వ్యసనములు కూడా తెలుసుకోదగును)

7. సప్తమ (కళత్ర) భావము

శ్లో॥ జాయామద్వ్యయాణంచ వాణిజ్యం నష్టవేక్షణమ్।
మరణంచ స్వదేరస్య జాయాభావ నిరీక్షయేత్ ॥

సప్తమ (కళత్ర) భావమునుండి భార్య, వ్యయాణము, వాణిజ్యము, నష్టవస్తు విషయము, ఆత్మ, మరణములను తెలుసుకొనవలెను.

అష్టమ (ఆయుః) భావము

శ్లో॥ ఆయూరణంరిపుం చాపిదుర్గం మృతధనంతథా।
గత్యనూకాదికం సర్వం పశేధద్రాప్యించక్షణః ॥

అష్టమ భావమునుండి ఆయువు, రణము, దుర్గము, మృతధనము, లోకాంతర గమనము మొదలగునవి తెలుసుకొనవలెను.

నవమ భాగ్య (పితృ) భావము

శ్లో॥ భాగ్యంశాల్యంచ ధర్మంచ భ్రాతృపత్న్యాదికం స్తథా ।
తీర్థయాత్రాదికం సర్వం ధర్మస్థానాదికం తథా ॥

నవమ (భాగ్య, పితృ) భావమువలన భాగ్యము, భార్య సోదరుడు, ధర్మము, జ్యేష్ఠ సోదరులు వారి భార్యలు, తీర్థయాత్రము మొదలగునవి తెలుసుకొనవలెను.

(తండ్రి, అధికారము, తపో ప్రభావము) యివికూడా భాగ్యభావము నుండి తెలియదగును.

దశమ (రాజ్య) భావము

శ్లో॥ రాజ్యంచాకాశ వృత్తించ మానం చైవపితుస్తథా ।
ప్రవాసస్య ఋణశ్యాపి వ్యోమస్థానాన్ని రూపయేత్ ॥

దశమ (రాజ్య) భావమునుండి రాజ్యము, వృత్తి, గౌరవము, కీర్తి, పితృ సుఖము, ప్రవాసము, ఋణములను తెలియవలెను. (ఆజ్ఞ, భూషణములు, వస్త్రములు, కార్యకలాపములు కూడా తెలియనగును.

ఏకాదశ (లాభ) భావము

శ్లో॥ నానావస్తు భవశ్యాపి పుత్రజాయాదికశ్చవ
ఆయుర్వృద్ధి పశూనాంచ, భవస్థానాన్ని రీక్షయేత్ ॥

ఏకాదశ (లాభ) భావమునుండి వస్తు సంపత్తి ఆదాయము, పశులాభము, సర్వవిధ లాభములు తెలుసుకొనదగును.

ద్వాదశ (వ్యయ) భావము

శ్లో॥ వ్యయంచ వైరివృత్తాంతరిఃఫ మంత్రాధికం తథా ।
వ్యయాత్సైవహిజ్ఞాతవ్యంమితి సర్వత్రబుద్ధిమాన్ ॥

ద్వాదశ (వ్యయ) భావమువలన, ధనవ్యయము, శత్రు వృత్తాంతము, జన్మాంతర జ్ఞానము, దూరప్రయాణము,దుర్గతిదాతృత్వము, శయ్యాసుఖము మొదలగునవి ద్వాదశ భావమునుండి తెలియవలెను.

3వ అధ్యాయము

భావలగ్న సాధన

యింతవరకు భావకారకత్వములను తెలుసుకొనియున్నాము. యిపుడు భావలగ్నమును సాధించుటను తెలుసుకొందము.

శ్లో॥ సూర్యోదయం సమారభ్య, ఘటికానాంతు పంచకం
ప్రయాతి జన్మపర్యంతం భావలగ్నం తదేవహి ।
యిష్టం ఘట్యాదికం భక్త్వాపంచ భిర్భాధి జంఘలం,
యోజ్యమౌదయికే సూర్యే భావలగ్నం స్ఫుటంచ తత్ ॥

సూర్యోదయము నుండి 5 ఘడియలకు ఒక్కొక్క లగ్నము చొప్పున ఈ భావలగ్నము గడచును. అనగా 1 రోజులో 12 లగ్నములు గడచునుగదా! జన్మ సమయమునకు ఎన్ని లగ్నములు గతించినవో తెలుసుకొని సూర్యుడున్న రాశి నుండి అన్నవ రాశి భావలగ్న మైనదిగా గ్రహించవలెను. అనగా

సూర్యోదయాది జననకాల ఘ॥ విఘ॥లను 5చే భాగించగా వచ్చు లబ్ధమును రాశి, భాగ, లిప్తలుగా గ్రహించి దానిని సూర్యోదయకాలిక స్పష్టరవిలో (రవిస్ఫుటలో) కలుపగా స్ఫుటభావలగ్నము వచ్చును.

	ఘ-విఘ
ఈ జాతకమున జననకాల ఘడియలు	42-15
దీనిని 5చే భాగించగా	5) 42-15 (8-27
	40
	2×60
8 భాగలబ్ధము రాగా	120
	+ 15
2-15 మిగిలినది. ఈ 8ని రాసులుగాను	135
2-15ను 6చే గుణించగా భాగలిప్తలు వచ్చును	10
	35
2-15×6 = 13-30 దీనిని రాశులకు	35

చేర్చగా 8 రా 13భా 30 లి॥ వచ్చినది. దీనిని సూర్యోదయ కాలిక స్పష్టరవి (రవిస్ఫుటం) లో కలుపగా

	రా-భా-లి
రవిస్ఫుటము	8-13-30
	4-16-22
యిందు 12 రాశులు తీసివేయగా	12-29-52

0-29-52 భావలగ్న స్ఫుట మగుచున్నది.

భావలగ్న స్ఫుటమును సాధించితిమి. యింక హోరలగ్న స్ఫుటమును సాధించుదము.

హోరాలగ్న సాధన

శ్లో॥ తదాసార్ధ ద్విఘటికా మితాదర్కోదయాద్ద్విజ
ప్రయాతిలగ్నంతన్నామ హోరాలగ్నం ప్రవక్షతే ।
ఇష్టగట్యాదికం ద్విఘ్నం పంచాప్తం బాధికంచయతు ।
యోజ్యమౌదయికేఽహానౌ హోరాలగ్నం స్ఫుటంహితత్ ॥

సూర్యోదయమునుండి హోరాలగ్నములు 2 ఘ॥ 30 విఘ॥లకు ఒకటి చొప్పున నడచును. అయితే సూర్యోదయాది జననకాల ఘడియలను 2చే 5చే భాగించగా వచ్చిన రాశి.భాగ, లిప్తలకు స్ఫుటరవిని కలుపగా వ మేర్పడును.

ఈ జాతకమున సూర్యోదయాది జననకాలం 42-15
దీనిని 2 చే గుణించగా 42-15×2
దీనిని 5చే భాగించగా 5) 84-30 (16
5
34
30
16 భాగలబ్ధము దానిని రాశులుగా గుర్తించవచ్చును. మిగిలిన శేషం 4
ఘడియ విఘడియలను 6చే గుణించగా భాగలిష్తలు వచ్చును.

భా-లి
4-30×6=27-00

యిపుడు 16భా 27 లి ఐనది. రాశులు 12ను యిందులో తీసివేయగా 4రా 27భా 0లి। వచ్చినది. యిందు స్ఫుటరవిని కలుపగా 4-16-22
9-13-22

యిది హోరాలగ్న స్ఫుటము
హోరాలగ్నమును సాధించితిమి. యిక ఘటీలగ్నమును సాధింతము.

ఘటీలగ్న సాధన

ఘటీలగ్నమున సూర్యోదయము నుండి ప్రతి ఘడియ 1 లగ్నము చొప్పున నడచును. అయితే జాతకుని జన్మకాలమును తెలుసుకొని సూర్యోదయాది 12 ఘడియల కాలములో పునఃజనన మైన ఆ ఘడియలే రాశ్యాధికముగా గుర్తించి మిగిలిన విఘడియలను, 2 విఘడియలకు 1 భాగ చొ॥న తీసికొనగా వచ్చిన రాశ్యాదికమే ఘటీలగ్న మనబడును. 12 ఘడియలకన్న జనన కాల ఘడియలు ఎక్కువగా నున్న 12చే భాగించి మిగతా శేషఘడియలను పరిగణనలోనికి తీసుకొనవలెను.

ఘ-విఘ
ఈ జాతకమున జననకాల ఘ॥ 42-15

12 ఘ॥ ఎక్కువ ఉన్నవిగాన 12చే ఘడియలను భాగించగా 6ఘ॥లు శేషము వచ్చినది. యీ 6నురాశులుగా గుర్తించి, విఘడియలు 15ను 2చే భాగించగా 7భా 30 లి॥ వచ్చినది. దీనిని రాశులకు చేర్చగా 6రా 7భా 30 లి॥ రాగినది. యిదియే ఘటీలగ్నము. యిక కారకాంశ లగ్నమును సాధింతము.

కారకాంశ లగ్నము

నవగ్రహములలోను ఏ గ్రహము రాశ్యంత గ్రహమగునో అనగా ఎక్కువ భాగలు భుక్తి యగునో ఆ గ్రహము అంశ చక్రమునందు ఏ రాశియందుండునో అదియే కారకాంశ లగ్నమనబడును.

ఈ జాతకమున కర్కాటకమున శుక్రుడు 27భా 26 లి॥ గడచెను. అనగా గ్రహముకన్నను ఎక్కువ భాగలు ఏ గ్రహమును ఏ రాశియందును గడచి యుండలేదు. ఈ గ్రహము (శుక్రుడు) ఆశ్లేషా 4వ పాదమున నుండుటచే అంశచక్రమందు మీనరాశియందుండునది అందుచే యీ మీనరాశియే కారకాంశ లగ్న మగుచున్నది.

ద్రేక్కాణ లగ్నము

యీ ద్రేక్కాణ లగ్న మనగా షడ్వర్గులయందు లగ్నము ఏ ద్రేక్కాణమునొందునో ఆ గ్రహముయొక్క రాశికి సంబంధించి ద్రేక్కాణ లగ్న ముండును.

రా-భా-లి
ఈ జాతకమున లగ్నస్ఫుట రాశ్యాధిః 1-7-6

యిందు 10 భాగల లోపుగా లగ్నముస్ఫుటమైనది గాన వృషభ లగ్నమే ద్రేక్కాణ లగ్నమైనది.

గమనిక : 2వ ద్రేక్కాణమునందు జననమైనచో, లగ్నాదిగా పంచమ రాశియందు ద్రేక్కాణ లగ్నమును వేయవలెను. 3వ ద్రేక్కాణమున జననమైనచో నవమీ రాశి యందు ద్రేక్కాణ లగ్నమును వేయవలెను. ద్రేక్కాణమును సాధించుటను ముందు తెల్పియున్నాము.

ఇందు (ధన) లగ్నసాధన

ఉత్తర కాలామృతమందు కాలిదాసు ఈ క్రింది విధముగా తెల్పియున్నాడు.

శ్లో॥ **అర్కున్నాగచటస్తనుర్ధన నటకేయనంస్యుస్తదో**
చంద్రాద్యాగ్యవయోః కలైక్యమినహృచ్ఛిష్టం విదోర్ధ్వహాం
తద్రాశాతు విపాపశోధనభాగే కోటీశ్వరతస్తతే
చత్వారేతు సహస్రశః ఫాలకగేతుంగేశు కోటీశ్వరమ్ ॥

రవికి 30, చంద్రునికి 16, కుజునకు6, బుధునకు8, గురునకు 10, శుక్రునకు 12, శనికి 1 కళ గలవు. ఈ ప్రకారముగా లగ్నాదిగా, చంద్రాదిగా 9వ స్థానముల అధిపతులయొక్క కళలను కూడి 12 తక్కువగా నున్నయెడల 12చే భాగించగా శేషసంఖ్య చంద్రలగ్నవశాత్తు ఎన్నవరాశి యగునో అదియే ధన (యిందు) లగ్న మనబడును. ఆ లగ్నమున గల గ్రహములు, ఆ లగ్నమును చూచు గ్రహములయొక్క దశాంతర్దశలలో విశేషధన లాభము కలుగజేయును.

ఈ జాతకమున లగ్నమునుండి 9వ స్థానాధిపతి శని, చంద్రలగ్నాత్ 9వ రాశికి అధిపతి శని, కాన శనికి గల కళ 1+1=2 గాన స్ఫుటమునుండి ద్వితీయ రాశియగు కర్కాటకరాశి యందు లగ్నమగును. విశేష మేమనగా చంద్ర స్ఫుటము నుండి 30^0 నుండి 60^0 లోవుగా గలదియే లగ్నము. యిది సూక్ష్మదృష్టితో నిర్ణ యింపబడినది. యిందుగల గ్రహములయొక్క (గురు, బుధ, శుక్రులు) 30^0 నుండి 60^0 లోపున చంద్రలగ్నవ శాత్తు యుండెను గాన వీరి దశాంతర్దశల యందు విశేష ధనాగమనము గలదని నిశ్చయించవచ్చును.

అదృష్టసంఖ్యాధిపతులు రత్నములు

సంఖ్యాశాస్త్రము ఫలితములు చెప్పుటకును రత్నధారణకును ముఖ్యముగా చూతురు. తేదీల ననుసరించి సంఖ్యను అధిపతులుందురు. ఆ అధిపతులనుబట్టి చూచుకొనవలెను.

1. రవి, 2. చంద్రుడు, 3.గురుడు, 4. రాహువు, 5. బుధుడు, 6. శుక్రుడు, 7. కేతువు, 8. శని, 9. కుజుడు అధిపతలగుచున్నారు. మరల ఈ క్రమముననే 31వ తేదీవరకు చూచుకొనవలెను. ఆయా తేదీలలో జన్మించిన వారికి ఆయాసంఖ్యలు అదృష్టసంఖ్య లగుచున్నవి. ఈ విధముగనే ఆయా తేదీలలో జన్మించిన వారికి వరుసగా 1.కెంపు, 2. మంచిముత్యము, 3. కనక పుష్యరాగము, 4. గోమేధికము, 5. పచ్చ, 6. వజ్రము, 7. వైడూర్యము, 8. నీలము, 9.పగడము, ఈ వరుస క్రమములో ఆయా వ్యక్తులు ఆయా రత్నములు ధరించినచో అదృష్ట పదమై సర్వవిధానందములు గల్గును.

ఈ క్రింది పట్టిక ఈయబడినది చూడుడు

తేదీలు	గ్రహము	రత్నము
1,10,19,28	సూర్యుడు	కెంపు
2,11,20,29	చంద్రుడు	ముత్యము
4,13,22,31	రాహువు	గోమేధికము
3,12,21,30	గురుడు	పుష్యరాగము
5,14,23	బుధుడు	పచ్చ
6,15,24	శుక్రుడు	వజ్రము
7,16,25	కేతువు	వైడూర్యము
8,17,26	శని	నీలము
9, 18,27	కుజుడు	పగడము

ఆయా తేదీలలో జన్మించువారికి వరుసలో గల సంఖ్ అదృష్ట సంఖ్యలు